

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

8-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 67, పేజీలు : 10+4 వెల : 6.50


కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు 5లో

50శాతం పూర్తయిన అయోధ్య రామాలయం

# వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



## ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం రూ.75 కోట్లతో 5 గురుకుల పాఠశాలలు

## గుంటూరులో గత ప్రభుత్వహయాంలో నిలిచి పోయిన క్రైస్తవ భవనం నిర్మాణం పూర్తికి చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుల ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.పభుత్వ ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మైనార్టీ వర్గాలఉప ప్రణాళిక రూపకల్పనకు అనుగుణంగా అధికారులు చర్యలను వేగవంతంగా చేపట్టాలని జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమశాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో ఆయా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్త్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హాజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు. హాజ్ కమిటీలు, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో జాప్యం ఉండకూడదన్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు. ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతోపాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మైనార్టీశాఖలో ఖాళీ పోస్టుల వివరాలను అధికారుల నుంచి సీఎం తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేక పోవడమన్నారు.మైనార్టీలకు ≫2

# ప్రజల నెత్తిన రూ.10 కోట్ల కుచ్చుటోపీ

## చిత్తూరులో బోర్డు తిప్పేసిన ఎఆర్‌టి సంస్థ

## లబోదిబోమంటున్న బాధితులు

**చిత్తూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజల నెత్తిపై మరో మాయదారి ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ 10 కోట్ల రూపాయల మేరకు కుచ్చుటోపి పెట్టింది. తమ సంస్థలో డిపాజిట్లు చేసిన వారికి అధిక మొత్తంలో వడ్డీ ఇస్తామని చెప్పిన ఆ సంస్థ





చిత్తూరులో బోర్డు తిప్పేసిన సంస్థ

ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఊడాయించింది. గత నెల రోజులుగా సంస్థలో విధులు నిర్వహించే సిబ్బంది కన్పించకపోవడం, సంస్థ కార్యాలయంకు తాళాలు వేసి వుండటంతో తాము మోసపోయామని ఆలస్యంగా గుర్తించిన బాధితులు నోర్లు బాదుకొంటున్నారు. ఎలాగైనా తమను మోసం చేసిన సంస్థ నిర్వాహకులను పట్టుకొని తాము డిపాజిట్ చేసిన మొత్తాలను తమకు తిరిగి ఇప్పించాలని బాధితులు న్యాయ పోరాటం ప్రారంభించారు. ఈ మేరకు చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం బాధితులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమను సంస్థ నిర్వాహకులు, సిబ్బంది ఎలా మోసం చేశారనే విషయాలను వివరించారు. తమ సంస్థ ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి సమక్షంలో బిజెపిలో చేరుతున్న మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

## పార్టీలోకి ఆహ్వానించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ నిర్మాణం, పేదరిక నిర్మూలన కోసం భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషి నచ్చడంతోనే ఆ పార్టీలో చేరినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీ లోని భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, ఆ పార్టీ ముఖ్యనేతలు అరుణ్‌సింగ్ లక్ష్మణ్ సమక్షంలో కిరణ్‌కుమార్‌రెడ్డి కాషాయి కండువా వేసారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి భారతీయ జనతాపార్టీలో చేరి రాజకీయాల్లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారన్నారు. దీంతో ఏపీలో తమ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి. 2010-14 మధ్య ఆయన ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసారు. బిజెపి పార్టీలో చేరిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పార్టీ కార్యకర్తల అమోఘమైన కృషివల్లే భారతీయ జనతా పార్టీ బలీయమైన శక్తిగా తయారైందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్‌లో అలాంటి పరిస్థితి లేదన్నారు. అక్కడ పార్టీ పటిష్టత,కార్యచరణపై నాయకులతో కనీస చర్చ కూడా ఉండదని కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో తమ కుటుంబానికి ఆరు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నట్లు చెప్పారు.అధిష్టానం తప్పుడు నిర్ణయాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు.రాష్ట్ర విభజన తరువాత ఏపీలో పార్టీ నాయకత్వం చెల్లాచెదురైంది.ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియని అయోమయం ఏర్పడిందన్నారు. భారతీయ జనత పార్టీ ఎదిగే కొద్దీ కాంగ్రెస్ నాయకత్వం దిగజారుతూ వచ్చిందన్నారు.పరిస్థితులు, పరిణామాలను అర్థం చేసుకుని కాయకల్ప చికిత్స చేసుకోవడంలో ఆపార్టీ విఫలమైందన్నారు. వాస్తవాలు గ్రహించకుండా మేం చేసిందే సరైన ≫2



# ఇక జనంలోకి జగనన్న సైన్యం

## ఎంపి విజయ సాయి రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి సీఎం సైనికులుగా పార్టీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లనుందని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు 175 నియోజకవర్గాల్లో ఏడు లక్షల మందితో వైఎస్ఆర్‌సిపీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లడం ద్వారా ఐదు కోట్ల మంది ప్రజలతో మమేకం కానున్నారని చెప్పారు. ఐదు ప్రశ్నలతో ప్రజామద్దతు పుస్తకంలో వివరాలు నమోదు చెయ్యనున్నారని వెల్లడించారు. **వైద్య ఆరోగ్య చరిత్రలో గొప్పమార్పునకు శ్రీకారం:** సామా ≫2

# యేడాదిలో అధికారంలోకి



శుక్రవారం నెల్లూరులో జరిగిన పార్టీ జోన్-4 సమీక్షలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

## ముఖ్యమంత్రి పతనానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నాంది

## దమ్ముంటే సెల్ఫీచాలెంజ్ స్వీకరించాలి

## పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కుతుంది

## టిడిపి అధినేత చంద్రబాబు

**నెల్లూరు, ఏప్రిల్ 7ప్రభాతవార్త-విద్య:** మరో యేడాదిలో రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తాము తప్పక విజయం సాధించి అధికారంలోని రానున్నామని ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని ఎస్పీజిఎస్ కళాశాల మైదానంలో నిర్వహించిన పార్టీ జోన్-4 సమీక్షా సమావేశంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి కేన్సర్ గడ్డలాంటివాడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మన శరీరంలో కేన్సర్‌వ్యాధి వస్తే దేహం మనదైనా ఆపరేషన్ చేయక తప్పదని, అలాగే బాగుపడాలంటే జగన్‌ను ఇంటికి పంపకతప్పదన్నారు. ప్రజాధనంతో గౌరవ వేతనాలు ఇస్తూ వాలంటీరు వ్యవస్థను పార్టీకోసం పనిచేయించుకుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. కూలీలు, రైతులు, పేదలు, మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, వర్తకులు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బటన్ నొక్కుతూ పేదలకు ఇచ్చేది రూ.100, కానీ వారివద్దనుండి రూ.10,000లు లాకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే 10లక్షల 50వేల కోట్ల అప్పును తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ.2లక్షల అప్పు ఉన్నట్లేనని స్పష్టంచేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రానిది మూడవ స్థానమని, కౌలురైతుల ఆత్యహత్యల్లో రెండవ స్థానంలో ఉందన్నారు. బాదుడే బాదుడు పేరుతో ప్రజలకు నరకం చూపిస్తున్నారని, ≫2







# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

**విజయవాడ,ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమానికి శుక్రవారం నుంచి అధికార వైకాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎంఎల్ఎలు,ఎంఎల్‌సీలు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడులక్షలమంది గృహసారధులను వైకాంగ్రెస్‌పార్టీ ఈ కార్యక్ర ≫2

# 'అనంత'లో పేలుడు ఒకరు మృతి

## తునాతునకలైన శరీరం

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం నగరంలోని ఆర్డిఓ కార్యాలయం సమీపంలో శుక్రవారంజరిగిన పేలుడులో సతీష్‌అనే వ్యక్తిమృతి చెందాడు.ఈ పేలుడులో సతీష్ శరీరం పూర్తిగా ≫2



శుక్రవారం లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న సినీ నటుడు బాలకృష్ణ

# 800 కి.మీకి చేరిన లోకేష్ పాదయాత్ర

## మర్తాడు వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతానని హామీ

## పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ 2లో



శుక్రవారం అసోంలోని కజరంగా నేషనల్ పార్కులో రాష్ట్రపతి ముర్ము

# యేడాదిలో అధికారంలోకి

వైకాపా అధికారంలోని వచ్చిన నాలుగేళ్లలో 7సార్లు కరెంటు చార్జీలు, 3సార్లు ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు దేశంలోనే అధిక స్థాయిలో ఉన్నాయన్నారు. సంక్షేమాలను రాష్ట్రంలో మెట్టమెదటిగా ప్రవేశపెట్టిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. తమ నాయకులు అన్న నంద మూరి తారకరామారావు ఆధ్వర్యంలో 2 రూపా యల కిలోబియ్యం వంటివి ప్రవేశ పెట్టామన్నారు. రానున్న రోజుల్లో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను సుమారు 100కుపైగా ప్రాంతాల్లో నిర్వహించి నివా ళులు అర్పించనున్నామన్నారు. రాజశేఖర్‌రెడ్డి కుమారుడిగా ఎన్నికల్లో గెలిచిన జగన్ ఆరోగ్యశ్రీని అటకెక్కించారన్నారు. కళ్యాణమస్తు, చంద్రన్న బీమా, పేదలకు నాణ్యమైన భోజనాన్ని అందించే అన్నా క్యాంటీన్లు, పేద పెన్షన్ వంటి వాటిని నిలుపుదల చేశారన్నారు. మాట ఇవ్వటం మడమ తిప్పటం జగన్‌కు పరిపాటి అని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా సిపిఎస్ రద్దుచే యాలని, సంపూర్ణమద్యపానం చేస్తామని హామీ ఇచ్చి కల్తీ మద్యాన్ని వందలరెట్లు అధిక ధరలతో విక్రయాలు చేస్తూ ప్రజా జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. మా నమ్మకం జగన్ కావని రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ అని తెలిపారు. వై నాట్ కుప్పం, వై నాట్ 175 అంటూ ప్రగల్భాలు పలికిన జగన్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికలు తగిన బుద్ది చెప్పాయన్నారు. వైకాపా పతనం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైం దన్నారు. ప్రజలు, విద్యావంతులు తమతోనే ఉన్నారు అనేందుకు పులివెందుల, తూర్పురాయలసీమ, వంటి ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. రా ష్ట్రంలో గన్ కల్చర్, మారక ద్రవ్యాల కల్చర్ పెరుగుతుందని దీనిని నివారించాల్సిన ప్రభుత్వం వాటిని పెంచి పోషిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో జగన్ నేలమీద ఉన్నట్లు మాట్లాడుతున్నారని, 175 స్థానాల్లో వైకాపు చిత్తుగా ఓడించేందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. తమహయాంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ వారిఫోటోలు వేసుకుని దుస్థితిలో వైకాపా ఉండడం హాస్యాస్పదమన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసేవారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరాడా లన్నారు. గత ఎన్నికల్లో తమకు అండగా నిలిచిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రెండు నెలలకు ఓ మారు ఇలా సదస్సులు, సమావేశాలు నిర్వహించి నాయకులను, కార్యకర్తలు మరింత దగ్గరగా ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే ఎన్నికలు అతివృద్ధి ఎంతో కీల కమని అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దమ్ముధైర్యం ఉంటే సెల్ఫీచాలెంజ్‌కి రావాలని కోరారు. నెల్లూరు నగరంలో ఆయన హయాంలో నిర్మించిన పేదల ఇళ్ల వద్ద ఆయన తీసుకున్నట్లుగానే ముఖ్యమంత్రి కూడా నిర్మించిన ఇళ్లముందు సెల్ఫీ తీసుకుని పంపించాలన్నారు. ముఖ్యమంత్రి అ సమర్ధ పాలన అందరికి తెలిసేలా ఇదే ఖర్మ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మలివిడతగా ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజెరపు అచ్చెన్నా యుడు, నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీదా రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్, ఆనం వెంకట రమ ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చర్యలు

కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు,మౌజమ్‌లు,పాస్టర్లకు సకాలంలో గౌరవ వేతనాల చెల్లింపులు జరగాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు.వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపిన సమాచారంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు. రూ.75కోట్లతో 5 గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు. మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వారిలోని నిపుణతను గుర్తించి,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సేవలను వినియోగించుకోవాలన్నారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పని చేయాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికం గాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించ డేందుకు చర్యలు తీసుకుంటున్నారు.వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు.తమ ప్రభుత్వం ఈ రెండేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీని ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారు.రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకుంటుంది.మైనార్టీల ప్రయోజనాల కోసం ఉప ఆర్థిక ప్రణాళిక(సబ్‌ప్లాన్)ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు, ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరాంశాలపై మైనార్టీ సంక్షేమశాఖ అధికారులకు సీఎం జగ్మోహన్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.

# 800 కి.మీకి చేరిన లోకేష్ పాదయాత్ర

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం నాటికి 800 కిలోమీటర్లకు చేరుకుంది. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామం వద్ద పాదయాత్ర 800 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా శిలా ఫలకాన్ని నారా లోకేష్ ఆవిష్కరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్తాడు గ్రామం వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మర్తాడు వద్ద నుంచి గార్ల దిన్నె వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నారా లోకేస్‌కు మద్దతుగా సినీ నటుడు బాలకృష్ణ కూడా పాల్గొనడంతో కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ వచ్చింది. దారి వెంట భారీ ఎత్తున ప్రజలు పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్‌తో సెల్ఫీ తీసుకున్నారు. పాదయాత్ర టీడీపీకి జోష్ నింపే విధంగా జరుగుతుందంటూ కార్యకర్తలు ఆనందంలో ఉన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణతోపాటు టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, శింగనమల టీడీపీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గంజాయి వద్దు బ్రో.. :** యువనాయకుడు నారా లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యే బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో గంజాయి వద్దు బ్రో.. అని రాసి ఉన్న టోపీలను పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగానారా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో గంజాయి ఎక్కువైందని, తిరుమలలో కూడా గంజాయి దొరుకుతోందని, యువత నాశనం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో 40వేల కోట్ల విలువ విలువ చేసే గంజాయిని తగలబెడితే.. ఇప్పుడు ఏకంగా వైసీపీ నాయకులే గంజాయి పంటలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాను పాదయాత్ర చేస్తుండగా చంద్రగిరిలో ఓ తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయిందని చెప్పిన సంఘటన నన్ను కలిచి వేసిందన్నారు. అందుకే గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. పాద యాత్రలో భాగంగా గార్లదిన్నెలో జరిగిన భారీ బహిరంగ సభలో యువనేత నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వ పాలనపై విరుచుకు పడ్డారు. వైసీపీ పాలనను పెకిలించి టీడీపీని గెలిపించాలని టీడీపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.



శుక్రవారం తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని హైకోర్టు సిజె జస్టిస్ మిశ్రా దంపతులకు అందచేస్తున్న దృశ్యం

# కుటుంబసమేతంగా గోవిందుని దర్శనంలో హైకోర్టు సిజె జస్టిస్ మిశ్రా

**తిరుమల,ఏప్రిల్ 7(ప్రభాతవార్తప్రతినిధి):** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు పాల్గొన్నారు. శుక్రవారం వేకువజామున జరిగిన స్వామివారి విశేషమైన అభిషేక సేవలో పాల్గొన్న తరువాత మళ్లీ జస్టిస్ మిశ్రా దంపతులు వీఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోకి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోకి చేరుకుని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులు పొందారు. వేదాశీర్వచనం అనంతరం రంగనాయకుల మండపంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహూకరించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా వెంట 3వఅదనపు జిల్లా న్యాయమూర్తి జస్టిస్ వీరాజు, కోర్టు ప్రొటోకాల్ అధికారి ధనంజయనాయుడు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

దనే ధోరణి కాంగ్రెస్‌లో ఉందన్నారు.దేశ నిర్మాణం పట్ల భారతీయ జనతాపార్టీ నాయకత్వంలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.శక్తివంతమైన నాయకులే ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు.పేదలకు సేవ చేయడమే జాతి నిర్మాణ సంకల్పం భారతీయ జనతా పార్టీకి ఉందన్నారు.దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా కంకణబద్దులై ఉన్నారన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

మంలో భాగస్వాములను చేసి ఒది.వారు రాష్ట్రంలోని 1.60 కోట్లు ప్రతి ఇళ్ళ వెళ్ళి ముఖ్యమంత్రి పక్షాన ఆయా కుటుంబాల వారితో మాట్లాడతారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు ప్రభుత్వకార్యక్రమాలను వారికి వివరిస్తారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించిన సందేశాన్ని వారికి ఇచ్చి వస్తారు.ఏ.అన్ని కులాలు,మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను వారిని కలుస్తారు.ఈ కార యక్రమాన్ని ఆయా జిల్లాల్లో మంత్రులు జోగిరమేష్,తానేటి వనిత, ధర్మాన ప్రసాదరావు,బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్,ఆర్కేరోజా,పినిపె విశ్వరూప్,మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,కురసాల కన్నబాబు,కొడాలినాని,పేర్నినాని,ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,ఎంఎల్ఏలు మొండితోక జగన్మోహనరావు,వసంత కృష్ణప్రసాద్,మల్లాది విష్ణు ప్రారంభించారు.గృహ సారధులు ఇంటింటికి వెళ్ళి గతంలో ప్రభుత్వపాలన ఏ విధంగా జరిగింది,ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తునా న్నమని వివరి స్తున్నారు.మీకు ఈ నాలుగేళ్ళలో ప్రభుత్వసాయం అందితేనే తమకుఓటేయమని జగన్ అంటు న్నారన్నారు.ఆయా కార్యక్రమాలకు సంబంధించి కుటుంబాల వారికి ప్రభుత్వబ్రోచర్లు,ముఖ్యమంత్రి జగన్‌లేఖాసందేశపత్రాలను అందజేస్తున్నారు.

# 'అనంత'లో పేలుడు: ఒకరు మృతి

తునాతునకలు కావడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. చాలా ఏళ్లపాటు నిల్వ ఉంచిన పెయింట్ డబ్బాను ఓపెన్ చేస్తుండటంతో ఈ సంఘటన జరిగిందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం ఆర్టిఓ కార్యాలయం సమీపంలో శ్రీ బాలాజీ స్టిక్కర్స్ స్పేర్స్ దుకాణం ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి ఆ దుకాణం అక్కడ ఉంది. ప్రస్తుతం ఆషాపును ఖాళీచేసి మరొకరికి అద్దెకు ఇవ్వాలని షాపు ఓనర్ ఇస్మాయిల్ నిర్ణయించారు. ఈ పరిస్థితుల్లో దుకాణంలో ఉన్నటువంటి స్పేర్స్ డబ్బాలను ఇతర వాటిని విక్రయించాలని అక్కడే అపార్ట్‌మెంట్‌లో ఉన్న వాచ్‌మెన్ సతీష్‌కు ఆ షాపు యజమాని ఇస్మాయిల్ చెప్పినట్లు తెలుస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో స్పేయర్ డబ్బాలను ఓపెన్ చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించి సతీష్ శరీరం ముక్కలు ముక్కలుఅయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇక జనంలోకి జగనన్న సైన్యం

న్యుడికి వైద్యం అందించడంలో దేశ చరిత్ర లోనే కనీవినీ ఎరుగని ఒక గొప్ప మార్పునకు జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక ్టర్ విధానం పూర్తి స్థాయిలో అమలు కావడం ద్వారా గ్రామంలో ఇంటిముంగిటికే అన్ని వైద్య సేవాలు అందనున్నాయాని చెప్పారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందనుందని ఖర్చులకు వెనకాడకుండా విప్లవాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఈమేరకు పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియాలో స్పందించారు.

## వారం - వర్జ్యం

**8-4-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, శారి రేవతి
విదియ ఉ.09-49; స్వాతి మ.01-47
వర్జ్యం రా.07-22 ల 08-57
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# ప్రజల నెత్తిన రూ.10 కోట్ల కుచ్చుటోపీ

లో డబ్బులు డిపాజిట్ చేస్తే అధిక మొత్తంలో వడ్డీ ఇప్పి స్తామని చిత్తూరు కొంగారెడ్డిపల్లిలో ఎఆర్‌టి సంస్థ కార్యాలయంను నిర్వాహకులు ప్రారం భించారు. తమ సంస్థ చిత్తూరు, తిరుపతిల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసిందని ఈ సం స్థలో డబ్బులు డిపాజిట్ చేసిన వారికి వారం కు3శాతం వడ్డీ చెల్లిస్తామని సంస్థ నిర్వాహ కులు, ప్రతినిధులు ప్రజలను నమ్మించారు. ఈ మేరకు ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేసిన వారికి ఒక నెలకు 12 శాతం వడ్డీ సంస్థ చెల్లిస్తుండటంతో ఈ సంస్థలో ప్రజలు పోటీ పడి డిపాజిట్లు చేయడం ప్రారంభించారు. ప్రారంభంలో ఒకటి రెండు నెలల పాటు డిపాజిట్లకు సక్రమంగా వడ్డీ చెల్లించిన సంస్థ ఆపై వడ్డీ చెల్లించకుండా తమ సంస్థలో ఇతర పథకాల్లో వడ్డీ మొత్తంను డిపాజిట్ చేస్తే మరింత లాభం వుంటుందని నమ్మబలికి వడ్డీని సైతం చెల్లించడం నిలిపివేసింది. ఈ మేరకు చిత్తూరు నగర పంరిసర ప్రాంతాల్లో ఒవంద మంది బాధితులు సుమారు 5 కోట్ల రూపాయల మేరకు సంస్థలో డిపాజిట్లు చేశారు. అలాగే తిరుపతి కార్యాలయ పరిధిలో మరో వంద మంది ప్రజలు మరో 5 కోట్ల రూపాయల మేరకు ఈ సంస్థలో డిపాజిట్లు చేశారు. అయితే గత నెల రోజులుగా సంస్థ నిర్వాహకులు, సిబ్బంది డిపాజిటర్లకు కన్పించకుండా పోవడంతో తాము మోసపోయామని గుర్తించిన బాధితులు వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే సంస్థ నిర్వాహకులు, ప్రతినిధులు ఇది వరకు వినియోగించిన ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో నిజంగానే తాము మోసపోయామని భావించి బాధితులు రోడ్లెక్కారు. అలాగే ఈ సంస్థ ఒక గ్రాము బంగారంపై 4,200రూపాయల మేరకు రుణం మంజూరు చేస్తామని దీనికి వడ్డీ వుండ దని చెప్పి బాధితులనుండి భారీగా బంగారంను సేకరించింది. ప్రస్తుతంసంస్థ నిర్వాహకులు, సిబ్బంది ఆచూకీ తెలియకపోవడంతో తాముసంస్థలో కుదవ పెట్టినబంగారం పరిస్థితిఏమిటని బాధితులు విలవిల్లాడుతున్నారు.

**స్థానికుడు మోసం చేయడని భావించి..:** చిత్తూరులో నిర్వహిస్తున్న ఎఆర్‌టి సంస్థ నిర్వాహకుడు రామ్‌నగర్ కాలనీకి చెందిన వ్యక్తికావడంతో అతనిని నమ్మి చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సంస్థలో పెద్ద ఎత్తున డిపాజిట్లు చేశారని అయితే అతను గత నెల రోజులుగా కన్పించడం లేదని బాధితులు ఆక్రోశించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం బాధితులు విలేకరులతో మాట్లాడుతూ తమ డిపాజిట్లకు ఎక్కువ మొత్తంలో వడ్డీ వస్తుందని ఆశ పడి తమ వద్ద వున్న లక్షల రూపాయలు ఎఆర్‌టి సంస్థలో డిపాజిట్లు చేశామని, ఒకటి రెండు నెలల పాటు సకాలంలో వడ్డీ చెల్లించిన సంస్థ నిర్వాహకులు ఆపై సంస్థలోనే ఇతర పథకాలకు తమ నిధులు మళ్ళిస్తున్నట్లు మీరు సంస్థలో పెట్టిన పెట్టుబడికి పెద్ద మొత్తంలో వడ్డీ లభిస్తుందని నమ్మించి కాగితాలు, నోటితోనే ఇంత పెద్దమొత్తంలో డబ్బులు మీకు వస్తాయని చెప్పిమోసం చేశారని ఆరోపించారు. అనామక సం స్థలో పెట్టుబడులు పెట్టిమోసపోయిన తమకు పోలీసులు న్యాయంచేయాలని బాధితులు ఆవేదనతో చెప్పారు.

## ఉద్యోగుల మలిదశ ఆందోళన: సిఎస్‌కు కార్యాచరణ లేఖ అందజేత

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తోందని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆరోపించారు.తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు.ఇందులో భాగంగా మలిదశ ఉద్యమ కార యచరణను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)ను ఆయనకార్యాలయంలో కలిసి లేఖను అందించామన్నారు.బొప్పరాజు మీడియాతో మాట్లాడితే ఉద్యోగులకు ప్రతినెల 1వతేదిన జీతాలు ఇవ్వాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.సకాలంలో జీతాలు ఇవ్వకపోతే ఉద్యోగులకుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని బొప్పరాజు తెలిపారు.ఈఎంఇలు చెల్లించలేదని బ్యాంకులువడ్డీలు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.జీతాలు రాక లోన్‌యాప్స్‌లో లోన్ తీసుకుని ఉద్యోగులు ఆత మ్రహత్యలు చేసుకుంటున్నారన్నారు.అనంతపురానికరి చెందిన డీఆర్డీఏ ఉద్యోగి జీతంరాక లోన్‌యాప్‌లో రుణం తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారన్నారు.మిగిలిన సంఘాలను ఉద్యమంలోకి రావాలని కోరామని బొప్పరాజు అన్నారు.డీఏ లెక్కలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. జీతం పెరిగితే సంతోషించే స్థితి నుంచి జీతాలు పడితే చాలు అన్న స్థితికి తెచ్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు అనా యయం చేస్తున్నారన్నారు.నాలుగేళ్ళగా పేస్కేళ్ళు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వైద్య, పోలీస్ విభాగాలరు ఇచ్చే స్పెషల్ వేతనాలపై సైతం నోరు కదపడం లేదన్నారు.62 ఏళ్ళకు సర్వీస్ అన్నారు తప్పించి. అన్ని శాఖల్లో వర్తింపచేయడం లేదన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి.

**వృషభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కన్య:** ఉద్యోగ సౌఖ్యం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**తుల:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**ధనుస్సు:** మనస్పర్ధలకు అవకాశం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** ధార్మిక చింతన అలవడుతుంది. సామాన్య ఫలితాలు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 827573
2nd Prize Rs.7000/- 51534
3rd Prize Rs.3500/-
11476 16203 20172 28439 34381
37630 42080 51811 62510 77239
4th Prize Rs.200/-
1266 1545 1782 2244 3880 4171 6234
9012 9026 9515
5th Prize Rs.100/-
0428 1671 3636 4188 4673 5689 6638
6699 6856 7828
6th Prize Rs.50/-
0388 1604 3141 4495 5842 7083 8597
0452 1740 3201 4527 5883 7137 8611
0507 1884 3257 4662 5902 7261 8632
0532 2056 3514 4744 5994 7363 8828
0544 2063 3626 4809 6205 7448 8859
0776 2083 3638 4831 6435 7638 8922
1012 2230 3767 4908 6559 7678 9020
1215 2330 3863 4915 6644 7747 9225
1223 2430 3891 5147 6750 7762 9234
1313 2440 3992 5316 6854 7849 9326
1406 2496 4060 5332 6897 7870
1425 2554 4094 5339 6961 8014
1450 2827 4110 5520 6983 8089
1461 2875 4231 5718 7010 8309
1518 3079 4293 5776 7017 8345

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 941485
2nd Prize Rs.7000/- 67226
3rd Prize Rs.3500/-
01218 15587 20938 28839 30601
34025 35193 40437 45932 97561
4th Prize Rs.200/-
0032 0696 3053 3266 3979 6457 6578
6872 7853 8974
5th Prize Rs.100/-
1876 2400 2443 3594 3597 3919 7413
7524 8079 8501
6th Prize Rs.50/-
0044 1342 2639 3534 5582 7221 9268
0100 1561 2707 3666 5651 7715 9295
0129 1645 2712 3673 5782 7794 9444
0165 1678 2855 3720 5841 7795 9497
0228 1693 2901 3878 5902 7825 9519
0399 1795 2918 3941 5995 7907 9585
0560 1819 3175 3994 6112 8197 9611
0886 1862 3213 4179 6175 8297 9615
0964 1912 3281 4405 6652 8564 9731
0978 2020 3292 4436 6686 8933 9754
1241 2305 3335 4822 6737 8989
1266 2313 3380 5078 6745 8993
1273 2414 3497 5505 6792 9017
1277 2465 3508 5514 6866 9049
1299 2586 3526 5579 6976 9157

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 655134
2nd Prize Rs.7000/- 15823
3rd Prize Rs.3500/-
09392 13099 23367 24061 25203
55408 62827 65292 74787 77704
4th Prize Rs.200/-
0409 0728 1387 2507 3540 3760 4007
7291 8396 8606
5th Prize Rs.100/-
2208 3562 3843 5357 5765 5829 7032
7644 8448 9821
6th Prize Rs.50/-
0304 1021 2625 4490 6137 7678 8985
0347 1081 2676 4589 6222 7747 9100
0357 1132 2936 4600 6548 7913 9244
0429 1350 3081 4675 6556 7988 9269
0456 1494 3202 4698 6560 7998 9420
0513 1527 3225 4813 6634 8098 9465
0626 1573 3277 4822 6716 8167 9684
0632 1599 3308 4926 6847 8171 9779
0637 1669 3410 4937 7009 8236 9798
0694 1868 3504 4960 7088 8379 9872
0730 1951 3570 5140 7096 8605
0732 2025 3613 5404 7177 8662
0778 2090 3698 5775 7190 8811
0968 2100 3829 5941 7523 8818
1018 2535 3938 5944 7659 8936

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 943628
2nd Prize Rs.7000/- 17018
3rd Prize Rs.3500/-
05859 14352 25171 34901 43106
48520 67513 69414 75506 83492
4th Prize Rs.200/-
1812 2120 2565 2994 4003 4293 5547
5714 5792 7986
5th Prize Rs.100/-
1165 2776 2879 3210 3651 4351 4372
4679 6388 8639
6th Prize Rs.50/-
0036 1394 3118 4707 6646 7877 9108
0152 1482 3156 4904 6881 7928 9217
0185 1743 3211 4997 7080 8101 9429
0326 1837 3504 5055 7142 8116 9464
0429 1893 3529 5148 7183 8222 9504
0512 1912 3539 5153 7223 8409 9537
0550 2061 3796 5189 7243 8461 9671
0670 2190 3839 5205 7289 8513 9711
0692 2374 3876 5329 7365 8551 9835
0956 2791 3950 5351 7374 8567 9913
1083 2871 4335 5705 7414 8684
1192 2915 4400 5766 7463 8733
1306 2953 4451 6507 7641 8820
1313 2960 4466 6553 7770 8854
1368 3085 4705 6617 7815 8881

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 298941
2nd Prize Rs.7000/- 79129
3rd Prize Rs.3500/-
01800 29964 56824 61451 64074
70626 73373 82519 92650 97065
4th Prize Rs.200/-
0043 0788 0902 1216 1620 3173 6760
7361 9374 9873
5th Prize Rs.100/-
0684 0810 1705 4778 5031 6341 7116
9157 9241 9635
6th Prize Rs.50/-
0087 1560 3287 4396 5393 7054 8930
0156 1763 3317 4423 5394 7304 8947
0171 1810 3320 4747 5478 7429 8965
0190 2009 3387 4861 5641 7480 9155
0191 2030 3537 4888 5657 7484 9476
0205 2181 3567 4892 5735 7689 9492
0391 2225 3628 4915 5820 7764 9508
0559 2379 3647 4965 5855 7799 9677
0589 2415 3767 5011 5928 8041 9702
0636 2497 3777 5051 6287 8073 9727
0763 2507 3807 5073 6294 8111
0831 2649 3839 5079 6449 8182
1154 3133 3971 5087 6485 8418
1464 3141 4132 5167 6791 8882
1514 3146 4189 5235 6963 8898

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 413967
2nd Prize Rs.7000/- 54562
3rd Prize Rs.3500/-
02214 08067 08597 21417 25557
26871 55236 71304 78019 91479
4th Prize Rs.200/-
0836 0858 1228 2429 2977 3234 5492
8132 9247 9882
5th Prize Rs.100/-
0480 1847 2507 3981 4136 6799 7366
7784 9032 9276
6th Prize Rs.50/-
0148 1658 3003 5043 6101 7498 8645
0234 1660 3062 5049 6271 7627 8709
0285 1874 3317 5136 6293 7727 8743
0439 1982 3438 5246 6302 7810 8925
0593 1984 3482 5317 6305 7839 9122
0608 2061 3622 5333 6393 8049 9209
0647 2067 3878 5369 6567 8142 9268
0803 2102 3923 5376 6657 8173 9412
0827 2137 3973 5439 6911 8399 9425
0938 2269 4128 5547 7152 8422 9828
1377 2390 4148 5656 7172 8465
1459 2404 4474 5811 7231 8547
1511 2412 4481 5826 7333 8560
1512 2735 4541 5828 7354 8606
1630 2760 4884 5995 7475 8630

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 529176
2nd Prize Rs.7000/- 16975
3rd Prize Rs.3500/-
06722 09822 19214 29155 47568
60399 65992 76061 81668 99279
4th Prize Rs.200/-
0431 0648 2017 4426 4775 4792 6502
7421 8349 9518
5th Prize Rs.100/-
3193 3509 3949 4938 5938 6029 6522
8254 8428 9714
6th Prize Rs.50/-
0026 1181 2317 3704 5295 7196 8970
0047 1326 2321 3795 5379 7486 9023
0072 1335 2332 3819 5429 7736 9024
0106 1353 2342 3852 5779 7805 9169
0119 1378 2399 4041 5859 7862 9211
0137 1381 2401 4211 5989 8014 9305
0306 1402 2410 4253 6033 8033 9470
0395 1461 2434 4504 6050 8091 9594
0705 1774 2682 4516 6438 8116 9655
0754 1778 2905 4957 6511 8434 9773
0892 1816 2982 5060 6747 8521
1107 1916 3028 5132 6929 8673
1132 1934 3180 5225 7017 8729
1152 2084 3406 5258 7105 8847
1163 2192 3617 5266 7151 8882

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 943617
2nd Prize Rs.7000/- 61891
3rd Prize Rs.3500/-
08716 10208 10663 25217 25803
26947 68118 85327 89374 99971
4th Prize Rs.200/-
0237 1624 2868 3268 5203 7264 7691
8435 9526 9734
5th Prize Rs.100/-
0377 0459 1765 2385 3608 3846 6251
7362 7833 8409
6th Prize Rs.50/-
0193 1678 3121 4762 5901 7228 9527
0234 1682 3131 4893 5930 7359 9609
0295 1724 3164 5021 5979 7404 9651
0408 1791 3233 5212 6105 7918 9694
0443 1901 3250 5226 6206 8058 9702
0502 1986 3287 5236 6301 8162 9707
0529 2081 3383 5269 6466 8450 9771
0533 2311 3442 5321 6474 8491 9827
0607 2404 3461 5397 6498 8900 9917
1204 2544 3618 5445 6551 9071 9974
1269 2577 3893 5501 6643 9232
1277 2913 4217 5560 6800 9278
1466 3051 4385 5752 7038 9379
1520 3052 4483 5765 7139 9461
1599 3053 4620 5878 7201 9500

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 256734
2nd Prize Rs.7000/- 78516
3rd Prize Rs.3500/-
02913 22776 41961 50577 56175
61092 75458 76001 77562 81189
4th Prize Rs.200/-
0279 0720 2687 4620 5302 6575 8062
8664 8715 9051
5th Prize Rs.100/-
1971 2852 3213 3490 4191 4850 7944
8130 9869 9993
6th Prize Rs.50/-
0008 1726 3342 4454 5640 6850 8767
0077 1925 3393 4566 5725 6917 8849
0106 2100 3714 4602 5761 7013 8945
0179 2108 3735 4764 5771 7324 9134
0254 2247 3773 4808 5807 7490 9265
0327 2296 3844 4943 5826 7557 9277
0947 2335 3944 5010 5843 7635 9322
0959 2429 4000 5035 5855 7675 9572
1047 2567 4037 5146 5900 7734 9582
1069 2746 4076 5160 5935 7956 9595
1101 2838 4208 5238 5944 7972
1262 2858 4225 5370 5952 8056
1524 2884 4253 5398 6207 8112
1569 2982 4257 5522 6466 8653
1725 3093 4276 5614 6594 8760

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 178278
2nd Prize Rs.7000/- 64445
3rd Prize Rs.3500/-
00133 03998 17279 37700 47374
49210 51768 80054 86720 97859
4th Prize Rs.200/-
0799 0848 2606 2959 3468 4813 6266
7492 8481 8842
5th Prize Rs.100/-
0764 3619 5542 5580 5867 6302 6496
6632 7485 8900
6th Prize Rs.50/-
0130 1449 2908 4775 6615 7455 8986
0193 1715 3176 4882 6639 7578 9102
0396 1762 3370 4993 6664 7798 9145
0588 1778 3484 5257 6705 7804 9236
0753 1850 3505 5280 6707 7812 9377
0786 1856 3520 5371 6788 7817 9411
0803 2079 3534 5501 6794 7950 9511
0906 2253 3572 5600 6822 8059 9638
1092 2424 3765 5669 6867 8077 9712
1168 2588 4045 5677 6887 8319 9887
1194 2632 4081 5727 7058 8484
1205 2646 4408 6038 7091 8661
1220 2671 4486 6124 7119 8697
1288 2692 4585 6251 7184 8854
1305 2712 4749 6553 7205 8909

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 761425
2nd Prize Rs.7000/- 83549
3rd Prize Rs.3500/-
14232 25745 33567 42341 56979
63548 68468 71756 89542 96897
4th Prize Rs.200/-
0544 1693 2406 3104 3545 4752 4877
6947 8714 9703
5th Prize Rs.100/-
0466 1820 2319 3513 5037 7893 8924
9072 9204 9639
6th Prize Rs.50/-
0037 1419 2892 4480 5706 8148 9040
0165 1430 3107 4531 5915 8183 9098
0229 1511 3156 4554 5938 8214 9135
0332 1809 3163 4564 6097 8268 9190
0376 1954 3205 4572 6163 8296 9284
0396 2077 3374 4793 6248 8381 9289
0537 2149 3399 4803 6412 8543 9431
0622 2251 3474 4983 6561 8613 9637
0791 2345 3753 5012 6749 8665 9772
0874 2447 3910 5060 6765 8673 9944
0932 2494 3951 5071 6790 8718
0948 2558 4105 5484 7071 8791
1153 2654 4107 5540 7780 8828
1241 2731 4140 5565 8009 8829
1384 2798 4422 5667 8128 8946

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 371714
2nd Prize Rs.7000/- 14236
3rd Prize Rs.3500/-
16896 25861 36257 45784 56897
63241 71586 79242 83469 92575
4th Prize Rs.200/-
1954 2487 2752 2999 5067 5646 8686
8930 9606 9819
5th Prize Rs.100/-
5110 5243 5919 5926 6323 6648 7118
8232 8458 8514
6th Prize Rs.50/-
0069 1681 3367 5091 6248 7618 8940
0102 1829 3381 5138 6281 7658 9183
0182 2068 3420 5140 6528 7681 9413
0275 2221 3510 5219 6541 7734 9431
0283 2358 3587 5246 6598 7888 9538
0300 2414 3597 5441 6624 7915 9588
0396 2616 4299 5579 6676 7986 9722
0465 2856 4327 5712 6740 8189 9835
0469 2861 4347 5740 6827 8228 9847
0514 2954 4390 5875 6933 8236 9910
0997 2978 4411 5969 7200 8336
1115 3081 4432 5983 7406 8445
1426 3096 4531 6032 7423 8616
1448 3127 4825 6137 7502 8758
1507 3347 5074 6146 7612 8938

# నంది అవార్డులపై అపోహలున్నాయి: పోసాని

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రాలకు ఇచ్చే నంది అవార్డులపై అనేక అపోహలున్నాయని, గతంలో వీటిని గ్రూపులు, కులాల వారీగా పంచుకునే వారని ఏపీ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి మండలి చైర్మన్ పోసాని కృష్ణమురళీ విమర్శించారు.చంద్రబాబు హయాంలో అవార్డుల పంపకాలు ఆ విధంగానే జరిగాయన్నారు. శుక్రవారం ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్ డే ఫస్ట్ షో' ప్రారంభ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో అవార్డుల పంపకాలు అత్యంత దారుణంగా కుల ప్రాతినిధ్యంతో జరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ఫైబర్‌నెట్‌లో సినిమాలు చూసే అవకాశం ఏపీ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తాను రచయిత అనేక సినిమాలకు మాటలు రాసానన్నారు.నటుడిగాను పలు చిత్రాల్లో నటించాను, దర్శకత్వం వహించానన్నారు.ఏ చిత్రానికి అవార్డు ఇవ్వలేదన్నారు. ఒక వర్గానికి చెందిన వారు గ్రూపులుగా



ఏర్పడి అవార్డులు పంచుకున్నారన్నారు. చంద్రబాబు హయాంలో నంది అవార్డుల పంపకం ఎంత వివాదమైందో ఎవ్వరు మరువలేదన్నారు. మహా దిగ్గజాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డులు [illegible] కులం ప్రాధాన్యంగా ఇచ్చారన్నారు.అవార్డుల విషయంలో పలు అక్రమాలు జరిగాయన్నారు. టెంపర్‌లో నటనకుగాను కర్మకాలి తనకు అవార్డు ఇచ్చారన్నారు.అది కూడా తప్పక ఇవ్వని పరిస్థితుల్లో వేరే ఆప్షన్ లేక నాకు ఇచ్చారన్నారు. తాను కూడా అవార్డు తీసుకుందామనుకుని వెళ్లానన్నారు.అసలు ఎవరెవరికి ఏయే అవార్డులు ఇచ్చారో చూసానన్నారు. అప్పుడు అవార్డుల కమిటీలో 11మంది ఒక వర్గం వారే ఉన్నారన్నారు.దీంతో అవార్డులు ఇచ్చిన తీరు చూసి నవ్వక నాకు వచ్చిన దాన్ని కూడా వద్దని చెప్పానన్నారు. ఆ అవార్డు కులం కంపుకొట్టిందన్నారు. అవార్డులు అనేవి కులం, మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు. తెలుగు ఇండస్ట్రీని కులాలు, మతాలు కాదు శాసించేది డబ్బు ఒక్కటేనన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు,నటుడు ఆలీ మాట్లాడుతూ చలనచిత్ర రంగానికి అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్ అండదండగా ఉంటున్నారు.ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' అనేది నిజంగా ఒక సంచలన ప్రయోగాత్మకమన్నారు. సీఎం జగన్ చలనచిత్ర రంగాభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఫస్ట్‌డేఫస్ట్‌షో చూడటం అందరికి సాధ్యపడదని,అంతదూరం ఎందుకు థియేటర్‌లో సినిమా చూడటం చాలా మందికి సాధ్యం కాని అంశమేనని ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్, నటుడు జోగి నాయుడు అన్నారు. సినిమా ఇండస్ట్రీకి సీఎం జగన్ ప్రభుత్వం ఎంతో గౌరవం ఇచ్చిందన్నారు.

సినిమా వాళ్ళంటే ఆయనకు ఎంతో గౌరవం అన్నారు.చిన్న నిర్మాతలకు ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' వరమని ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. నిర్మాత మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్, నిర్మాత రామ సత్యనారాయణలు మాట్లాడుతూ ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' మంచి కార్యక్రమం అన్నారు.

# అన్నప్రసాదాల తయారీకి మిల్లర్ల నుంచి బియ్యం సేకరణ!

## వేసవిలో రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు

## 29నుండి మే 1వరకు పద్మావతి పరిణయోత్సవాలు: ఇఒ

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ నిత్యం లక్షమందిభక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ దర్శనానంతరం, దర్శనానికి ముందు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులకు మరింత మెరుగ్గా నాణ్యమైన అన్నప్రసాదాలు వడ్డించేందుకు మిల్లర్ల నుంచి నేరుగా బియ్యం సేకరించేందుకు చూస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ప్రస్తుతం అన్నప్రసాదాల తయారీకి టెండర్లుద్వారా బియ్యం దిగుమతిచేసుకుంటున్నామని, దీనివల్ల కొందరు భక్తులు బియ్యం నాణ్యతపై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. భక్తులకు మరింత రుచికరంగా, నాణ్యమైన అన్నప్రసాదం అందించేందుకు నేరుగా మిల్లర్ల నుంచే మంచి నాణ్యతతో బియ్యం సేకరించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్‌యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు సూచనలు, సలహాలు,ఫిర్యాదులు చేశారు. ఇంకా పలు అంశాలపై టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి వీటిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు. వెంగమాంబ అన్నదానం భవనంలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యత మరింత పెంచడానికి గతంలో లాగే మిల్లర్ల నుంచి బియ్యం సేకరించాలని నిర్ణయించమన్నారు. తిరుపతి లోని ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ఆస్ట్రాలజీ కోర్సును, ఆకల్ట్ సైన్సెస్ విభాగాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న వేసవిసెలవుల్లో వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అం



దువల్ల సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి బ్రేక్, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, 300 రూపాయలు టిక్కెట్లను టిటిడి బోర్డు తగ్గించిందన్నారు. సామాన్యభక్తులకు వీలైనంత త్వరగా, సంతృప్తికరంగా దర్శనం చేయించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇఒ ఉద్ఘాటించారు. తిరుమలలో ఉన్న 7,500గదుల్లో 85శాతం సామాన్య భక్తులకే కేటాయిస్తున్నామన్నారు. తిరుమలలో ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకున్న భక్తులు స్వయంగా వచ్చి,సిఆర్ఓ ప్రాంగణంలోని ఏఆర్‌పి కౌంటర్‌లో స్కానింగ్ చేసుకోవాలన్నారు. వారికి గది కేటాయించినట్లుగా మెసేజ్ వచ్చిన తరువాత సంబంధిత సబ్ కార్యాలయానికి వెళ్లి గదులు పొందాల్సి ఉంటుంది. ఇతరులు ఎవరు వచ్చినా గదులు పొందలేరు. నిర్ణీత సమయం రెండుగంటల్లోపు భక్తులు గది తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుందన్నారు. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వబడదు. ఫేస్‌రికగ్నషన్ టెక్నాలజీ వల్ల గదుల కేటాయింపు, నిర్ణీతసమయంలో గదులు ఖాళీ తదితర వివరాలను గణాంకాలతో ఇఒ మీడియాకు వెల్లడించారు. గతంలో కంటే మరిన్ని ఎక్కువ గదులు భక్తులకు కేటాయించే అవకాశం కలుగుతోందన్నారు. మే 2వతేదీ నుంచి 5వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో ఈనెల 29నుండి మే 1వతేదీ వరకు మూడు రోజులపాటు పద్మావతి పరిణయోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మార్చినెలలో తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.57లక్షలుమంది ,కానుకల రూపంలో శ్రీవారి హుండీకి ఆదాయం 120.29 కోట్ల రూపాయలు లభించింది. 1.02కోట్లు లడ్డూలు విక్రయించారు. 8.25లక్షలమంది భక్తులు మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు.

# స్వామివారి నిజపాదదర్శనం సేవను పునరుద్ధరించండి



## పిఎసి 2లో పారిశుద్ధ్యం అధ్వాన్నం

## 'డయల్ యువర్ 'ఇఒ'కు భక్తుల ఫిర్యాదు

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని కళ్ళారా వీక్షించి తరించాలనే ఆకాంక్ష కోట్లాదిమంది భక్తుల్లో రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇదే సమయంలో కలియుగప్రత్యక్షదైవానికి ప్రతి శుక్రవారం వేకువజామున నిర్వహించే పవిత్రమైన 'అభిషేకం' సేవ తరువాత ఉదయం నిజపాదదర్శనం సేవ కల్పించేవారు. స్వామివారి పవిత్రపాదాలను భక్తులు వీక్షించే భాగ్యం ఉండేది. అయితే కరోనా వైరస్ ప్రభావం తరువాత తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యాంగా రెట్టింపయ్యింది. ఈ నేపథ్యంలో ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని టిటిడి అధికారులు మార్పు చేశారు. శుక్రవారం ఉదయం స్వామివారి పాదాలను దర్శించుకునే భాగ్యం కొద్ది మంది భక్తులకు మాత్రమే కలిగేది. ఈ సేవను కొంతకాలం క్రిందట టిటిడి పాలకమండలి రద్దుచేసింది. తాజాగా శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి తమిళనాడు వేలూరునుంచి జగదీష్ అనే భక్తుడు నిజపాదదర్శనం సేవను పునరుద్ధరించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పందిస్తూ వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రాత్రివేళ నిరీక్షించే సామాన్యభక్తులకు ఎక్కువమందికి ఉదయం వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించే ఉద్దేశ్యంతో స్వామివారి నైవేద్యం ఆలస్యం కాకుండా ఉండేందుకే శుక్రవారం ఉదయం జారీచేసే నిజపాదదర్శనంసేవ టిక్కెట్లను టిటిడి బోర్డు తాత్కాలికంగా రద్దుచేసిందని తెలిపారు. నెల్లూరునుండి లీలాసాగర్ మాట్లాడుతూ ఇష్టదైవమ్ దర్శనానికి కుటుంబంతో కలసి కొద్దిరోజుల క్రితం తిరుమలకు వచ్చామని, పిఎసి 2లో లాకర్ తీసుకున్నాం. పారిశుధ్యం సరిగా లేదని, బాత్ రూముల్లో బక్కెట్లు లేవని, వెంగమాంబ భవనంలో భోజనం నాణ్యత సరిగా లేదని, లడ్డూలు గట్టిగా ఉంటున్నాయని ఆవేదన చెందారు. వీటన్నిటిపై ఇఒ సమాధానంగా పిఏసిల్లో పారిశుధ్యం మెరుగుపడేలా చూస్తామన్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. జగిత్యాలనుండి గోవర్ధన్ మాట్లాడుతూ తిరుమలకు వచ్చినపుడు కరెంట్‌బుకింగ్‌లో లక్కీడిప్‌లో ఆర్జితసేవా టిక్కెట్ వచ్చింది. అరగంట ఆలస్యంగా వెళ్ళడంతో టిక్కెట్ రద్దయ్యింది. గూగుల్‌పే ప్రవేశపెట్టడం వల్ల భక్తులకు సులభంగా నగదు చెల్లించే అవకాశం కలుగుతుందని సూచించారు. దీనిపై సమాధానంగా లక్కీడిప్‌లో సేవా టిక్కెట్ పొందిన భక్తులు సొమ్ము చెల్లించేందుకు గూగుల్‌పే, ఫోన్ పే విధానాన్ని ప్రవేశపెడతామని వివరించారు. బెంగళూరు నుండి చైతన్య మాట్లాడుతూ కల్యాణి విశ్రాంతి గృహంలో గదిని పొందామని, అయితే గది తీసుకున్న అర్థగంట వరకు కూడా శుభ్రం కాలేదని, దీనివల్ల స్నానం చేసి దర్శనాలకు వెళ్ళడం ఆలస్యమవుతోందని అన్నారు. ఇలాంటి వాటిపై పర్యవేక్షణ మరింతగా వుండేలా చూస్తామని ఇఒ తెలిపారు. విశాఖపట్నం నుంచి అప్పన్న మాట్లాడుతూ శ్రీవారి సేవకులతో తిరునామం పెట్టించాలని, విశాఖలోని టిటిడి వెంకన్న ఆలయంలో ఆర్జితసేవలకు భక్తులను అనుమతించాలని కోరారు. ఇక్కడ కూడా భక్తులకు వెంకన్న లడ్డూప్రసాదం,అన్నప్రసాదాలు అందించాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ నెలరోజుల్లో ఆర్జితసేవలకు భక్తులను అనుమతిస్తామని, లడ్డూప్రసాదం,అన్నప్రసాదం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

కరీంనగర్‌నుండి సరితారెడ్డి మాట్లాడుతూ అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వండని కోరారు. ఇందుకు సమాధానంగా అంగప్రదక్షిణ టోకెన్లు పరిమితం కావున, ఆఫ్‌లైన్‌లో భక్తులు అందుకోవడానికి ఎక్కువ సమయం వేచివుండాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన సుబ్రమణ్యం మాట్లాడుతూ వృద్ధులకు దర్శన టోకెన్లతోబాటు గదులు కూడా కేటాయించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా లక్షమం దివరకు రోజుకు భక్తులు వస్తున్నారు. పరిమితంగా గదులు ఉన్నాయి. దర్శన టోకెన్లు, టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుపతిలో గదులు పొంది తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్(ఆర్2), శెల్వం,ఐటి విభాగం జిఎం సందీప్‌రెడ్డి, కేటరింగ్ అధికారి శాస్త్రి,ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీని వాసులు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మేలు జరిగిందని నమ్మితేనే ఆశీర్వదించాలని అడుగుతున్నాం: మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వ హిస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1.60 లక్షల గృహాలను గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు సందర్శించి మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రజల స్పందనను తెలుసుకుంటారన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం, ఏ పార్టీ చేయని విధంగా ఎన్నికలకు సమయం ఉండగానే ఇప్పటివరకు ప్రజలకందిన సంక్షేమాన్ని, సుపరిపాలనను తెలుసుకొనేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలంలోని కుంకలగుంట, రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం గ్రామాలలో స్వయంగా నేను పర్యటించానని 10 ఇళ్ళకు వెళ్ళి పరిశీలించామన్నారు. వారి స్పందన సంతోషకరంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ పాలన కంటే మెరుగైన విధంగా చిత్తశుద్ధితో పారదర్శకంగా పని చేస్తున్నామని ప్రజలు విశ్వసించారన్నారు. కులం, మతం పేరు చెప్పి ప్రజలలో విద్వేషాలు రెచ్చగొట్టకుండా మేలు జరిగిందని నమ్మితేనే మమ్మల్ని ఆశీర్వదించమని, ముఖ్యమంత్రి జగన్‌కు అండగా ఉండమని అడుగుతున్నామన్నారు. సచివాలయం పరిధిలో ప్రతి క్లస్టర్‌లో 14 రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో





శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

నియోజకవర్గ పరిశీలకులు వెన్న హనుమారెడ్డి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబూరావు, మండల కన్వీనర్లు షేక్.నాగూర్ మీరాన్, ఏపూరి శ్రీనివాసరావు, రాయపాటి పురుషోత్తమరావు, మండల నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నౌకాదళ కమాండో గోవింద్‌కు అంతిమ వీడ్కోలు

● స్వగ్రామం పర్లలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు ● వందలాదిగా తరలివచ్చిన యువత ● నివాళులర్పించిన మాజీ ఎంపి బొత్స ఝాన్సీ, నేవీ అధికారులు

**విజయనగరం, ఏప్రిల్7 ప్రభాతవార్త :** తూర్పు నౌకాదళంలో మెరైన్ కమాండోగా శిక్షణ పొందుతూ కోల్‌కతాలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద్ భౌతిక కాయానికి ఆయన స్వగ్రామమైన పర్లలో శుక్రవారం అభిమానులు, స్నేహితులు, బంధువుల అశ్రునయనాల మధ్య పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. విశాఖ నుంచి నావికాదళ అధికారులు గోవింద్ భౌతిక కాయాన్ని పర్ల గ్రామానికి శుక్రవారం ఉదయం సైనిక వాహనంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన, పరిసర గ్రామాలకు చెందిన యువత పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లతో అంతిమయాత్రలో పాల్గొని పర్లలోని గోవింద్ ఇంటికి ఆయన భౌతిక కాయాన్ని తీసుకువెళ్లారు. గోవింద్ విధులు నిర్వహిస్తున్న విశాఖలోని ఐ.ఎన్.ఎస్.కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ చేతన్ ఆర్ ఉపాధ్యాయ గోవింద్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. ఐ.ఎన్.ఎస్.కర్ణలో విధులు నిర్వహిస్తున్న గోవింద్ సహ అధికారులు, సిబ్బంది అం



త్యక్రియల్లో పాల్గొని తమ సహచరుడికి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా యంత్రాంగం తరపున చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి అప్పారావు, స్థానిక ఇన్‌ఛార్జి తహశీల్దార్‌లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున గోవింద్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లు నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

**గోవింద్ కుటుంబాన్ని ఆదుకుంటాం : మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి:** అమరజవాన్ చందక గోవింద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి హామీ ఇచ్చారు. చీపురుపల్లి మండలంలోని పర్ల గ్రామంలో గోవింద్ మృత దేహానికి సైనిక లాంచనాలతో శుక్రవారం అంత్య క్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బొత్స ఝాన్సీ లక్ష్మి హాజరై, గోవింద్ కుటుంబాన్ని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంత్యక్రియలకు హాజరైన నేవి, సైనిక సంక్షేమశాఖ అధికారులతో మాట్లాడారు. వెంటనే పించన్ మంజూరుచేయాలని, ఆ కుటుంబానికి అందాల్సిన సహాయంత్వరగా అందేలా చూడాలని కోరారు. అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనికసంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, ఇప్పిలి అనంత, బెళ్ళానవంశీ,గణేష్,పలువురుఅధికారులు పాల్గొన్నారు.

# దేశప్రజలు సంతోషంగా ఉండాలి

## కేంద్రమంత్రి స్మృతి జుబిన్ ఇరానీ

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా ఉండాలని, ప్రజలకు మంచి జరగాలని కేంద్ర మహిళాశిశుఅభివృద్ధి వ్యవహారాలశాఖల మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ స్వామివారిని ప్రార్థించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో మంత్రి ఇరానీ ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం రంగనాయకుల మండపం లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. కేంద్రమంత్రి వెంట బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.





# ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.20లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 20లక్షలు రూపాయలు చెక్కులను అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జంషెడ్‌పూర్‌కు చెందిన సర్‌లాల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర 20లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందించారు.

# మొదటిఘాట్‌లో చెట్టును ఢీ కొన్నకారు

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాత వార్త ప్రతినిధి:** వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణమైన కర్నాటకరాష్ట్రం కోలారు సమీపంలోని భక్తులు ప్రయాణిస్తూ కారు మొదటి ఘాట్‌లో అలిపిరికి చివరన



శుక్రవారం సాయంత్రం అదుపుతప్పింది. రోడ్డుపక్కనే చెట్టును ఢీ కొంది. ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న టిటిడి విజిలెన్స్,వాహనాల క్లియరెన్స్ అంబులెన్స్ కారును పక్కకు తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. డ్రైవర్ అజాగ్రత్తతోనే ఈ ప్రమాదం జరిగింది.

# స్కేటింగ్ రింగ్ ప్రైవేటీకరణ జరపాలి

## క్రీడాకారుల తల్లిదండ్రులు



శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్

**తిరుపతి (విద్య), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ విసి ఎండి హర్షవర్ధన్ వెంటనే తిరుపతి స్కేటింగ్ రంక్ ప్రైవేటీకరణ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉన్న స్కేటింగ్ గ్రౌండ్ పిల్లల తల్లిదండ్రులైన తాము మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియం అయిన ఫటిల్ కోర్టు టెన్నిస్ కోర్టులు ప్రైవేటీకరణ చేయడంవల్ల అక్కడ విద్యార్థులకు సౌకర్యంగా ఉందని అదే విధంగా స్కేటింగ్ గ్రౌండ్‌ను కూడా నిష్ణాతులైనటువంటి కోచ్ ద్వారా శిక్షణ అందించాలని ఉద్దేశంతో ప్రైవేటీకరణను కోరుకుంటున్నట్లు స్కేటింగ్ క్రీడాకారుల తల్లిదండ్రులు తెలిపారు.

# డివిస్ ల్యాబ్‌చే రూ.కోటితో 8 ఆర్‌ఒ ప్లాంట్లు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలో దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల నుంచి విరాళాల వెల్లువ వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాదుకు చెందిన డివైస్ లాబోరేటరీస్ అధినేత మురళి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శన ఏర్పాట్లు చేసారు. స్వామి అమ్మవార్లనుదర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో డివైస్ లాబొరేటరీస్ అధినేత మురళికి వినతి పత్రం అందిస్తున్నచైర్మెన్ శ్రీనివాసులు

ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. అలాగే ఆలయ పరిపాలన, తరువాత భక్తులకు సంబందించిన సౌకర్యాల కల్పనకు సంబంధించి, ఆలయంలో అమలు చేస్తున్న కాటేజీల పథకాలకు సంబంధించి వివరించారు. ఈ పథకాలతో పాటు నిత్యాన్నదాన పథకానికి సంబంధించి మురళికి తెలిపారు. దాంతో మురళి మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వస్తున్న సందర్భంగా తాము ప్రతినిధులతో చర్చించుకొని నిర్ణయం తీసుకుం టామని అయితే రూ.కోటి విలువ చేసే ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటుకు భరోసా ఇచ్చారు. అలాగే దేవస్థానంకు సంబంధించిన 8 ప్రదేశాల్లో ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు పరిశీలించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.దేవస్థానం అతిధి గృహాలైన కైలాససదన్,గంగా సదన్, భరద్వాజ సదన్,టూరిస్టు బస్టాండు,రాజగోపురం వద్ద ఆర్‌టిసి బస్ షెల్టర్, దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. 'శివయ్య జలప్రసాదం' అనే పేరుతో డివైస్ సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఒబిసిల ఉద్యమానికి స్టాలిన్ నాయకత్వం అభినందనీయం: కేసన

**గుంటూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఓబిసిల కులాల గణాంకాలను కోరుతూ చేపడుతున్న ఉద్యమానికి బహుజనుల నేత తమిళనాడు సిఎం స్టాలిన్ కీలకపాత్ర పోషించటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ఇటీవల న్యూయియఢిల్లీలో కాంగ్రెస్ సహా భాజపా యేతర పార్టీ నాయకులతో సమా వేశం నిర్వహించిన స్టాలిన్ ఓబిసి గణాంకాలను సేకరించాల్సిందే అని లేదంటే అసలు



ప్రసంగిస్తున్న అధ్యక్షుడు కేసన తదితరులు

జనాభా గణనే బహిష్కరించాలనే తరహాలో కేంద్రప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయ టం సమంజసమే అన్నారు. కేంద్రంలో ఉన్న ఓబిసి కమిషన్ మొక్కుబడిగా పనిచేస్తోందని విమర్శించారు. అధికార పార్టీ బిసిల సంక్షేమ పథకాల గురించి మోసపూరిత ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. నిజంగా భాజపాకు బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణం బిసి కులాల గణాంకాల సేకరణకు ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్ చేశారు.. బీహార్, హార్యానా వంటి ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి గణాంకాలు సేకరించటానికి ముందుకు వచ్చాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాకుండా కేంద్రప్రభుత్వమే ఎస్సీ,ఎస్టీ తరహాలో బిసి కులాల వివరాలను సేకరించాల్సిందేనని కేసన' డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బిసి సాంస్కృతిక కళామం డలి రాష్ట్ర కార్యదర్శి ముప్పానా వెంకటేశ్వర్లు, యువ జన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసినేతలు తాడికొండ నరసింహారావు, పూర్ణచంద్ర, గోపీ, ఎస్సీ నాయకులు సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వార్త

నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.

-క్యూమాన్

# వాయిదాలపర్వం!


ఎన్నో ప్రజాసమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశదశా నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగాన్ని పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు అధికార విపక్షాల పరస్పర డిమాండ్లు, నిరసనలు, గొడవల మధ్య ఏ అంశంపై సజావుగా, సమగ్రంగా చర్చ జరగకుండానే గురువారం ముగిశాయి. జనవరి 31వ తేదీన ప్రారంభమైన ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరిగాయి. అయితే ఇందులో ప్రజా సమస్యల కంటే పారిశ్రామికవేత్త అదానీ అవకతవకలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి విచారణ చేయించాలని విపక్షాలు, బ్రిటన్‌లో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అధికార పక్షం పట్టు విడుపు లేకుండా పోరాడడంతో మొత్తం సమావేశాలు వాయిదాలపర్వంలోనే నడిచాయని చెప్పొచ్చు. ముఖ్యమైన అంశాలపై తమకు మాట్లాడేఅవకాశం లభించలేదని విపక్షాలు, ఈ వాయిదాలపర్వానికి విపక్షాలే కారణమని అధికారపక్షం పరస్పర విమర్శనాస్త్రాలు సంధించుకున్నాయి. సమావేశం జరిగిన చివరి రోజు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ డిఎంకె ఎంపిలు నినాదాలతో వెల్‌లోకి దూసుకువచ్చారు. దీంతో సభను నిరవధికంగా వాయిదావేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. ఆరునిమిషాల్లోనే సభ ముగిసిపోయింది. రాజ్యసభలోనూ సమావేశాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. పార్లమెంట్ ఉభయసభలు వాయిదాపడిన తర్వాత అక్కడి నుంచి విజయ్‌చౌక్ వరకు 'తిరంగా మార్చ్' పేరుతో విపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. సంప్రదాయం ప్రకారం స్పీకర్ ఇచ్చిన తేనేటి విందుకు పలువురు విపక్షనేతలు గైర్హాజరయ్యారు. దాదాపు యాభై లక్షల కోట్ల బడ్జెట్‌తోపాటు ఎన్నో బిల్లులను ఎలాంటి చర్చకు అవకాశం లేకుండా ఆమోదముద్ర వేశారు. పార్లమెంటు జరుగుతున్న తీరుపట్ల ప్రజాస్వామ్యం మంట గలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. అర్థవంతమైన చర్చలకు అవకాశం లేకుండాపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అటు లోక్‌సభలో కానీ, రాజ్యసభలోకానీ ఎంతో అర్థవంతమైన, లోతైనచర్చలు జరిగేవి. గౌరవసభ్యులు కూడా ఎంతో హుందాగా ప్రవర్తించడమేకాక తాము మాట్లాడబోయే సబ్జెక్టుపై సమగ్ర అధ్యయనం చేసుకొని వచ్చి పార్లమెంటులో ప్రసంగించేవారు. 1954లో అత్యున్నతమైన ఈ సభలు 137రోజుల నుంచి 151 రోజులవరకు నిర్వహించేవారు. ఇది క్రమేపీ తగ్గుకుంటూవచ్చి 2018 నాటికి 63 రోజులకు కుదించబడింది. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభల సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత ప్రజావేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశం లేకపోవడం సమస్యలు సృష్టించుకొని దానిపై పట్టుబట్టడంతో వాయిదాలపర్వం కొనసాగడం దురదృష్టకరం. రాజ్యాంగం ప్రకారం స్పష్టమైన నిబంధనలతో ఏర్పడ్డ దేశఅత్యున్నత పార్లమెంటులో పరిస్థితి ఈవిధంగా ఉంటే శాసనసభల్లో జిల్లాపంచాయతీ, మున్సిపాలిటీలు, తదితర స్థానికసంస్థల సమావేశాల్లో ఏవిధంగా జరుగుతాయి? ఈసభల నిర్వాకంద్వారా ఎలాంటి సంకేతాలిస్తున్నారో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రోజుల తరబడి సభను వాయిదాలు వేస్తున్నారంటే అధికారంలోఉన్న నేతలు అనుకుంటే సభలు నిర్వహించలేకపోయే వారా? అనే సంశయం కలగకతప్పదు. అందుకే 'పలుకేడిది భాగవతమంటా పలికించేడివాడు రామభద్రుడట' అన్నట్లు చర్చకు రాకూడదనే వ్యూహంలో భాగంగానే అలా వ్యవహరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ప్రజాస్వామ్యంలో అత్యున్నత వేదిక లోక్‌సభకు సంబంధించి సర్వాధికారి స్పీకరే. ఏకోణంలో చూసినా అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన కుర్చీ అది. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఏదో ఒకరిద్దరు ఒకటి, రెండు సందర్భాల్లోతప్ప అందరూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించారు. సామాన్య ప్రజల్లో కూడా స్పీకర్ అంటే ఇప్పటికీ గౌరవ భావాలున్నాయి. పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టకుండా ప్రతిపక్షాన్ని అసంతృప్తికి గురిచేయకుండా స్పీకర్ నిష్పక్షపాతంగా చాకచక్యంగా హుందాగా వ్యవహరించాలి. ఇది కత్తిమీద సాములాంటిది. అందులో సందేహం లేదు. ప్రధానంగా సొంతపార్టీ ఆగ్రహానికి గురికాకుండా ప్రజా సమస్యలను సమగ్రంగా చర్చించేందుకు అవకాశంఇస్తూ ప్రజాప్రయోజనాలను కాపాడుతూ మరొకపక్క స్పీకర్ పదవికి పక్షపాతదృష్టి సోకకుండా వ్యవహరించాల్సిన అత్యంత క్లిష్టమైన బాధ్యతఅది. చెప్పినంత సులభంకాదు. దీనికి ఎంతో ఓర్పు, నేర్పు, విషయ అవగాహన అన్నింటి కంటే మించిసమయస్ఫూర్తి ఎంతోఅవసరం. ఇప్పటివరకు లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన వారందరూ ఆస్థాయిలో వ్యవహరించారని చెప్పలేం కానీ అధికశాతం ఈ పదవికి వన్నెతెచ్చారు. ప్రస్తుత స్పీకర్ ఓంబిర్లా బాధ్యతాయుతంగా సభ హుందాతనాన్ని కాపాడుతూ, నిర్వహించడంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమావేశాల నిర్వహణకు కోట్లాదిరూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నారు. ఏది ఏమైనా ఇంతపెద్దఎత్తున ప్రజాధనాన్ని ఖర్చయ్యే పార్లమెంటు సమావేశాలు సమగ్రమైన చర్చలేకుండా ముగియడం దురదృష్టకరం. పాలకులు, ప్రతిపక్షాలు ప్రజాప్రతినిధులు అనుకునేవారు ప్రజాధనానికి కాపలాదారులనే విషయం విస్మరించకూడదు. పార్లమెంటు ఉభయసభలు జరిగిన తీరు ప్రజాస్వామ్యవాదులెవరికైనా బాధ కలుగుతుంది. రాజకీయ వ్యవస్థపై విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థ పట్ల అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకే ప్రమాదకరం.

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

జీవన పోరాటంలో పొదుపు సగభాగం ఆక్రమిస్తుంది. సంపాదించడం కన్నా దానిని సక్రమంగా ఖర్చు చేయడమే కష్టమైన పని.



స్పర్గాన్

# ప్రజాచైతన్యమే పరిష్కారం

**నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా కొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు.**

దామెర్ల సాయిబాబ

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. రాజకీయాలకు అర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. ఇది రానురానుపెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారని, కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణుక్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు వ్యాపారాలు చేసేందుకు ఇష్టపడేవారు కాదు. అంతేకాదు తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు, వారిసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలకమైన మంత్రి పదవి, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకునిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉన్నారు. సర్దార్‌వల్లభాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి మహానుభావులు ఎందరో, మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య వంటివారు ముందు వరుసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతి జిడ్డు అంటకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్యకూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు ఫిర్యాదులు అందాయట. కొందరు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ నేతలు కర్నూల్‌కు వచ్చి స్థానిక నాయకుడు ఒకరిని వెంటబెట్టుకొని సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మావాడికి ఏమైనా జీతం పెరుగుతుందా అని అడిగిందట. జీతం పెరిగితే ఈ కట్టెలపొయ్యిని వదిలించుకొని బొగ్గులపొయ్యిఅయినా కొనుక్కుంటాను' అనడంతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారట. అంతటి స్థాయికాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరించుకోవచ్చు. కానీ రానురాను అలాంటి నిస్వార్థపరుల సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీ, దగాలకు గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజాప్రతినిధులు వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలు చట్టంలో

ఒక్క మాట

పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులోకానీ, ఏ కాంట్రాక్టులో కానీ, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. కానీ ఇప్పుడు జరుగుతున్నదేమిటి? నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాల్లోకి దిగిపోతున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారంలో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా, మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇదీఅదీ అని కాదు. లాభాలు అధికంగా ఉన్నవాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించినా, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వామ్యమైపోయారు. ఒకనాడు మద్యం వ్యాపారులు అంటేనే సంఘంలో ఎంతో చులకనగా ఉండేది. ఇప్పుడు పాలకులే నేరుగా మద్యం దుకాణాలు పెట్టి అమ్మిస్తున్నారు. ఇక కాంట్రాక్టుల విషయం పరిశీలిస్తే ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదో ప్రజలకు తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారం అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేసుకుంటున్నారు, ఎవరికి మద్యం వ్యాపారాలున్నాయి? కార్లు, డీలర్‌షిప్‌లు ఎవరివి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా చెప్తారు. ఈ ధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే ఈ పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న బడావ్యాపారులు సైతం వీరితో పోటీపడలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రాజకీయ నాయకుల అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఒకవేళ అధికారంలో ఉన్న వారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుని వ్యాపారాలు కొనసాగించుకొంటే, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైతే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఆ ఒత్తిడులు, వేధింపులు తట్టుకోలేక కొందరు తమవ్యాపారాలకే మంగళం పాడుకుంటున్నారు. కొందరు కాంట్రాక్టర్లకైతే ఏళ్ల తరబడి బిల్లులు రావు. మరెన్నో ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తున్నది. కొందరు సంపన్నులు భారతదేశ పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ ఏదో వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా దాదాపు ఆరులక్షల డెబ్బైఆరువేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఆ మధ్య పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. అయితే డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన వ్యవహారశైలితో అక్కడ కూడా పరిస్థితులు వికటించడంతో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ రాకతో పుంజుకుంటున్నది. రెండూ దేశాల్లో ఏకకాలంలో పౌరసత్వం కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకుచేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగాకొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు. ●

# సమాజాభివృద్ధిలో సామాజిక శాస్త్రాలు కీలకం

రావుశ్రీ

ఈ రోజు మనం చూస్తున్న, నివసిస్తున్న ఈ నవ నాగరికత ప్రపంచం ఇలా ఉండటానికి కారణం అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలు. తద్వారా నాగరికత రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతూ అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఒక దేశం ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి సాధించాలంటే సామాజిక శాస్త్రాలు, చరిత్ర, పౌరశాస్త్రం, రాజనీతి, ఆర్థిక, తత్వ, కళ, న్యాయ శాస్త్రాలు తప్పకుండా అధ్యయనం చేయాలి. చరిత్ర తెలుసుకోవడం ద్వారానే భవిష్యత్తును రూపుదిద్దుకోగలం. గతంలో జరిగిన మంచి, చెడు సంఘటనలు తెలుసుకోవడం ద్వారా వర్తమాన, భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరు. మానవ పరిణామ క్రమం, ప్రపంచ యుద్ధాలు, అనేక అనారోగ్య మహమ్మారులు, పాలకుల విధానాలు, రాజకీయ, ఆర్థిక విధానాలు, వ్యాపారాలు, మార్కెట్లు, మత విశ్వాసాలు నమ్మకాలు, కొత్త ఆవిష్కరణలు, నిర్మాణాలు వంటివి తెలుసుకోవడం ద్వారానే ప్రస్తుత కాలంలో ప్రతీఒక్కరూ తమబాధ్యత, హక్కుల దిశానిర్దేశనం చేసుకుంటూ ప్రస్తుతం ఉన్న అసమానతలు, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ ముందుకు సాగుతూ మరింత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మించుకుని సమానత్వంతో శాంతియుతంగా జీవించడానికి తోడ్పడతాడు. అయితే ఇటీవల కాలంలో చాలా మంది తల్లిదండ్రులు సామాజిక శాస్త్రాలు చదవడానికి తమ పిల్లలకు అవకాశం ఇవ్వడం లేదు. త్వరితగతిన చదువు పూర్తి చేసుకుని, లక్షల డబ్బులు ప్యాకేజీలు చేతికివచ్చే చదువులకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రస్తుతం సమాజంలో అనేక అసమానతలకు కారణం అవుతుంది. చదువు అంటే కేవలం డబ్బు సంపాదించడమే అనేధోరణి అందరిలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. దీంతో సమాజంలో అందరం బాగుండాలి, అందులో నేను ఉండాలి అనే భావన మటుమాయం అవుతుంది. చివరికితనను కన్న తల్లిదండ్రులను సైతం చివరిదశలో చూసే పరిస్థితి కనపడటం లేదు. వృద్ధాశ్రమాలే శరణ్యం అవుతున్నాయి. ముక్కు పచ్చలారని మూడేళ్ల వయసులోనే కుటుంబ సభ్యులకు దూరంగా చదువు పేరుతో హాస్టల్లో చేరిపించుటచే పిల్లలకు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మధ్య ఆత్మీయ అనురాగాలు దూరం అవడంతో పెద్ద అయిన తర్వాత కూడా తమ తల్లిదండ్రుల కోసం పరితపించే పరిస్థితి కనడటం లేదు. అంతా డబ్బు సంపాదించడం, ఆస్తులు కూడబెట్టడమే. దీని అంతటికీ కారణం సామాజికశాస్త్రాల్లో కనీస అవగాహన లేకపోవడం. ఒక దేశాధినేత సరిగా పాలించడం లేదు అంటే మనం సింపుల్‌గా హిట్లర్‌తో పోలుస్తాం. హిట్లర్ చరిత్ర అలా మారడానికి కారణం, ప్రపంచ యుద్ధాలకు కారణం, ఫలితాలు వంటివి పూర్తిగా అవగాహన చేసుకోవాలి అంటే చరిత్రచదవాలి. ఈఫిల్‌టవర్, తాజ్‌మహల్ వంటివి నిర్మాణాలు, ప్రపంచ భౌగోళిక స్వరూపాలు, వివిధ దేశాల స్వాతంత్ర్య సమరాలు, వాతావరణాలు, భాషలు, మతాలు, ఖగోళ విజ్ఞానం, పరిపాలన, మానవ హక్కులు, బాధ్యతలు, వివిధ అంతర్జాతీయ సంస్థలు, విధులు, విదేశాంగా విధానాలు, ఉగ్రవాదం, మతతత్వం, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాలు మానవ సంబంధాలు వంటివి తెలుసుకోవాలంటే సామాజిక శాస్త్రాలు అధ్యయనం చేయాలి. లేకపోతే భవిష్యత్తులో మహాత్మాగాంధీ, నెల్సన్ మండేలా, అబ్రహం లింకన్, అంబేద్కర్ వంటివారు ఎవరు అని అడిగే పరిస్థితి ఏర్పడుతుంది. కనీస కుటుంబ సామాజిక బాధ్యతలు నేర్పకపోవడంవల్లనే కరోనా సమయంలో సొంత కుటుంబ సభ్యులే అనేకమంది తమ సభ్యులను దూరంగా ఉంచడం జరిగింది. మానవ సంబంధాలను మట్టిలోకలిపారు. ప్రపంచాన్ని కుదిపివేసిన జాతి వివక్షత, నేటికీ మనదేశంలో కొనసాగుతున్న కుల, మత, లింగ, వివక్షత గూర్చి పూర్తి విషయాలు అవగాహన కోసం, శరణార్థులు, వలసలు వంటి అంశాలు అవగాహనకోసం సామాజికశాస్త్రాలు చదవాలి. మనదేశస్వాతంత్ర్య సమర పోరాటం, మనదేశంలో, మన రాష్ట్రాల్లో ప్రస్తుత పరిపాలన, ప్రభుత్వ విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, పౌరహక్కులు, ప్రజాస్వామ్యవిలువలు, ప్రజాపోరాటాలు, నిరసనలు విశ్లేషణ చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవడానికి అవకాశం ఉంటుంది. ●

# ప్రజావాక్కు



## సరళమైన భాషలోనే బిల్లులు రావాలి

బిల్లుల ముసాయిదాలనుసామాన్యులు అర్థంచేసుకునేలా సరళమైన భాషలో రూపొందించాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. ప్రస్తుతం కేంద్ర న్యాయమంత్రిత్వశాఖలోని ముసాయిదా బిల్లులన్నీ దేశంలోని మేధావులు, చట్టపరమైన చతురత, పరిజ్ఞానం ఉన్నవారే అర్థం చేసుకోగలరని పేర్కొంది. ఎంపిలకు కూడా పార్లమెంటుకు సమర్పించే బిల్లులను అర్థం చేసుకొని తద్వారా అర్థవంతమైన చర్చలో పాలు పంచుకోలేకపోతున్నప్పుడు ఒక సామాన్యులు అర్థంచేసుకోవడం చాలా కష్టం. అందువల్ల ప్రతిపాదిత లక్ష్యంగురించి సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా సరళమైన భాషలో బిల్లులను రూపొందించాలి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022, ఇండియన్ టెలికమ్యూనికేషన్ బిల్లు-2022వంటి బిల్లులను ప్రభుత్వంఇటీవల తీసుకొచ్చింది. వాటిని అర్థం చేసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. శాసన విభాగం కీలకమైన ఆదేశం ఏమిటంటే కీలకమైన ప్రభుత్వ పత్రాలనుపరిశీలించడం, వివిధ మంత్రిత్వశాఖల ముసాయిదా ఆర్డినెన్స్‌లు, బిల్లులను రూపొందించడంలో సహాయపడటం, తద్వారా అవి పార్లమెంటరీ, న్యాయపరమైన పరిశీలన సమయంలో మంచిగా ఉండగలవు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీ గురించి అందరికీ తెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

## ఆరోగ్యభారత్

ప్రభుత్వాలు ప్రజలకు కనీస వసతులుఅయిన నీరు, ఆహారం, రక్షణ కల్పించాల్సిన ప్రాథమిక హక్కు. భారత్‌లో పెరుగుతున్న జనాభాకి తగిన వైద్యసిబ్బంది, ఆరోగ్యంపై ఆరుశాతం వ్యయంకేటాయింపుతో అవయవదానంపై అవగాహనంతో అందరికీ ఆరోగ్యంసాధ్యం. యుఎన్ఒ 2030 సంవత్సరం నాటికిఅందరికీ ఆరోగ్యం అందించాలని కృషి చేస్తున్నది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభించింది.

-షేక్ మీరా, రాజమండ్రి

## పౌర స్పందనకు తిలోదకాలు!

నేటిస్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి, నిజాయితీ, న్యాయం, మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టని వారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్షసాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు, పాలొళ్ల వంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో, అబద్ధమేమిటో తెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## ర్యాగింగ్ వద్దు

ర్యాగింగ్ ఘటనలు పెరుగుతున్నాయి. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలు ఉన్నా వాటి అమలు సక్రమంగా జరగడం లేదు. ర్యాగింగ్ నిరోధక చట్టం సక్రమంగా అమలు చేసి దోషులను కఠినంగా శిక్షించాలి. అభంశుభం తెలియని విద్యార్థులు ఆత్మహత్య చేసుకోకుండా కాపాడి, వారికి బంగారు భవిష్యత్తు అందించాలని ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకన్ని విద్యాసంస్థల్లోనూ, విద్యార్థి సంఘాలతో కలుపుకొనిఅవగాహనసదస్సులు జరపాలి. అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘంఎన్నికలు నిర్వహించాలి. ర్యాగింగ్ వద్దని సీని యర్లు భావించాలి. జూనియర్లకు సలహాలివ్వాలి. సహాయం చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## అతిథిగృహాలను ఏర్పాటు చేయాలి


పాత మండల కేంద్రాలలో అతిథిగృహాలను ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను ప్రభుత్వంగుర్తించాలి. ప్రస్తుతం ఈ అతిథిగృహాలు అరకొరగానే ఉన్నాయి. అతిథిగృహాలను నిర్మించడం వల్ల మంత్రులు, జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు వారు ఈ గృహాలలో కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, ప్రజలను కలవడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ గృహాల ఏర్పాటుకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. కేవలం నిధులను విడుదల చేయడమేకాదు గృహాల నిర్మాణ పనులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

# ఆల్మట్టి-పెన్నా అనుసంధానమేమైంది?

వి.శంకరయ్య

గోదావరి కావేరి అనుసంధానం ప్రతిపాదన చేసిన సందర్భంలో తొలిదైన మహానది గోదావరి అనుసంధానం ముందుగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసినప్పుడు నిత్యక్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ దాహార్తి తీర్చే తొమ్మిది అనుసంధానాల్లో అయిదవదైన ఆల్మట్టి పెన్నా అనుసంధానం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడగడం లేదు? మహానది, గోదావరి అనుసంధానం పక్కన పెట్టినట్లు ఆల్మట్టి, పెన్నా అనుసంధానాన్ని అందరూ కలిసి అటకెక్కించారు. దక్షిణాదిలో నదుల అనుసంధానం గురించి చర్యలు సాగుతున్న ఈ దశలో ఆల్మట్టి, పెన్నా అనుసంధాన ప్రతిపాదన ఒకటి ఉందని దాన్ని గురించి డిమాండ్ చేయాలనే ఆలోచన సీమవాసుల్లో కూడా లేదు. పైగా రాష్ట్రంలోనే అంతర్గత నదుల అనుసంధానం జరిగితే గోదావరి మిగులు జలాలు దాదాపు 300 టియంసిలు మెట్టప్రాంతాలకు వాడుకొనే అవకాశం వదలిపెట్టి పోలవరంనుండి గోదావరి కావేరి అనుసంధానం చేయమనిరాష్ట్ర ప్రభుత్వం ఎలా కోరుతుంది? దేశంలో వివిధ నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త సంస్థను నెలకొల్పబోతోంది. కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న జాతీయ జల అభివృద్ధి సంస్థస్థానంలో నేషనల్ ఇంటర్ లింకింగ్ ఆఫ్‌రివర్స్ అథారిటీ అనే సంస్థను నెలకొల్పనున్నారు. నదుల అనుసంధానాలకు వివిధ రాష్ట్రాలు అంగీకరించితే పథకాల అంచనా వ్యయంలో 90 శాతం నిధులు కేంద్రం భరిస్తుందట సంబంధిత రాష్ట్రాలు 10శాతం మాత్రమే భరించాలి. మోడీ ప్రధాని పదవి చేపట్టినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేసేందుకు గోదావరి కావేరి అనుసంధానం తెరమీదకు తెచ్చారు. వివిధ దశల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుపడ్డారు కాబట్టి సరిపోయింది. లేకుంటే పరిస్థితి వేరుగా ఉండేది. జాతీయ జల అభివృద్ధి సంస్థ 1989లో ప్రతిపాదించిన పలు అనుసంధానాల్లో మహానది, కావేరి అనుసంధానం ఒకటి. 1989లో ప్రతిపాదించబడిన ఇందులో తొమ్మిది అనుసంధానాలున్నాయి. అప్పట్లో ఒడిశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయి. మొత్తం ప్రతిపాదన దస్త్రాలకే పరిమితమైనది. కేంద్రంలో బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఒడిశా ముఖ్యమంత్రి ఏమాత్రం అంగీకరించకపోవడంతో మహానది గోదావరి అనుసంధానంతోపాటు ఆల్మట్టి, పెన్నా అనుసంధానం పక్కన పెట్టిగోదావరి కావేరి అనుసంధానం అమలుకు మాత్రం అహర్నిశలు పట్టువదలని విక్రమార్కుడుగా కేంద్రం వ్యవహరిస్తోంది. వీటిలో అయిదవ అనుధానం కృష్ణ(ఆల్మట్టి)పెన్నా అనుసంధానం అమలుకు పూనుకుంటే కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు నీళ్ల అందుతాయి. తొలి రోజుల్లో మహానది గోదావరి అనుసంధానం జరిగిన తర్వాతనే గోదావరి కావేరి అనుసంధానం గురించి మాట్లాడమని మొండికేసిన తెలంగాణ ఇటీవల స్వరం మార్చింది. గోదావరి



నదిలో తమ వాటా 967టియంసిల నికర జలాలను మినహాయించి మిగిలిన నీరు వుంటే తీసుకోవచ్చని చెబుతూ ఆ మేరకు తాము గోదావరిపై పంపిన డిపిఆర్‌ల ఆమోదం షరతుగా పెట్టింది. ఇందుకు కేంద్ర జలశక్తిశాఖ సలహాదారు నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ తలూపినట్లు వార్తలు వచ్చాయి. గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నికర జలాల్లో ఎవరి వాటా ఎంతో రెండు తెలుగు రాష్ట్రాలు వేర్వేరు గణాంకాలు చెబుతున్నాయి. అసలు గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జలసంఘం చెబుతోంది. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టువదలడం లేదు. తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గోదావరిలో మిగులు జలాలు లేవంటూ పాటపడి అంతిమంగా పోలవరం నుండి కావేరి అనుసంధానం అమలు చేయమని ఇటీవల జరిగిన సమావేశంలో ప్రతిపాదించడమంటే రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాల ప్రజల గొంతుకోసేందుకు సిద్ధమైనట్లే. కర్ణాటకలో తమ ప్రభుత్వం ఉన్నందున ఆల్మట్టి, పెన్నా అనుసంధానం గురించి ప్రస్తావన కేంద్రం తీసుకురాకపోవడం లేదు. గోదావరి మిగులు జలాలను అంతర్గత నదుల అనుసంధానం ద్వారా మెట్టప్రాంతమైన రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తీసుకెళ్లేందుకు నిధులులేవు. కాబట్టి ఈ ప్రతిపాదన చేసినట్లుంది. దాదాపు 300 టియంసిలు అంతర్గతంగా వినియోగించుకొనే అవకాశం పక్కన పెట్టి కేవలం 80 టియంసిలు కేంద్రం వదలిపెట్టే భిక్షకు సిద్ధమైనదంటే ఏమని భావించాలి? నికర జలాలు ఉంటేనే కేంద్ర జలసంఘం నుండి ఆమోదం లభిస్తుంది. పోలవరం వద్ద నికర జలాలు లేవు. అందుకే ఛత్తీస్‌గఢ్ వాడుకోని 140 టియంసిలను చూపెట్టి ఆమోదం పొంది ఇచ్చంపల్లి నుండి వాటితోపాటు గోదావరి మిగులు జలాలు కూడా తరలించే యత్నాలను కేంద్రం ముమ్మరం చేస్తోంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తమ వాటా నీళ్ల ఇవ్వమని తెగేసి చెప్పింది. దేశంలో ఎచ్చటైనా నదుల అనుసంధానం జరగాలంటే ఆ నదీలోయప్రాంత అవసరాలు పూర్తిగా తీరాలి. పైగా తత్సంబంధిత రాష్ట్రాల అంతర్గత అవసరాలు తీరిన తర్వాతనే ఇతర నదీ లోయ ప్రాంతాలకు తరలించాలి. ఈ సహజ సూత్రం కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశంలో నదీజలాల వినియోగం రాజ్యాంగపరంగా రాష్ట్రాల పరిధిలోని అంశం. అయితే కేంద్రప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో తలదూర్చి అనుకూలంగా మలుచుకొనేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. దేశంలో పలు రాష్ట్రాలు కొత్తగా అవతరించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న అంతర్ రాష్ట్ర జలవివాదం మరెక్కడా లేదు. ఈ కాష్టం రగులుతూ ఉండాలనే కేంద్ర ప్రభుత్వం కోరుకొంటోంది. పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో రెండు తెలుగు రాష్ట్రాలు వ్యవహరించి ఉంటే కేంద్రం చేతికి జుట్టు ఇచ్చేవారు కాదు. వాస్తవంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు పరిష్కారం కాకపోవడానికి కెసిఆర్ సెంటిమెంట్ రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి నిధుల లేమితో అటు దక్షిణ తెలంగాణ ఇటు రాయలసీమ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ●

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముంబయిలో అక్రమ స్టుడియో నిర్మాణాలు కూల్చివేత



**ముంబయి, ఏప్రిల్ 7:** ముంబయి మహానగరంలోని మలద్‌ప్రాంతంలో డజన్లకొద్దీ అక్రమంగా నిర్మించిన చిత్రనిర్మాణ స్టుడియోలను బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు ఉపక్రమించారు. మహావికాస్ అగాధి ప్రభుత్వంలో వీటన్నింటినీ అక్రమంగా నిబంధనలు ఉల్లంఘించి నిర్మించారని బిజెపి నేత కిరిట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్‌జిటి ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా ఇపుడు బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఎంవిఎ ప్రభుత్వ హయాంలో వీటన్నింటినీ అక్రమపత్రాలను చూపించి బోగస్ డాక్యుమెంట్ల సాయంతోనే నిర్మించారని, మహారాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నిబంధనలు కూడా ఉల్లంఘించారని కిరిట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్జీటి పశ్చిమజోన్ బెంచ్ గురువారం ఈ నిర్మాణాలపై ఉన్న స్టే ఉత్తర్వులను రద్దుచేసింది. మధ్ ద్వీపప్రాంతంలో ఉన్న ఐదు స్టుడియోలను కూల్చివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. అయితే స్టుడియో ఆపరేటర్లు దాఖలుచేసిన పిటిషన్‌నను ఎన్జీటి బెంచ్ కొట్టివేసింది. బిఎంసి కమిషనర్ ఇక్బాల్ చాహల్‌కు ఈ అక్రమనిర్మాణాలన్ని తెలుసునని, ఇదొక పెద్ద కుంభకోణం అని అయినా కూడా చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానానికి వెళ్లి బిఎంసిని సైతం ప్రశ్నించామని, అక్రమ నిర్మాణాలను ఎలా అనుమతించారని కోరినా సమాధానం లేదని అంతేకాకుండా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటి ముఖ్యమంత్రులను ఈ కుంభకోణంపై దర్యాప్తుచేయాలనికూడా కోరినట్లు కిరిట్‌సోమయ్య తెలిపారు. ఈ ఐదు స్టుడియోలకు తాత్కాలిక అనుమతులు ఇచ్చారని, శాశ్వతప్రాతిపదికన నిర్మాణాలకు ఇవ్వలేదన్నారు. ఈప్రాంతంలో భారీ నిర్మాణాలు చేసారని, పెద్ద ఎత్తున సిమెంట్, స్టీల్ వినియోగించికాంక్రీటుతోనే నిర్మాణాలుచేసినట్లు ఆరోపించారు.

# ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదు

## యుపిలో కేంద్ర మంత్రి అమిత్ షా



**కౌశాంబి(యుపి), ఏప్రిల్ 7:** పార్లమెంటును సజావుగా సాగనీయకుండా నిరసనలు, నినాదాలతో స్తంభింపచేస్తున్న ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హతవేటు ఆనాడు యుపిఎ హయాంలో తెచ్చిన చట్టానికి అనుగుణంగానే ప్రభుత్వం చేసిందని కక్షతోను, కుట్రలతోకానీ చేయలేదన్నారు. కౌశాంబి మహోత్సవ్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగసభలో మోడీ మాట్లాడుతూ 2024లో కూడా దేశప్రజలు నరేంద్రమోడీని ఎన్నుకునేందుకు సిద్ధం అయ్యారని, ప్రతిపక్షాల ఆటలు ఇక సాగవని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి అవిరళ కృషిచేస్తున్న ప్రధానిమోడీ ప్రభుత్వానికే ప్రజలు మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ అనర్హతవేటు సాకుగా తీసుకుని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సభా కార్యకలాపాలు సాగనీయకుండా రాద్ధాంతం చేసాయని, దేశప్రజలు ఎన్నటికీ ప్రతిపక్షాలను క్షమించరని అమిత్‌షాపేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో లేదని, కులతత్వం, వంశపారంపర్య రాజకీయాలవల్లనే ప్రమాదం పొంచి ఉందని షా అన్నారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్‌ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాఠక్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్రచౌదరిలు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీని గతనెల 24వ తేదీ లోక్‌సభసభ్యునిగా అనర్హతవేటు వేసిన సంగతి తెలిసిందే. సూరత్‌కోర్టు ఆయనకు ఇక పరువునష్టంకేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించిన 24 గంటలకే ఆయనపై అనర్హత వేటు వేసారు. ఈ చర్యను కాంగ్రెస్‌పార్టీ కక్షపూరిత రాజకీయంగా అభివర్ణిస్తూ న్యాయపరంగాను, రాజకీయంగా కూడా పోరాడతామని హెచ్చరించింది. బిజెపి ఎమ్మెల్యేపూర్ణేష్‌మోడీ దాఖలు చేసినపిటిషన్ ఆధారంగా విచారించిన సూరత్‌కోర్టు రాహుల్‌కు రెండేళ్లజైలుశిక్ష విధించింది. ఈతీర్పుతో రాహుల్ ఎనిమిదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీచేసేం దుకు అర్హతనుసైత ంకోల్పో తారు. శిక్ష విధించిన న్యాయమూర్తి రాహు ల్‌కు 30 రోజులు అప్పీ లుకు అనుమతించి బెయిల్‌ను కూడా మంజూరుచేసింది. అయితే సెషన్స్‌కోర్టులో రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. విచారణ పూర్తయ్యేంతవరకూ ఈ ఉత్త ర్వులు అమలులో ఉంటాయని సెషన్స్‌కోర్టు ఆదేశాలు జారీచేసింది.

## బీహార్ రాజకీయాల్లో సంచలనం..

# ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టిన ప్రశాంత్ కిషోర్ పార్టీ



**పాట్నా, ఏప్రిల్ 7:** బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టింది. బీహార్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. గత యేడాది జన్ సూరజ్ పార్టీని స్థాపించిన ప్రశాంత్ కిషోర్, అక్టోబరు 2న ఆయన జన్ సూరాజ్ యాత్రకు శ్రీకారం చుట్టడం విదితమే. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జన్ సూరాజ్ పార్టీ అభ్యర్థి అఫాక్ అహ్మద్ విజయం సాధించారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో సాధించిన తొలి విజయం ఇదే కావడం విశేషం. ఈ విజయంతో బీహార్ శాసనమండలిలో ప్రశాంత్ కిషోర్ పార్టీకి ప్రాతినిధ్యం దక్కినట్లయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని ఐదు జిల్లా ఓటర్లు ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రశాంత్ కిషోర్ పాదయాత్ర చేపట్టినప్పటి నుంచే అఫాక్ అహ్మద్ ఆ పార్టీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో జన్ సూరాజ్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. తన యాత్ర సమయంలోనే ఉపాధ్యాయులతో రెండుసార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన ప్రశాంత్ కిషోర్, తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జెడియు, ఆర్జేడి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగట్ బంధన్ కూటమి అభ్యర్థి ఆనంద్ పుష్కర్‌పై 1500 ఓట్ల మెజార్టీతో అఫాక్ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి ధర్మేంద్ర కుమార్ కేవలం 455 ఓట్లతో ఐదో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో జన్ సురాజ్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం బీహార్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రశాంత్ కిషోర్ పార్టీ మరింత బలోపేతమై, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన మద్దతుదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ బిజెపికి బీ టీమ్‌గా బీహార్ సిఎం నితీశ్ కుమార్, జెడియు నేతలు పదేపదే ఆరోపణలు చేయగా,ప్రశాంత్ కిషోర్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చారు.

# కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** కాంగ్రెస్‌పార్టీలో ఉన్నతపదవులు పొంది, ముఖ్యమంత్రులుగా పనిచేసి తర్వాత బిజెపిలో చేరిన నాయకులు ఇటీవల కాలంలో పెరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తాజాగా భారతీయ జనతాపార్టీలో చేరిపోయారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. యుపిఎ హయాంలో కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రాష్ట్రవిభజన అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న కిరణ్‌కుమార్ గతనెల 12వ తేదిన కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. జైసమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటుచేసిన 2014 ఎన్నికల్లో కలిసిరాలేదు. తర్వాత మళ్లీ 2018లో కాంగ్రెస్‌పార్టీలోచేరారు. అలాగే గత ఏడాది సెప్టెంబరులో పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ బిజెపిలో చేరారు. ఆయన స్థాపించిన సొంతపార్టీ పంజాబ్‌లోక్‌కాంగ్రెస్‌ను బిజెపిలో విలీనంచేసారు. 2021 నవంబరులోనే కాంగ్రెస్‌పార్టీనుంచి వేరుపడిన కెప్టెన్ తన సొంతపార్టీని ఏర్పాటుచేసారు. అప్పటి పిసిసి అధ్యక్షుడు నవ్‌జ్యోత్‌సిద్ధుతో తలెత్తిన పార్టీ వివాదానేపథ్యంలో ఆయన పార్టీకి రాజీనామాచేసారు. అలాగే 2017లో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కర్ణాటక సీనియర్‌నేత ఎస్ఎం కృష్ణ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి న్యూఢిల్లీలో భారతీయ జనతాపార్టీలోచేరారు. కర్ణాటక సిఎంగా ఆయన 1999, 2004 మేనెలల్లోపనిచేసారు. మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2009మేనుంచి అక్టోబరు 2012 వరకూ ఆయన విదేశాంగమంత్రిగా యుపిఎ హయాంలోపనిచేసారు. అదేవిధంగా గోవా మాజీ ముఖ్యమంత్రి దిగంబర్‌కామత్ కూడా గత ఏడాది సెప్టెంబరులో రెండోసారి బిజెపిలో చేరారు. అంతకుముందు 1994లో కాంగ్రెస్‌ను వీడి ఒకసారి బిజెపిలోచేరారు. మళ్లీ ఆయన కాంగ్రెస్‌లోకి 2005లో చేరారు. మనోహార్‌పారికర్‌ప్రభుత్వాన్ని కూలదోయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కామత్ గోవాకు 2007నుంచి 2012వరకూ ముఖ్యమంత్రిగాపనిచేసారు. అలాగే ఉత్తరాఖండ్ మాజీ సిఎం విజయ్‌బహుగుణ 2016మేనెలలో బిజెపిలో చేరారు. 2014 జనవరిలోనే విజయ్‌బహుగుణ కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. 2012 మార్చినుంచి జనవరి 2014వరకూ ఆయన ఉత్తరాఖండ్‌ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఇక 2017 జనవరిలో నారాయణ్‌దత్ తివారి కూడా రాజీనామాచేసి ఆయన కుమారుడు రోహిత్‌శేఖర్‌లతోకలిసి బిజెపిలోచేరారు. ఆయన సుదీర్ఘకాలంపాటు యుపి ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఎన్‌డి తివారి ఉత్తరాఖండ్‌కు మూడో ముఖ్యమంత్రిగా కొనసాగారు. 2002నుంచి 2007వరకూ ఒకసారి, ఉత్తరప్రదేశ్‌కు 1976నుంచి 1989 వరకూ మూడుసార్లు ఆయన సిఎంగా పనిచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2007నుంచి 2009వరకూ గవర్నర్‌గాకూడాపనిచేసారు. అలాగే 2016 డిసెంబరులో ఈశాన్యరాష్ట్రంగం అరుణాచల్‌ప్రదేశ్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం పెమా ఖండు బిజెపిలో తన 32 మంది ఎమ్మెల్యేలతోకలిసి చేరారు. 2016నుంచి పెమాఖండు ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆనాడు కాంగ్రెస్‌పార్టీ అధీనంలో ఉన్న ఖండు మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరితోనూ కలిసి పిపిఎను 2016 సెప్టెంబరులో బిజెపిలో విలీనంచేసారు. ఖండూను ముఖ్యమంత్రిగానే కొనసాగించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6049, మృతులు 13 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,45,104

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6049 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,45,104 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,85,858 మంది కోలుకోగా 28,303 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,47,673కి చేరగా, 79,95,232 మంది వరకు కోలుకున్నారు. 1,48,454మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,44,402కి చేరింది. అందులో 67,63,336మంది కోలుకున్నారు. 71,644మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,984కి చేరింది. అందులో 40,37,138 మంది కోలుకున్నారు. 40,330మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,98,017కి చేరింది. అందులో 35,58,601 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 50 శాతం పూర్తయిన రామాలయ నిర్మాణం

## ఈ యేడాది చివరికల్లా అయోధ్య ఆలయం రెడీ!



**అయోధ్య, ఏప్రిల్ 7:** ఉత్తర్యప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామ మందిర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయి. నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. 2023 చివరికల్లా రామమందిర నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. గర్భగుడిలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత 2024 జనవరిలో మకర సంక్రాంతి తర్వాత అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతించనున్నట్లు ఇప్పటికే ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ ఆలయంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించే రామ్‌లల్లా విగ్రహం 51 అంగుళాలు ఉంటుంది. వాస్తును పరిగణనలోకి తీసుకొని రామ మందిరం పరిసరాల విస్తీర్ణాన్ని 67 ఎకరాల నుంచి 110 ఎకరాలకు పెంచినట్లు ఆలయ ట్రస్ట్ల వర్గాలు తెలిపాయి. రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. గోడల నిర్మాణంలో స్టీల్‌కు బదులు రాగిని వినియోగించనున్నారు. తుప్పు పట్టకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతీయ సంస్కృతిని తెలియజేసే చిత్రాలతో కూడిన కుడ్యాలను రామమందిరంలో నిర్మిస్తున్నారు. అందుకోసం ఢిల్లీలోని ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్‌తోపాటు మత పెద్దలు, కళా నిపుణుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయంతోపాటు మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్స్ పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని తెలి

# ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా రహస్య ప్లాన్ లీక్!




**మాస్కో, ఏప్రిల్ 7:** వేసవిలో రష్యాను ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఎటువంటి సాయం చేయాలో క్షుణ్ణంగా సిద్ధం చేసిన ప్రణాళిక లీకైంది. ఇది ఇంటర్నెట్‌లో దర్శనమిస్తోంది. ఈ భద్రతా వైఫల్యాన్ని తాము పరిశీలిస్తున్నామని పెంటగాన్ వెల్లడించింది. మాకు ఆ సోషల్ మీడియా పోస్టుల విషయం తెలుసు. ఈ విషయాన్ని మా శాఖ విశ్లేషిస్తోంది అని పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనా సింగ్ వివరణ ఇచ్చారు. అమెరికా-నాటో వ్యూహ పత్రం ట్విట్టర్, టెలిగ్రామ్‌ల్లో దర్శనమిస్తోంది. దీనిలో ఛార్టులు, ఆయుధ డెలివరీల వివరాలు, బెటాలియన్ బలాలు, ఇతర సున్నితమైన సమాచారం ఉంది. ఈ పత్రం కనీసం 5 వారాల కిందటిదిగా తెలుస్తోంది. దీనిలో ఏప్రిల్ 1 తేదీ వరకు ప్లానింగ్ క్షుణ్ణంగా ఉంది. 12 ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వివరాలు కూడా ఉన్నాయి. వీటిల్లో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా-నాటో శిక్షణ ఇచ్చాయి. ఉక్రెయిన్‌కు 250 ట్యాంకులు, 350 మోటరైజ్డ్ బ్రిగేడ్లు అవసరమని గుర్తించారు. లీకైన పత్రాల్లో ఒక టాప్ సీక్రెట్ డాక్యుమెంట్ కూడా ఉంది. ఇది రష్యా అనుకూల ప్రభుత్వ ఛానల్స్‌లో తిరుగుతోంది. దీంతో పాటు ఉక్రెయిన్ ఆధీనంలోని ప్రాంతాల్లో మందుగుండు ఖర్చును కూడా ఈ పత్రాల్లో వెల్లడించారు. వీటిల్లో హిమార్స్ రాకెట్ వ్యవస్థల ఖర్చు కూడా ఉంది. ఈ పత్రాలను కొందరు పశ్చిమ దేశాల నిపుణులు కొట్టిపారేస్తున్నారు. వీటిల్లో ఉక్రెయిన్ బలగాల నష్టాలను ఎక్కువగా, రష్యా బలగాల నష్టాలను తక్కువగా చూపుతున్నారని పేర్కొన్నారు.

# కోకోదీవుల్లోచైనా సాయంతో మైన్మార్ స్పైపోస్టు'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మైన్మార్ భారత్ సరిహద్దుల్లోని బంగాళా ఖాతంలోని ఒక చిన్న ద్వీపంలో చైనా మద్దతుతో మైన్మార్ నిఘా పోస్టుఏర్పాటుచేయడంపై భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. మైన్మార్ దేశ ప్రతినిధులకు భారత్ ఈ శాటిలైట్ చిత్రాలను కూడా పంపించి తమ అభ్యంతరాలను వ్యక్తంచేసారు. హిందూమహాసముద్రంలో కోకో ద్వీపాల్లో ఈ పోస్టు నిర్మాణానికి చైనా సహకారం అందిస్తోందని ఆదేశప్రనతినిధులు చెప్పారు. అంతేకాకుండా అక్కడే ఒక ఎయిర్‌స్ట్రిప్‌నుకూడా నిర్మాణంచేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. మైన్మార్ మిలిటరీ ప్రభుత్వం చైనా ప్రమేయం లేదని, భారత్ ఆందోళన చెందాల్సి న పనిలేదని కొట్టివేసింది. అయితే ఈ శాటిలైట్ నిఘా వ్యవస్థ నిర్మాణంపూర్తయితే చైనా మొత్తం నావికా స్థావరాలను పర్యవేక్షించుకునేందుకు వీలువుతంది. అంతేకాకుండా పరీక్షలప్రాంతాలనుంచి ప్రయోగించే క్షిపణులను కూడా కనిపెట్టే సౌలభ్యం ఏర్పడుతుందని తూర్పుకోస్తా తీరప్రాంతానికి ముప్పు ఎక్కువ ఉంటుందని భారత్ హెచ్చరించింది. మైన్మార్ ప్రభుత్వ పాలనా మండలి ప్రతినిధి మేజర్‌జనరల్ జామన్తిఉన్ మాట్లాడుతూ చైనా ఈ కోకోద్వీపాల్లో నిఘాపోస్టు నిర్మిస్తుందన్నది అబద్ధమని అన్నారు. ఈ అంశం అటుభారత్; మైన్మార్ లేదా చైనా అదికారులముందుకూడా ప్రస్తావనకు రాలేదన్నారు. విదేశీ దళాలకు మైన్మార్ ఎప్పటికీ అవకాశం ఇవ్వబోదని అన్నారు. మైన్మార్, భారత్ దేశాలు అనేక స్థాయిల్లో ఇప్పటికే చర్చలుజరిపాయన్నారు. మైన్మార్ సెక్యూరిటీ దళాలు ఇప్పటికే అక్క మొహరించి ఉన్నాయని, మైన్మార్‌కోసం మాత్రమే వారు రక్షణ చర్యలుచేపట్టారన్నారు. భారత విదేశాంగప్రతినిధి అరిందమ్‌బాగ్చి మాట్లాడుతూ ఈ ద్వీపంలో చైనా శాటిలైట్‌పోస్టు నిర్మాణంపై భారత్ తగిన చర్యలుచేపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరంతరాయంగా పరిస్థితులను సమీక్షిస్తోందని ఆయన అన్నారు. మైన్మార్‌లోని చైనా రాయబారి చెన్‌హాయ్ వీటిపై స్పందించలేదు. చైనా విదేశాంగకూడా ఇందుకు సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. భారత్‌చైనాలమద్య మిలిటరీ ఉద్రిక్తతలు 2020నుంచి పెరిగిన సంగతి తెలిసిందే. హిమాలయ సరిహద్దుల్లో రెండుదేశాల మిలిటరీ దలాలమధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా పలు చైనా లోన్‌యాప్‌లనుకూడా భారత్ రద్దుచేసింది. విదేశీ ఇన్వెస్టర్లు యాప్‌లరూపంలో భారత్ పెట్టుబడిదారులను దోచుకుంటున్నట్లు తెలిపారు. 1990నుంచే మైన్మార్ చైనా నిఘా వ్యవస్థలను ఆర్చిపెలాగో తీరం వద్ద ఆమోదించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచే భారత్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తోంది. లండన్ కేంద్రంగాపనిచేస్తున్న రీసెర్చి గ్రూప్ ఛాతమ్‌హౌస్ ఇందుకు సంబంధించి మైన్మార్ కోకో ద్వీపాలను మిలిటరీకరణచేస్తోందని, నదీజలాల ఉపరితలాలపై నిఘా వ్యవస్థను కొనసాగించేందుకు ఇక్కడ మిలిటరీని మొహరింపచేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఆ ద్వీపాల్లో చైనా దేశస్థులు ఎవ్వరూ శాశ్వత నివాసంతో లేరన్నారు. 2021నుంచి మైన్మార్ మిలిటరీ జనరల్స్ చైనాపై ఎక్కువ ఆధారపడుతున్నారని, అమెరికా,యూరోప్ దేశాలు ఆంక్షలు విధించిననేపత్యంలో ఇపుడు మైన్మార్ చైనాకు చేరువ అవుతోందని చెపుతున్నారు. మైన్మార్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలుస్తోంది. ఓడరేవులు, ఇంధనపైపులైన్లలో ఎక్కువ పెట్టుబడులుపెట్టింది. ఆగ్నేయాసియా దేశంనుంచి మలక్కాసంధిని బైపాస్‌చేసుకుని వెళ్లేవిధంగా ప్రాజెక్టులుచేపడుతోంది. కోకో ద్వీపాలకు 60 కిలోమీటర్ల లోపే భారత్‌కు అండమాన్‌న ఇకోబార్ దీవుల్లో మిలిటరీ కేంద్రం ఉంది. ఏది ఏమైనా కోకోదీవుల్లో చైనాసాయంతో స్పైపోస్టు ఏర్పాటు భారత్‌కు ఎప్పటికీ ముప్పుగానే పరిణమిస్తుందని భారత్ విదేశాంగశాఖ ఆదేశ మిలిటరీప్రభుత్వానికి స్పష్టంచేసింది.

# సుధామూర్తిని విష్ చేసిన యుకె ప్రధాని సునాక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** రచయిత్రి, విద్యావేత్త, వితరణశీలిగా దేశప్రజలకు సుపరిచితులైన సుధామూర్తి రెండు రోజుల క్రితం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నుంచి పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఆమె ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులైన నారాయణ మూర్తి సతీమణి. ఆమె సాధించిన ఈ ఘనతపై బ్రిటన్ ప్రధాని, అల్లుడు రిషి సునాక్ స్పందించారు. సుధామూర్తి కుమార్తె అక్షతామూర్తి తన తల్లి సుధామూర్తికి దక్కిన గౌరవంపై గర్వపడ్డారు. ఈ మేరకు ఇన్‌స్ట్రాగ్రాంలో పోస్టు పెట్టారు. రాష్ట్రపతి నుంచి మా అమ్మ పద్మభూషణ్‌ను అందుకుంటున్న క్షణాలను చూసి ఎంతో గర్వపడ్డాను. సమాజం కోసం ఆమె సేవకు ఈ పురస్కారాన్ని పొందారు. ఆమె జీవితం నాకొక ఉదాహరణ. గుర్తింపు కోసం ఆమె ఎప్పుడూ ఎదురుచూడదు. కానీ ఇప్పుడు ఆమె పొందిన గుర్తింపు గొప్ప అనుభూతినిచ్చింది అంటూ అక్షత చేసినపోస్టుపై రిషి సునాక్ స్పందించారు. గర్వించదగ్గ రోజు అంటూ వ్యాఖ్యను జోడించారు. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన సుధామూర్తి పలు అనాథాశ్రమాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు.

# 'మోడీ మాటలకు గుండె తరుక్కుపోతోంది!'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆమ్ ఆద్మీ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇదే విషయంపై శుక్రవారం తీహార్ జైల్లో ఉన్న ఆప్ అగ్రనేత మనీశ్ సిసోడియా రాసిన లేఖను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. ఈ కాలంలో యువత కొత్తగా ఏదైనా సాధించాలనే ఉత్సాహంతో ఉన్నారు. ఈ ప్రపంచవాన్ని జయించాలనే కసితో దూసుకెళ్తున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతాలు చేయాలనుకుంటున్నారు. మెరుగైన విద్యార్హతలు లేని ప్రధానికి వారి ఆకాంక్షలు నెరవేర్చే సామర్థ్యం ఉందా? ప్రపంచం కృత్రిమ మేధ గురించి మాట్లాడుతోంది. సైన్స్ గురించి ఒక్కో సారి మోడీ చెప్పే మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతోంది. ఆయనకు తగిన విద్యార్హత లేదని ప్రపంచానికి తెలుసు. ఇటీవలకాంలో ఆరు వేల పాఠశాలలను మూసివేశారు. దీన్ని బట్టే తెలు స్తుంది. ప్రభుత్వానికి విద్య ముఖ్యం కాదని విద్య అందించకపోతే, దేశం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు.

# 68.46 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.36 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** భారత్‌లోనే కాకుండాప్రపంచదేశాల్లోసైతం కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.36 లక్షలమంది చనిపోయారు. మరో 39,731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.75 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6426 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6998 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా 27.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లకుపైగా కేసులురాగా వారిలో 15.41 లక్షల మరణాలు సంభవించాయి. మరో 15.512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లవరకూ ఉంటే మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,995 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,280 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది.

# సహజవాయువు ధర నియంత్రణకు కేంద్రం నిర్ణయం

## 10 శాతం తగ్గనున్న సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** సహజవాయువు ధరకు పరిమితి విధించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సంపీడన సహజవాయువు(సిఎన్‌జి)తోపాటు గొట్టపు మార్గాల ద్వారా సరఫరా చేసే గ్యాస్(పిఎన్‌జి) ధరను 10 శాతం తగ్గించేందుకు కేబినెట్ నిర్ణయం వీలు కల్పిస్తుంది. విదేశాల్లోని సహజవాయువు ధర ఆధారంగా కాకుండా, దిగుమతి చేసుకునే ముడి చమురు ధరను బట్టి ఇకపై వీటి ధరలు నిర్ణయించనున్నట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. యేడాది కాలంలోనే సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు 80 శాతంమేర పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధరలపై పరిమితి రెండేళ్లపాటు అమలులో ఉంటుంది. ప్రైవేట్‌రంగ భాగస్వామ్యాన్ని పెంచేరీతిలో రూపొందించిన భారత అంతరిక్ష విధానం 2023కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆధునిక అంతరిక్ష సాంకేతికతలపై ఇస్రో దృష్టి సారించేందుకు ఇది వీలు కల్పిస్తుందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అంతరిక్ష ఆర్థిక రంగంలో మనదేశ వాటా ప్రస్తుతం 2 శాతం కంటె తక్కువగా ఉండగా, ఇకపై 10 శాతానికి పెరిగేందుకు నూతన విధానం తోడ్పడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. మహారాష్ట్రలోని హింగోలీలో రూ.2600 కోట్లతో లేజర్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటర్నీని ఏర్పాటు చేయడానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేలా కనిపించేందుకు శస్త్ర చికిత్స చేయించుకున్న అమృత్‌పాల్‌సింగ్

**నిఘా వర్గాల దర్యాప్తులో వెల్లడి**

**చండీగఢ్, ఏప్రిల్ 7:** వారిస్ పంజాబ్ డ్లె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ తనను ఒకప్పటి ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేగా ఫోకస్ చేసుకునేందుకు యత్నించాడని అతని సన్నిహితులు చెబుతున్నారు. అందుకు అనుగుణంగా తన రూపురేఖల్ని మార్చుకున్నాడని వారు పేర్కొన్నారు. 2022లో భారత్‌కు తిరిగి రావడానికి ముందు జార్జియాలో తన కంటికి ఆపరేషన్ కూడా చేయించుకున్నాడని తెలిపారు. ఇక్కడికి రావడానికి ముందు జార్జియాలోనే రెండేళ్లు ఉన్నాడని వారు తెలిపారు. జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఎ) కింద అరెస్టయి, ప్రస్తుతం అస్సాంలోని డిబ్రూగఢ్ జైలులో ఉన్న అమృత్‌పాల్ అనుచరుల నుంచి నిఘావర్గాలు ఈ వివరాల్ని రాబట్టాయి. తనను బింద్రన్‌వాలే 2గా భావించి ఖలిస్థాన్ వేర్పాటువాదులంతా తన నాయకత్వం కిందికి రావాలని అమృత్‌పాల్ ఓ ప్రణాళికతోనే కార్యక్రమాలు ప్రారంభించాడని అర్థమవుతోంది. 1980లలో పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్లిన నేతగా బింద్రన్‌వాలేకు పేరుంది. ఓ దశలో ఖలిస్థాన్ ఉగ్రచర్యలకు పంజాబ్‌లోని సామాన్య ప్రజలు వణికిపోయిన పరిస్థితి. దాంతో, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆపరేషన్ బ్లూస్టార్ పేరుతో భారీ సైనిక ఆపరేషన్ చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆశ్రయం పొందిన బింద్రన్‌వాలేసహా అతని అనుచరులు పలువురిని ఆ ఆపరేషన్‌లో సైన్యం హతమార్చింది. 1984, జూన్ 6న బింద్రన్‌వాలే హతమయ్యాడు. ఆ తర్వాత ఖలిస్థాన్ ఉద్యమం క్రమక్రమంగా సద్దుమణిగింది. ఇప్పుడు మరోసారి ఆనాటి పరిస్థితుల్ని పునరావృతం చేయాలన్న ప్రణాళికలతో అమృత్‌పాల్ ఉన్నట్లు నిఘా వర్గాలు రాబట్టిన సమాచారాన్ని బట్టి అర్థమవుతోంది.



2022 సెప్టెంబర్ 29న మోగా జిల్లాలోని రోడే గ్రామంలో(బింద్రన్‌వాలే స్వగ్రామం) జరిగిన ఓ కార్యక్రమంలో అమృత్‌పాల్‌ను వారిస్ పంజాబ్ డ్లె చీఫ్‌గా ఎన్నుకున్నారు. అనంతరం అతడు ఆనందపూర్ సాహిబ్‌లో జరిగిన అమృత్‌సెర్మనీలో బింద్రన్‌వాలేగా దుస్తులు ధరించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు మార్చి 18న పంజాబ్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఆరోజు నుంచి రకరకాల వేషాలు మారుస్తూ, ఓ పట్టణం నుంచి మరో పట్టణానికి మారుతూ పోలీసులు కళ్లుగప్పి తిరుగుతున్నాడు.

# ఎస్టీలకు ద్రోహం చేసిన వైఎస్సార్సీకి వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం


సంఘీభావం తెలుపుతున్న ఆదివాసీ నేతలు

**విజయవాడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ఎస్టీ లకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆదివాసీ మేథావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల వంశీకృష్ణ హెచ్చరించారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఆదివాసీ మేథావుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని బోయవాల్మీకి, బెంతు, ఒరియా కులాలను ఆదివాసీల్లో చేరుస్తూ వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో 2023 మార్చి 24న ఆమోదించిన తీర్మానం ఆదివాసీలకు తీరని అన్యాయం చేయడమేనని ఆరోపించారు. 27.39 లక్షల జనాభా కలిగిన ప్రస్తుత ఎస్టీ జాబితాలోకి అదనంగా 23 లక్షల జనాభా కలిగిన బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను చేర్చడం ద్వారా తమకు అందాల్సిన న్యాయమైన రిజర్వేషన్లు తగ్గిపోతాయని వాపోయారు. అసెంబ్లీలో తీర్మానం చేసేటప్పుడు నోరు మెదపని ఆదివాసీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఈ తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకుంటే తాము సీఎం జగన్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ మేథావుల సంఘ నేతలు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో 41 వేల కోట్ల మద్యం దోపిడీ - మాజీ మంత్రి నెట్టెం రఘురామ్


విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి నాయకులు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మున్నెన్నడూ లేనివిధంగా దోపిడీకి గురవుతుందని, గడచిన నాలుగేండ్ల కాలంలో జగన్మోహనరెడ్డి మద్యం విషయంలో రూ.41 వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ఆరోపించారు. జగన్మోహనరెడ్డి అబద్దాలు ప్రచారంచేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని, కక్షసాధింపు ధోరణితో పరిపాలన కొనసాగిస్తూందని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఆయన మాట్లాడుతూ మద్యం విక్రయాల్లో రమారు.28 వేల కోట్ల కమీషన్ కొట్టేశారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో డిస్టలరీల నుండి కొనుగోలు చేసే క్వార్టర్ బాటిల్‌కు రూ.7.30లు చెల్లించగా నేడు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం రూ.33లకు కొంటూ రూ.13,500ల కోట్ల కమీషన్ కొట్టేసిందన్నారు. ఎన్నికల ముందు మద్య నిషేదం మూడు దఫాల్లో అమలవుతుందని చేసిన వాగ్దాం ఏమైందని ప్రశ్నించారు. బ్యాంకులకు మందుబాబులను 15సంవత్సరాలకు కుదవ పెట్టిన చరిత్ర మీదని విమర్శించారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి మందుబాబుల సంపాదన లాక్కుంటున్నారని నిందించారు. దేశం మొత్తంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ ఉండటం శోచనీయమన్నారు. యువత ఎక్కువగా గంజాయికి అలవాటు పడుతున్నారని, నిరుద్యోగం పెరిగిపోవటం వలన ఉద్యోగ కల్పనలు లేకపోవటం వలన అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రం అధోగతిపాలు కాకముందే ఈదుర్మార్గాన్ని నివారించుకోవాల్సి వుందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక వ్యవస్థలు దెబ్బతిన్నాయని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి పౌరుడు చైతన్యవంతుడు కావాలని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని, చాలామంది సొంతపార్టీ ఎంఎల్ఏలు జగన్మోహనరెడ్డి వైఖరిని నిరసిస్తున్నారని త్వరలోనే చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణం కావటం అనివార్యమని అభిప్రాయపడ్డారు. కాగా సమావేశంలో పార్టీ నాయకులు కలారి వెంకటసత్యనారాయణ ప్రసాదు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి షేక్ సయ్యద్ అన్సర్, సంకా వెంకటప్పారావు, గింజుపల్లి రమేష్, ఇనుపనూరి రాజు, గద్దె రాజ్యలక్ష్మి, యనాల గోపీచంద్, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

## చర్చిలలో ఉపవాస ప్రార్థనలు - క్రైస్తవులతోపాటు సిలువ మోసిన ఎస్వీ మోహన్ రెడ్డి - స్టాంటన్‌పురం చర్చి ప్రార్థనలో పాల్గొన్న టిజి భరత్ ప్రేమగిరి చర్చి ప్రార్థనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**కర్నూలు, ఏప్రిల్ 7, ప్రభాత వార్త :** కర్నూలు జిల్లాలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా మొత్తం మీద క్రైస్తవ సోదరులు ఉపవాసాలతో క్రీస్తును ఆరాధించారు. చర్చిలలో క్రీస్తు పాపపరిహారార్థం బలి అయ్యారంటూ ప్రవచనాలు వినిపించారు. బైబిల్‌లో చెప్పిన ప్రకారం ఏసు క్రీస్తు ప్రభువు ఇచ్చిన సందేశాన్ని క్రైస్తవులు తప్పక పాటించి ఇతరులకు మార్గదర్శకంగా జీవించాలని పాస్టర్లు బోధించారు. ముఖ్యంగా ఇతరులను ప్రేమించడంలో క్రైస్తవులు ముందుండాలని వారు సూచించారు. 40 రోజుల ఉపవాసాల తర్వాత గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని జరుపుకుంటారని, ఈ పండుగను పూర్తి ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారని ఎలాంటి ఆర్భాటాలు ఆడంబరాలు లేకుండా దేవుని స్తుతించాలని చర్చి పాస్టర్లు వివరించారు. కర్నూలు నగరంలో భక్తిశ్రద్ధలతో శుభశుక్రవార ప్రార్థనలు నిర్వహించారు. రాయలసీమలోనే అతిపెద్ద శిలువయాత్రను నగరంలోని చిల్డ్రన్స్ పార్కు వద్ద ఉన్న సెయింట్ థెరిసా చర్చి నుంచి నగర శివార్లలోని ప్రేమగిరి వరకు కొనసాగించి అక్కడ క్రీస్తు శ్రమలను గుర్తు తెచ్చుకున్నారు. కర్నూలు మేత్రాసన పాలనాధికారి మోన్సిగ్నోర్ ఫాదర్ అంతోనప్ప చౌరప్ప గారి ఆధ్వర్యంలో, ఫాదర్లు కార్ల్ అంతోనిరాజు, లూర్దుమాత కథిడ్రల్ చర్చి ఫాదర్ సిద్దిపోగుల దేవదాసు నిర్వహణలో ఈ శిలువయాత్ర కొనసాగింది. సెయింట్ థెరిసాస్ కో కథిడ్రల్ నుంచి రాజ్ విహార్, సి.క్యాంప్ సెంటర్, నంద్యాల చెక్ పోస్ట్, వెంకాయపల్లి మీదుగా ప్రేమగిరి వరకు సాగిన ఈ శిలువయాత్రలో అశేష జనవాహిని పాల్గొన్నారు. శిలువను మోస్తూ సాగిన ఈ యాత్రలో విశ్వాసులు పాదరక్షలు లేకుండా కొందరు, ఉపవాసం ఉండి కొందరు, పాదయాత్రగా కొందరు, నడవలేని వాళ్లు వివిధ వాహనాలలో ప్రేమగిరి కొండకు చేరుకున్నారు. అనంతరం ముఖ్యమైన 14 స్థలాలలో క్రీస్తు సిలువ శ్రమలను ధ్యానించారు. అనంతరం ప్రేమగిరి కొండపై గల చర్చిలో ఫాదర్ అంతోనప్ప చౌరప్పగారు శుభశుక్రవార సందేశమందించారు. అనంతరం శిలువముద్దు కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు వివిధ చర్చిలలో శిలువారాధన, శిలువ ముద్దు కార్యక్రమాలను నిర్వహించారు. క్రీస్తు సూక్తులు అణుసరణీయం - యస్వీ మోహన్ రెడ్డి కర్నూలు మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకుడు ఎస్వీ మోహన్ రెడ్డి నగరంలో చిల్డ్రన్స్ పార్క్ దగ్గర నుంచి ప్రారంభమైన ర్యాలీలో పాల్గొని సిలువను మోసి యేసు క్రీస్తు సూక్తులు సర్వ మానవాళికి అనుసరణీయమన్నారు. శాంతి, సమాధానము ఇతరులను ప్రేమించడం ఇలాంటి ఎన్నో విలువైన విషయాలను ఏసుక్రీస్తు బోధించాలని ఆయన బోధనలు క్రైస్తవులను ప్రత్యేకంగా మార్చుచున్నాయని వివరించారు. క్రైస్తవ సోదరులకు



సంబంధించి ప్రతి విషయంలోనూ తాను అండగా ఉండి సహాయం అందిస్తానని ఎస్వీ మోహన్ రెడ్డి వివరించారు.

**బెత్లెహేము తీసుకెళ్లేందుకు కృషి చేస్తా... టిజి భరత్**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర ప్రదేశం అయినా బెత్లెహేము వెళ్లేందుకు ఆసక్తి కలిగిన పాస్టర్లను, పేద ప్రజలను అక్కడికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీజీ భరత్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయన నగరంలోని పలు చర్చిలను సందర్శించారు. చర్చిలలో ప్రార్థనలు చేశారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఏ మతమైనా ఎదుటి వారికి మంచి చేయాలనే చెబుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఏసుక్రీస్తు పుట్టిన బెత్లెహేము వెళ్లాలని ఆశగా ఉంటుందని.. అయితే అది అంత ఈజీ కాదు అన్నారు. అందుకే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే తాను చొరవ తీసుకొని బెత్లెహేము తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

# వైఎస్సార్సీ నాయకుడు దారుణ హత్య - సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే, డీఎస్పీ, సీఐ, ఎస్సై

**కమలాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కమలాపురం పట్టణం గిడ్డంగివీధికి చెందిన కరంగుడి శంకర్‌రెడ్డి(47) దారుణ హత్యకు గురయ్యాడు. సీఐ సత్యబాబు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన శంకర్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నాం ఒంటి గంట సమయంలో తన పొలం వద్ద పంటకు నీరు పారగట్టే సమయంలో ముద్దాయిగా అనుమానిస్తున్న రామసుబ్బారెడ్డి, అతని అనుచరులు వచ్చి రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. మృతుని పెద్దకుమారుడు ఇటీవల రామసుబ్బారెడ్డి సోదరుని కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్న నేపథ్యంలో ఈ వ్యవహారం నచ్చక వారే ఈ పని చేశారని మృతుని రెండో కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న ఎస్సై చిన్న పెద్దయ్య తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్య జరిగిన తీరును కుటఉంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారు తెలిపిన సమాచారం మేరకు రామసుబ్బారెడ్డి అతని అనుచరులు హత్య చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కాగా మృతుడు నగర పంచాయతీ 20వ వార్డు ఇన్‌ఛార్జి. శ్రీకంచి వరదరాజస్వామి ఆలయ ఛైర్మన్‌గా సేవలు అందిస్తున్నారు. మృతునికి ఇద్దరు భార్యలు లక్ష్మీదేవి, గౌరీ, ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కాగా శంకర్‌రెడ్డి హత్య జరిగిన ప్రాంతంలో కుటుంబ రోదనలు మిన్నంటాయి.



# సిసి కెమెరాకు చిక్కిన చిరుత

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన డిప్యూటీ రేంజ్ అధికారి

**సిద్దవటం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** సిద్దవటం అటవీశాఖ పరిధిలోని లంకమల అడవి ప్రాంతంలోకి ఎవరూ ఒంటరిగా వెళ్లవద్దని చిరుతలు సంచరిస్తూ ఉన్నాయని సీసీ కెమెరాల కంట పడ్డాయని కావునా కడప-బద్వేలు రహదారిలో ద్విచక్ర వాహనదారులు ఒంటరిగా వెళ్లవద్దని ప్రజలు, ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ విలేకరులకు తెలిపారు. సిద్దవటం లంకమల అడవుల్లోకి ఒంటరిగా కట్టెలు కొట్టుకునేందుకు జీవాలు మేపుకునేందుకు వెళ్లరాదని సూచించారు. బద్వేలు రహదారిలో మాకు చెక్‌పోస్టు రెండు ఉన్నాయని మీకు ఏమైనా రోడ్డు పక్కన చిరుతలు కనబడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. డిప్యూటటీ రేంజ్ అధికారి ఓబులేసు మాట్లాడుతూ వాహనదారులు మీ వేగాన్ని తగ్గించుకొని వెళ్లాని కొంత మంది వాహనదారులు ఇచ్చిన సమాచారం మేరకు చిరుతలు సంచరిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి అడవుల్లో ఒంటరిగా వెళ్లవద్దని ముఖ్యంగా సిద్దవటం లంకమల అడవుల్లో ప్రత్యేక టీంలు , మా అధికారుల ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని వాహనదారులకు ఏమైనా చిరుతలు రోడ్డు మార్గాన కనబడితే వెంటనే తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో క్రైస్తవ సహోదరుల గుడ్ ఫ్రైడే శిలువ యాత్ర



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం కతోలిక క్రైస్తవ సహోదరుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే శిలువ యాత్ర భక్తిభావంతో దివ్యంగా జరిగింది. ఫాదర్ ఐఎం స్వామినాధం గుడ్ ఫ్రైడే గురించి వివరిస్తూ మనిషి కేవలం తన కోసమే మరణిస్తాడని, ఏసుప్రభువు మనందరి పాప పరిహారార్థమై తన ప్రాణాన్ని త్యాగంచేశారని, పరిశుద్ధ రక్తాన్ని సిలువపై చిందించటం ద్వారా మనందరికీ రక్షణ తీసుకువచ్చి పాపం నుండి విడుదలచేశారని అన్నారు. అందుకే ఈరోజును గుడ్ ఫ్రైడే అంటారన్నార. ప్రభువు చూపిన మార్గంలో నడువాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు భక్తులకు మజ్జిగ పంపిణీచేశారు. మాజీమున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా, కౌన్సిల్ సభ్యులు చర్చి కమిటి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్, కార్యదర్శి చార్లెస్, సంయుక్త కార్యదర్శి కొండా కిరణ్, లంకపల్లి రవి, అబ్బూరి రాంబాబు, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో దూకిన వ్యక్తిని రక్షించిన ఎఎస్సైరమణమూర్తి

**యానం, ఏప్రిల్ 07, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం ఎదుర్లంక బాలయోగి వారధి నుంచి గురువారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని ఎఎస్సై కవల రమణమూర్తి రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడకు చెందిన సలాలుద్దీన్ అనే వ్యక్తి అర్ధరాత్రి సమయంలో గౌతమీ గోదావరిలో దూకాడని ఈ నేపథ్యంలో అటుగా వెళ్తున్న కొందరు యానాం పోలీసులకు సమాచారం అందించారు.

దీంతో రాత్రివేళ డ్యూటీలో ఉన్న ఎఎస్సై కవల రమణమూర్తి హుటాహుటీన పోలీసు జీపులో రాజీవ్ బీచ్ ఘటనా స్థలానికి వచ్చి మత్స్యకారుల నావలతో సలాలుద్ద్దీన్‌ను రక్షించి ఒడ్డుకు చేర్చారు. అప్పటికే సలాలుద్దీన్ నీరు పూర్తిగా తాగడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు.

ఎఎస్సై రమణమూర్తి సిపిఆర్ ప్రాథమిక చికిత్స చేసి కడుపులోని నీటిని కక్కించారు. అనంతరం సలాలుద్దీన్‌ను యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ అత్యవసర చికిత్సను అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విధులు నిర్వర్తించడంలో ఎఎస్సై రమణమూర్తి అంకితభావంతో పనిచేస్తారని పలువురు పోలీసులు రమణమూర్తిని అభినందించారు.

# జనం మెచ్చిన నాయకుడు సిఎం జగన్

## - జగనన్న పాలనలో కుల,మత,వర్గ,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు లభ్యం - పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



**య ర్రగొండపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జనం మెచ్చిన నాయకుడని, ఆ ధైర్యంతో తాము ప్రజామద్దతు కూడగట్టుకోవటానికి ప్రజల వద్దకు వె ళ్ల గ లు గ తు న్నా వు ని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయాల కన్వీనర్లు,గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సంతృప్తిని తెలుసుకునేందుకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదాన్ని ప్రధానంగా తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంగా భావించి అమలు చేశామని ప్రజలకు వివరించడం జరుగుతుందని, వారి అనుమతితో వైఎస్సార్ ప్రభుత్వానికి జగనన్నకు మద్దతు తెలుపుతున్నామని ఒక స్టిక్కర్ వారి ఇంటికి అతికించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 7లక్షల మంది పార్టీ సైనికులు ఇంటింటికి వెళ్తారని ఆయన అన్నారు.గత టీడీపీ పాలనలో సంక్షేమ కార్యక్రమాలు పచ్చనేతల చేతుల్లో ఉండేవని, పేదలు వారిని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేదని, కొన్ని సామజిక వర్గాలకు మాత్రమే పథకాలు అందేవని ఆయన అన్నారు.

ప్రస్తుత జగనన్న పాలనలో కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, వారు ఏ పార్టికి ఓటు వేశారనేది కాకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకొని పథకాలువారికి అందే విధంగా చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలోని 3వ వార్డులో మంత్రి సురేష్ జగనన్నే మా భవిష్యతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా మంత్రికి మహిళలు హారతులు పట్టారు నాయకులు పూలవర్షం కురిపించారు. మంత్రి స్వయంగా గృహసారథుల వెంట ఇంటింటికి వెళ్లి ఆ గృహయజమానితో మాట్లాడారు. సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై వారి అభిప్రాయాలను ఆయన అడిగితెలుసుకున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను స్వయంగా మంత్రి వారి గృహాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టి నాయకులు, యంపిపిలు దొంతా కిరణ్‌గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, మందా లాజర్,సర్పంచ్ అరుణబాయి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, రెంటపల్లె సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, ముడమంచు బాలగురవయ్య, సయ్యద్ సాబీర్‌బాష, పిచ్చయ్య, యిమ్మడిశెట్టి సుబ్బారావు, కందూరి కాశి, కందురి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాళీయ మర్ధన అలంకారంలో కోదండరామస్వామి

**ఒంటిమిట్ట, ఏప్రిల్ 7, ప్రబాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో బాగంగా శుక్రవారం ఉదయం కాళీయమర్ధనాలంకారంలో స్వామి వారు భక్తులకు ధర్శనమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామి వారిని పురవీధుల్లో విహారించారు. వాహన సేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది.



ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవ మూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 5గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది.

**అశ్వవాహనంపై శ్రీ కోదండరామస్వామి దర్శనం :**

ఒంటిమిట్ట కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో బాగంగా శుక్రవారం రాత్రి 7 నుండి 9 గంటల వరకు ఆశ్వవాహనంపై స్వామి వాకి వాహన సేవ ప్రారంభమైంది. వాహన సేవ ముందు భక్తజన బృందాలలు చెక్క భజనలు, అడుఅడుగునా కర్పూరహారతలు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల ఆశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి ఆశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తున్నారు. తమ నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రభోదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు,ప్రత్యేక ఆదికారి విజయలక్ష్మి, ఏఈఒ గోపాలరావు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# 12న మార్కాపురానికిరానున్న ముఖ్యమంత్రి జగన్ - ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఈనెల 12న రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం రానున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఈబీసీ నేస్తాన్ని ముఖ్యమంత్రి మార్కాపురం వేదికగా ప్రారంభిస్తారని తెలిపారు. సభ ప్రాంగణంపై అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. మార్కాపురం వస్తున్న సందర్భగా బహిరంగ సభ కోసం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి డీఎస్పీ కిషోర్ కుమార్ కలిసి శుక్రవారం మార్కాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఎస్వీకేపీ డిగ్రీ కళాశాలలో స్థలాలను పరిశీలించారు. ఈబీసీ నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం సభ సక్సెస్ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే కోరారు. మార్కాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది 14 రోజులు ప్రతి కుటుంబానికి సర్వే చేస్తున్నారని తెలిపారు. మా నమ్మకం నువ్వే జగనన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలందరూ కూడా మా భవిష్యత్తుపై జగనన్న అన్నే విధంగా ఈ కార్యక్రమాన్ని నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట యువనాయకులు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి, స్టేట్ వైసీపీ సెక్రటరీ షంషీర్ అలీబేగ్, మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ, మార్కెట్ యార్డు ఛైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్, పీఎల్‌పీ యాదవ్, వైసీపీ నాయకులు, పట్టణ ఎస్సై శశికుమార్‌లు పాల్గొన్నారు.

# బ్రహ్మాతత్వాన్ని తెలుసుకోవటానికే మానవ జన్మ స్వస్వరూపానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త** మనిషి జన్మ ఎందుకు వచ్చిందంటే బ్రహ్మతత్వాన్ని తెలుసుకోవటానికే అని వేదాంతాలు చెబుతున్నాయని శ్రీనివాసమంగాపురానికి చెందిన వశిష్టాశ్రమ పీఠాధిపతిస్వస్వరూపానందగిరి స్వామి అన్నారు.దక్షిణ కైలాసంలోని స్వర్ణముఃఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి 25వ పుణ్యారాధన,స్వామి 110వ జన్మదిన వేడుకలు ఆశ్రమ 73వ వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా జగద్గురు ప్రవచన వేదిక మీద దేశ నలుమూలల నుంచి వచ్చిన ఆశ్రమ పీఠాధిపతులచే ధార్మిక ప్రసంగాలు ఏర్పాటు చేసారు. ఆశ్రమ పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వశిష్టాశ్రమ పీఠాధిపతి అందించిన ధార్మిక ప్రసంగం ఆకట్టుకుంది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తత్వాన్ని తెలుసుకోవాలని పిలుపు నిచ్చారు.

**సంప్రదాయాలను మరిచాం: రోగాలు కొనుక్కున్నాం:**

స్వస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ మనం పూర్వం ప్రతి రోజూ శరీరానికి సంబంధించిన వ్యాయామాలు చేసేవారము.అంతేకాక మన సంప్రదాయంలో ఎన్నో నిగూఢ అర్థాలు దాగి ఉన్నాయన్నారు.ముఖ్యంగా భజన చేసేవారం. దాంతో చేతులకు వ్యాయామం ఉంటుందన్నారు.కానీ మరచాం. దాంతో రక రకాల ఆనారోగ్యాలను కొనుక్కొని డాక్టర్లను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.మానవుడు తన జన్మతత్వాన్ని తెలుసుకోవాలని పిలుపు నిచ్చారు.నేడు సమాజంలో మానవుడు మానవజన్మ సత్యాన్ని తెలుసుకోకుండా సంసారం అనే సాగరంలో మునిగి తేలుతున్నామని వివరించారు.తత్వాన్ని భోధించే గురువును ఆశ్రయించటం లేదు. సంపాదనే అనే సముద్రంలో మునిగి సతమతమౌతున్నామని స్వామి వివరించారు. గురువుల వద్దకు వెళ్ళునపుడు వట్టి చేతులతో వెళ్ళ కూడదని మన సంప్రదాయం చెబుతుంది. కాబట్టి సమిధలు తీసుకెళ్ళాలని సమిధలంటే మన కష్టాలు అనే సమిధలను అగ్నికి ఆహుతి చేయటానికి ప్రయత్నించుకోవాలని పిలుపు నిచ్చారు.మనం అవసరమైన దానిని వదలి పెట్టి అవసరం లేని దాని వెనుక పరుగులు తీస్తూ పట్టుకుంటున్నాయని భక్తులకు వివరించారు.ఈ సందర్భంగా అర్జునుని వృత్తాంతాన్ని వివరిస్తూ 'ఏమి తెలియదని చెప్పినప్పటి నుంచి వేదాంత



ప్రారంభమైందని' తెలిపారు.అన్ని తెలిసిన వారితో అన్ని తెలియని వారితో చర్చించవచ్చు కానీ తెలిసి తెలియని వారితో చర్చించలేమని స్వామి ఉదాహరణలతో తెలిపారు.మనం ఏం తలంచినా సాధ్యం కాదు. ఏదైతే భగవంతుడు నిర్ణయిస్తాడో అదే జరుగుతుంది. అదే బ్రహ్మాతత్వం అని వివరించారు.

**త్యాగం నుంచే ఆత్మజ్ఞానం లభిస్తుంది:**

ఎవరికైనా త్యాగం నుంచే ఆత్మజ్ఞానం లభిస్తుందని స్వస్వరూపానందగిరి స్వామి వివరించారు.ఆత్మజ్ఞానం అంటే ఎవరైతే ఫలాపేక్ష ఆశించక ఉంటారో అలాంటి వారికే ఆత్మజ్ఞానం సత్వరంగా లభిస్తుందన్నారు.ఇంద్రియ నిగ్రహం కల్గిన వారికే తత్వం త్వరగా బోధపడుతుందని గ్రహించాలని స్వామి వివరించారు.ఎవరైతే ఈ లోకంలో జ్ఞానం సాధించుకకుంటారో వారి జన్మ ధన్యమైనట్లే అని వివరిస్తూ ఆ దిశగా ప్రతి ఒక్కరు అడుగులేయాలన్నారు. గురువును ఆశ్రయించి ఆత్మజ్ఞానాన్ని సాధించుటకు ప్రయత్నించాలని పిలుపు నిచ్చారు.పరమాత్మని చింతనతోనే జన్మసార్ధకమౌతుందని మోక్షానికి అవకాశం ఉంటుందని ఆ చింతన సాధించాలంటే మనం ప్రతి ఒక్కరు గురువుల వద్దకు వెళ్ళాలన్నారు.సభలో యాదగిరి గుట్ట బుచ్చిదాస గీతాశ్రమాధిపతులు శంకరానందగిరిస్వామి,కాశీ గంగామహల్ పీఠంకు చెందిన దేవానందగిరిస్వామి తదితరులు ప్రసంగించారు.

# అమలాపురం అల్లర్ల కేసు ఎత్తివేతకు కట్టుబడి ఉన్నాం: మంత్రి విశ్వరూప్

**అమలాపురం,ఏప్రిల్ 07, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయడం పట్ల జిల్లా కేంద్రమైన అమలాపురంలో గత ఏడాది జరిగిన అల్లర్ల కేసులు ఎత్తివేతకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పినిపే విశ్వరూప్ తెలిపారు. జిల్లాకేంద్రం అమలాపురంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి విశ్వరూప్‌ను విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అల్లర్ల కేసులో అమాయకులు ఎవరైతే ఉన్నారో వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కేసులు ఎత్తివేస్తామని మంత్రి స్పష్టం చేసారు. ఇందులో కుట్ర పన్నినవారు పోలీసుల నుండి తప్పించుకోవడాని పథకం వేసారని, అయితే కలక్టరేట్ వద్ద జరిగిన ప్రదర్శనలో కనిపించిన వారినందరినీ అప్పటి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆ విధ్వంసం సృష్టించినవారు తప్పించుకోవడానికి పన్నాగం పన్నారని మంత్రి పేర్కొన్నారు. అమాయకులపై కేసులు నమోదయ్యాయంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బీసీ, ఓసీ సంఘాలవారు విజ్ఞప్తి చేయడం జరిగిందని, దీనిపై రాష్ట్ర నిరుదో ్యగులు, విద్యార్థులు, అమాయకుల భవిష్యత్ దెబ్బ తినకూడదనే ఆశయంతో కేసుల ఎత్తివేత నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం జగన్మో హన్‌రెడ్డి వద్ద దళిత సంఘాలతో సమావేశం జరుగుతుందని వెల్లడించారు. దళితుల మనోబావాలు దెబ్బతినకుండా వారితో కూడా మాట్లాడి ఎటువంటి గొడవలు లేకుండా కేసులు వెనక్కు తీసుకోవడం జరుగుతుందని మంత్రి విశ్వరూప్ తెలిపారు. ఎటువంటి తారతమ్యం లేకుండా కులాలకు అతీతంగా కలిసి వైఎస్సార్ పార్టీని మరళా అధికారంలోకి తీసుకురావడం జరుగుతుందని ఆయన చెప్పారు. అలాగే అసలైన నిందితులెవరైనా ఉంటే అది ప్రభుత్వం చూసుకుంటుందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమంతో గృహసారధులు, కన్వీనర్‌లు, వలంటీర్లు, కార్యకర్తలు నాయకులతో కలిసి ప్రజల్లోకి వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు వలంటీరీ వ్యవస్థ ద్వారా అందిస్తున్నారని, పాదయాత్రో ఇచ్చిన మాట ప్రకారం ఫించన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అవ్వా, తాతల ఫించన్లు పెంచుతామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచకుండా ఫెన్షన్లు తగ్గించారని, అదే విదంగా డ్వాక్రా మహిళలకు రుణాలు మాపీ చేస్తామని చెప్పి పసుపు-కుంకుమ పేరుతో చంద్రబాబు మహిళలను మోసం చేసారని విమర్శించారు. అదే విదంగా నవరత్నాలలో బాగంగా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి నాగేంద్ర సత్య నాగమణి పాల్గొన్నారు.

# నాలుగేళ్ల జగనన్న పాలనే మానమ్మకం

## - చేసిన మంచి చెబుతాం, చేయవల్సినవి తెలుసుకుంటాం

## - దేశ చరిత్రలోనే ఇది ఒక వినూత్న కార్యక్రమం

## - జక్కంపూడి రాజా




**కోరుకొండ, ఏప్రిల్ 07, (ప్రభాతవార్త):** గత నాలుగేళ్ల్లలో జగనన్న పాలన ఇచ్చిన నమ్మకం, విశ్వాసంతోనే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలను కలిసి ప్రజా మద ్దతు కోరనున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా, లంచాలకు తావులేకుండా గత నాలుగేళ్లుగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం కోరుకొండ ఆదిత్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న మేనిఫెసో ్టను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి, ఇచ్చిన ప్రతీ వాగ్ధానాన్ని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న అనేది ప్రజలందరి మనసుల్లో ప్రతిధ్వనిసో ్తందని, ప్రజల ఆలోచనల్లో ఉన్న నినాదమే ఆధారంగా వారి నాడిని తెలుసుకుంటామన్నారు. నాలుగేళ్ల పాలనలో చేసిన మంచిని చెబుతూ, లోపాలను తెలుసుకుని సరిదిద్దుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఇలా ధైర్యంగా పారదర్శకంగా ప్రజాభిప్రాయం తెలుసుకునే ప్రయత్నం ఎప్పుడూ జరగలేదన్నారు. నాలుగేళ్ల మా పాలన పెంచిన నమ్మకంతోనే ఇలా ముందుకు వెళ్తున్నామని, నమ్మకంతోనే ఇటువంటి సర్వేకు శ్రీకారం చుట్టామన్నారు. రాజానగరం నియోజకవర్గంలోని 78 సచివాలయాల పరిధిలోని 1500 క్లస్టర్లలో ఒకేసారి కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే రాజా తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ ం పరిశీలకులు మండా రాజశేఖర్, మండల కన్వీనర్ అడపా కనకరాజు, నక్కా రాంబాబు, మండల కోకన్వీనర్ గణేశుల పోశయ్య, ఉల్లి బుజ్జిబాబు, తాడి హరిచంద్ర ప్రసాద్‌రెడ్డి, కడియాల పాపారావు, తోరాటి శ్రీను, పసుపులేటి బుల్లియ్య నాయుడు, సత్తిపండు రాజు, అయ్యిల రామకృష్ణ, నీరుకొండ బాబ్జి, చిక్కిరెడ్డి భాస్కర్, కోడూరు సత్తిరెడ్డి, చీర్ల శ్రీను, కలవలపల్లి శ్రీను, కాళ్ల వీరబాబు, మూడు మండల జేసీఎస్ కన్వీనర్లు అడబాల జగదీష్, కందికట్ల జయకర్, చేకూరి నాని, తదితరులు పాల్గొన్నారు.

# మండలానికో సమీప బంధువు ఇన్ చార్జి ఎమ్మెల్యేగా కొనసాగింపు

## - నాడు ఇళ్లే లేదన్నారు, నేడు 25 కోట్లతో అనంతపురం ప్యాలెస్సా: నారా లోకేష్



పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో** గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ చేపట్టినటువంటి యువగళం పాదయాత్ర శుక్రవారం ప్రారంభించగా ఎనిమిది వందల కిలోమీటర్ల శిలాఫలకాన్ని శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ హోం మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప, పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్‌రాజు, గాండ్ల కార్పోరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షిల ఆద్వర్యంలో శిలాఫకాన్ని ప్రారంభిస్తూ గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో ఎనిమిది వందల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరుగింది. అందులో భాగంగానే ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చీనీ కాయల ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించడం జరుగుతుందని ఉద్యాన పంటలకు అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన నియోజకవర్గం మండలంగా గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామాలు ఎంతో ప్రసిద్ధి గాంయాన్నారు. అందులో భాగంగానే ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ఈ ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థాపించడం జరుగుతుందని ఆయన ఆ గ్రామ ప్రజలకు హామీనిస్తూ.. యువగళం పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. పాదయాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ వాహనాలతో తరలిరాగా దారి పొడవునా జన సమూహంతో నారా లోకేష్‌కు ఘన స్వాగతం తెలియజేస్తూ గజమాలతో ఆయన సత్కరిస్తూ స్వాగత సుమాంజలులు తెలియజేశారు. అనంతరం గార్లదిన్నె మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సభా ప్రాంగణంలో నారా లోకేష్ మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిచినప్పటికీ ఎమ్మెల్యే దంపతులకు జంట పదవులు ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని పాదయాత్రలో రోడ్లన్నీ చూస్తున్నప్పటికీ గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో వేసిన రోడ్లనే నేటికీ గుంతల మయంగా ఉన్నా నూతన రోడ్లు కూడా నిర్మించకపోవడం చాలా దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ఉందని వారికి ధనార్జనే ధ్యేయంగా మండలానికి ఒక సమీప బంధువుని ఇన్‌చార్జ్ ఎమ్మెల్యేగా కొనసాగింపు చేస్తూ వారికి కావలసినటువంటి ఆదాయ వనరులను చేకూర్చుకుంటున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజానీకాని సమస్యలు ఎక్కడ పట్టించుకోవడం లేదని ఆయన బహిరంగ సమావేశంలో తెలియజేశారు.

# రాష్ట్రంలో రోడ్ల విస్తరణకు రూ.149 కోట్లు నిధులు మంజూరు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్రంలో రోడ్లు విస్తరణ, పటిష్టపరిచే నిర్వాహణ పనులకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. వివిధ జిల్లాలోని 71.44 కిమీ మేరకు తొమ్మిది రోడ్ల విస్తరణ, పటిష్టపరిచే పనులకు కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి .( సీఆర్ఐఎఫ్) నుంచి రూ.149.2 కోట్లను నిధులు మంజూరయా ్యయి. కేంద్రరహదారి రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ(మోర్త్) నిధుల కేటాయింపు పై ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లాలో అంబాజీపేట- గన్నవరం రోడ్డు, అంబాజీపేట- పుల్లేటికుర్రు రోడ్, పి.గన్నవరం- బెల్లంపూడి రోడ్, వైపీపాలెం- నరేంద్రపురం రోడ్డు, ముక్కామల లాక్- మడుపల్లి రోడ్లను కలిపి 18.7 కిమీలను రూ.32కోట్లు విస్తరించనున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం- అశ్వారావుపేట రోడ్‌లో 11 కిమీలను రూ.25 కోట్లతో, చినమలిపాడు- మలవానితిప్ప రోడ్ 11.6 కిమీలు రూ.25 కోట్లతో, కృష్ణా జిల్లా ఉప్పలూరు- మద్దూరు రోడ్‌లో 10.37 కిమీలను రూ.19.20 కోట్లతో, నెల్లూరు జిల్లాలో నెల్లూరు - మైపాడు రోడ్ 19.7కిమీలను రూ.48 కోట్లతో విస్తరించనున్నారు.

# సింగరకొండ చైర్మన్ పదవి చిన్నికి ఇవ్వాలి

## - అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్సీ నేతలు చైతన్యకు వినతి

## - నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ఒంగోలుకు వెళ్లిన వైఎస్సార్సీ నేతలు



**అద్దంకి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి నియామకానికై ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపధ్యంలో అద్దంకి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు చిన్ని శ్రీమన్నారాయణకు చైర్మన్ పదవి ఇవ్వాలని అద్దంకి పట్టణంతోపాటు అద్దంకి మండలం, కొరిశపాడు మండలాలకు చెందిన పలువురు వైసిపి ముఖ్య నేతలు శుక్రవారం ఒంగోలు వెళ్లారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్యను ఆయన స్వగృహంలో ఈ నేతలు కలిసి సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి చైర్మన్ పదవి చిన్ని శ్రీమన్నారాయణకు ఇవ్వాలని వీరు చైతన్యను కోరారు. అయితే 2019 ఎన్నికలలో డాక్టర్ బాచిన చెంచు గరటయ్యకు మద్దతుగా ఎన్నికలలో పనిచేసామని, చిన్ని శ్రీమన్నారాయణ కూడ ఆ ఎన్నికలలో గరటయ్యకు మద్దతుగా ఎన్నికలలో పనిచేసారని ఆయా నేతలు చైతన్య దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. గతంలో కూడ బహిరంగ వేదికపై చిన్ని శ్రీమన్నారాయణకు దేవస్థాన చైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు ప్రకటించిన విషయాన్ని కూడ ఈ సందర్బంగా గుర్తుచేసారు. అద్దంకి పట్టణంలో ఆర్యవైశ్యులలో ప్రముఖుడు కావడం, దీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడుగా, ఒకసారి ఎంపిటిసిగా, ఒక పర్యాయం సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి చైర్మన్‌గా పనిచేసిన అనుభవం వున్నా సీనియర్ లీడర్‌గా శ్రీమన్నారాయణకు ఈ పదవి ఇవ్వడం సముచితంగా వుంటుందని ఆయా నేతలు చైతన్య దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. 2019 ఎన్నికలలో వైసిపి అభ్యర్థిగా పోటిచేసిన డాక్టర బాచిన చెంచుగరటయ్యకు మద్దతుగా పనిచేసిన వారందరినీ అటు అద్దంకి పట్టణం, అద్దంకి మండలం, కొరిశపాడు మండలాలకు చెందిన నేతలు అందరూ కలిసి ఒంగోలు వెళ్లి శ్రీమన్నారాయణకు పదవి ఇవ్వాలని చైతన్యను కోరారు. దాదాపు శ్రీమన్నారాయణకు పదవి ఇవ్వాలని ఆశీస్తూ 150మందికి పైగా నేతలు చైతన్యను కలిసేందుకు ఒంగోలు వెళ్లడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. వీరిలో అత్యధికంగా 2019 ఎన్నికలలో వైసిపి పార్టీకి పనిచేసిన వారు ఉండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది ఇలా వుండగా ఈ ఏడాదిలో ఎన్నికలు రానున్న నేపద్యంలో బాచిన కృష్ణచైతన్య సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి నియామకపై ఏలా స్పందిస్తారో వేచి చూద్దాం.

# పరిపాలన చేతకాదు సలహాదారుల మాట వినరు

## - సినీ నటుడు బాలకృష్ణ

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో చట్ట వ్యతిరేక పాలన నడుస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పరిపాలన చేతకాదు.. సలహాదారుల మాట కూడా వినరని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో సైకో మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం వదిలి వెళ్లాల్సి వస్తుందని కులాల రొచ్చు, నవరత్నాల మాయలో పడొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైసీపీ పాలన విసుగు చెందే వైసీపీ ఎమ్మెల్యేలు కూడా మా పార్టీ వారికి టచ్‌లో ఉన్నారని, ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు నుంచి యువగళం పాదయాత్ర శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. మర్తాడులో పాదయాత్ర క్యాంపు వద్ద విలేకర్లతో బాలకృష్ణ మాట్లాడుతూ.. యువతకు తెలుగుదేశం ఏం చేసింది.. ఇప్పుడు ఏం చేయబోతోందని తెలియజేసేందుకే యువగళం కార్యక్రమం అన్నారు. యువనాయకుడు నారాలోకేష్ యువగళం పేరుతో ప్రారంభించిన పాదయాత్రకు అన్ని వర్గాల నుంచి మంచి స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల అన్ని వర్గాల్లో అసంతృప్తి ఉంది. ఈ పాలన చూసే వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. వైసీపీ పాలనలో పరిశ్రమలు రాలేదు, పెన్షన్లు నిలిపివేశారు, ఉద్యోగులకు కష్టాలు వచ్చాయి, కరెంటుతోపాటు, పెట్రోల్, డీజిల్, చెత్త అన్ని పన్నులు పెంచారు. శాండ్ మాఫియాను ఎదురిస్తే.. దాడులు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. రాజధాని అమరావతిలో అభివృద్ధి అంతా నిలిచిపోయింది. అమరావతి కోసం రైతులు చేస్తున్న ఉద్యమాలకు అడ్డంకులు కలిగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో బాదుడు లేనివారు ఉన్నారా.. వినాశనం కానివి ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా ఊసే లేదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వస్తే, పోలవరం పూర్తి చేస్తామన్నారు. నాలుగేళ్లైనా ఊసేలేదు. ఈ పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్ర అభివృద్ధి అడుగంటింది. మళ్లీ వైసీపీ మాయలో పడి ప్రజలుఓట్లు వేస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని, మరో శ్రీలంక అవుతుందని, ఈ విషయాలు తెలుసుకుని టీడీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ చూడాలని ఆయన సూచించారు.

# గత, ప్రస్తుత ప్రభుత్వాల పాలనలో వ్యత్యాసాలు వివరిస్తాం

## - 14 రోజులు ఇంటింటి ప్రచారం

## - మంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు


**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా వైసీపీ తరుపున రాష్ట్ర ప్రజలతో మమేకమై ఒక భారీ కార్యక్రమం జగనన్నే మా భవిష్యత్తు శుక్రవారం 7వ తేదీ నుంచి ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని 27వ డివిజన్ గౌస్‌నగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో మంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ సయ్యద్ ముంతాజ్‌బేగం, సాంఘిక సంక్షేమ శాఖ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ యానాదయ్య, వైకాపా నాయకులు అఫ్జల్‌ఖాన్, డా.సొహైలేలు జగనన్నే మా భవిష్యత్తు ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రకారం చారిత్రాత్మకమైనది, అసాధారణమైన దన్నారు. వైసీపీ కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. రెండు వారాల వ్యవధిలో ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలో మొత్తం 1.60కోట్లు కుటుంబాలకు విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 7లక్షల మంది ప్రధాన, కింది స్థాయి కార్యకర్తలు తమ పదాతిదళంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రనజలకు అందించిన సంక్షేమం, పాలన విధి విధానాల తేడాను ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంతో పోల్చి ప్రజలకు తెలియజేయడమేనని తెలిపారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థతో పాటు కార్పొరేటర్లు, ఇన్‌ఛార్జిలు వారిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తారని తెలిపారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే ప్రచార నినాదం ప్రజల నుంచి వచ్చిందని, ఆ నినాదాన్ని ఈ కార్యక్రమంలో ప్రధానాంశంగా పెట్టామని వివరించారు. ప్రతిపక్షాల పేరుతో వికృత చేష్టలకు ఒడిగట్టి, విష ప్రచారంతో జగన్ సంక్షేమ రథానికి అడ్డుపడే ప్రయత్నం, కుట్రలు చేస్తున్న దుష్ట శక్తులకు ఈ కార్యక్రమం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా నగర అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు జమాల్‌వల్లీ, బాబు, ఆర్.వి.రమణ, జహీర్, నాగేంద్రారెడ్డి, సంపత్ కుమార్, డా.శివ నాయక్, ఆరీఫ్. ఆరీ ఫుల్లా, బాలకృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, భాస్కర్ వర్మ, తోట కృష్ణ, ఏఎం కిరణ్, గోపాలకృష్ణ, మునిరెడ్డి, మల్లీ, మనోజ్, టీపీ వెంకట సుబ్బయ్య, పత్తి రాజేశ్వరి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఫైబర్ నెట్ స్కామ్‌ను చేసింది చంద్రబాబు, లోకేష్‌లే

## - వైఎస్సార్సీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో** అవినీతి అనకొండలైన నారా లోకేష్... పయ్యావుల కేశవ్‌లు మా కుటుంబాన్ని విమర్శించే నైతికత ఎక్కడుందని వైసీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జిల్లా వైకాపా కార్యాలయంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వల రాజేష్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతికి కేరాఫ్ అయిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌లు పక్కన పెట్టుకుని నారా లోకేష్ నీతులు చెప్పడం హాస్యా స్పందంగా ఉందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో భూ కబ్జాలు, పేకాట, గాలిమరల కంపెనీల్లో కమీషన్ల వెనుక పయ్యావుల సోదరులు ఉన్నారని విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఎవరిని అడిగినా పర్సెంటేజీల కేశవ్ అని చెబుతారని, ఆరోపించారు. అభివృద్ధిపైన అయినా సరే.. మీ అవినీతిపైన అయినా సరే చర్చకు నేను సిద్ధమని మీరు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. ఏపి ఫైబర్‌నెట్‌లో స్కామ్ చేసింది చంద్రబాబు , లోకేష్‌లు అని, ఇలాంటి వారు అవినీతి గురించి మాట్లాడుతారా అని ధ్వజమెత్తారు. పాదయాత్ర అంటే ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి చేపట్టాలి కానీ, అందుకు భిన్నంగా

నారా లోకేష్ వైసీపీ నేతలను ఎమ్మెల్యేలను విమర్శలు చేయడానికి మాత్రమే పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు విశ్వసించరని ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట మరోమారు నిలుస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా దిగజారుడు రాజకీయాలు నారాలోకేష్ మానుకోవాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో కూడేరు వైస్ ఎంపిపి దేవ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు భరోసా ఇవ ్వడమే జగనన్న నీవే మా నమ్మకం

## - కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి

**కాకినాడ సిటీ, ఏప్రిల్ 07, (ప్రభాతవార్త): వైఎస్** జగన్మోహనరెడ్డి పాలన మొదలై నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఆయనపై అపారమైన నమ్మకం ఏర్పడిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 31వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్‌కుమార్ అధ్యక్షతన జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడారు. నగరంలో 96వేల గృహాలు ఉన్నాయని వాటిలో 86వేల గృహాలు నవరత్న పథకంలో లబ్ధి పొందుతున్నారని వారందరినీ కలిసి సీఎం జగన్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం తదితర అంశాలపై నేరుగా మాట్లాడి భవిష్యత్తుపై భరోసా ఇచ్చేందుకే జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని వివరించడం జరుగుతుందన్నారు. నగరంలో అభివృద్ధి అంచెలంచెలుగా సాధిస్తు న్న ప్రగతిని నగర ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఇందుకు అవసరమైన గృహ సారథులు కన్వీనర్లు ఐక్యత రాగంతో పనిచేసి రానున్న రోజుల్లో సీఎం జగన్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా వైకాపా శ్రేణులు కృషిచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చం ద్రకళ దీప్తి, కాకినాడ మాజీ మేయర్ కాకినాడ

# జగన్‌కు రామరాజ్యం కంటే రాక్షస రాజ్యంపైనే మోజు ఎక్కువ

## -టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రామరాజ్యం కంటే రాక్షస రాజ్యంపైనే జగన్‌కు మోజు ఎక్కువ అని మాజీమంత్రి, టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు విమర్శించాడు. అందుకే ఒంటిమిట్ట కళ్యాణానికి వెళ ్ళకుండా ఎగ్గొట్టారని శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నేత యనమల అన్నారు. జనం నమ్మట్లేదనే జగన్ మారీచ జిత్తులు మళ్ళీ ప్రారంభించారని దుయ్యబట్టారు. దేశంలోనే ఇంత ఫెయిల్యూర్ సీఎం ఎక్కడా లేడన్న యనమల..సొంత పార్టీలోనే అంతర్గత తిరుగుబాట్లతో దిక్కుతోచని స్థితి వైసీపీలో నెలకొందని మండిపడ్డారు. ఎ8జాబ్ క్యాలెండర్‌కు పట్టిన గతే జగన్ వెలే ్ఫర్ క్యాలండర్‌కు కూడా పడుతుందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వంపై బాధిత వర్గాలన్నీ తిరగబడుతున్నాయని అన్నారు. 4ఏళ్ళ అరాచక, అప్రజాస్వామిక, నిరంకుశ పాలనపై ప్రజల్లో ఆగ్రహావేశాలను చూసే సొంతపార్టీ నాయకుల్లో, శ్రేణుల్లో సడలిన నమ్మకాన్ని పెంచేందుకే నానాపాట్లు పడుతున్నారని విమరి ్శంచారు. ఏపి పంజాబ్‌లా మారిందని సాక్షాత్తూ ప్రధాని మోడీనే అన్నారని గుర్తుచేశారు. ఐటి రంగంలో ఏపి వాటా కేవలం 0.2శాతం మాత్రమేనని .జాతీయ నివేదికలే వెల్లడించాయని... ఉపాధి కల్పనకే కీలకమైన ఐటిలో జగన్ ఘోరంగా విఫలమయ్యారని ఆక్షేపించారు. ఎక్సైజ్ రాబడి ప్రభుత్వాదాయం కిందకు రాదనడం హాస్యాస్పదమని ఎద్దేవ చేశారు.

# గంజాయి విక్రయాలపై సమాచారం అందిస్తే రూ.50వేల నజరానా - కలెక్టర్ హిమాన్ను శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 07, (ప్రభాతవార్త):** జిల్లాలో గంజాయి రవాణా, అమ్ముతున్న వారి సమాచారం పోలీసులకు అందిస్తే రూ.50వేల రూపాయలు, గంజాయి వినియోగించే వారి సమాచారం అందిస్తే రూ.10వేల రూపాయలు బహుమతిగా అందజేస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్‌లో గంజాయి, ఇతర డ్రగ్స్ నియంత్రణ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గంజాయి తాగడం సామాజిక దురాచారంగా భావించే వారనీ, కానీ ఇప్పుడు అది సోషల్ స్టేటస్‌గా మారిందన్నారు. కొంతమంది యువత సినిమాలు చూసి అలవాటుగా మార్చుకుంటున్నారని, సినిమాలకైతే సెన్సార్ ఉందని కానీ ప్రస్తుతం ఓటిపీల మీద సెన్సార్ లేదని త్వరలోనే ఓటీపీ మీద కూడా ప్రభుత్వం సెన్సార్ చట్టాలు తెసు ్తందని తెలిపారు. గతంలో రేవ్ పార్టీలు అంటే గోవా వంటి ప్రదేశాలు గురొ ్తచ్చేవని కానీ ఇప్పుడు గ్రామాలకు కూడా సంస్కృతి పాకిందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అరికట్టాలని దానికి జిల్లా అధికారులు సహకరించాలని కోరారు. జిల్లాలో అమలాపురంలోని ఏరియా హాస్పిటల్‌లో ఒక డీ అడిక్షన్ కేంద్రం ఉందని నియోజకవర్గానికి ఒక డి అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని డిఎంహెచ్‌ఓని కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ షాపుల్లో కూడా డేకాయ్ ఆపరేషన్లను నిర్వహించి ఇతర డ్రగ్స్ వాడకాన్ని నివారించాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లను ఆదేశించారు. గంజాయి రవాణా, సరఫరా, వినియోగదారుల సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఎవరికైనా సమాచారం తెలిస్తే 8712692102 ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి కానీ, వాట్సాఫ్ ద్వారా గాని సమాచారం అందించవచ్చునని తెలిపారు. కమిటీ మెంబర్, కన్వీనర్, జిల్లా ఎస్పి సుధీర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇతర డ్రగ్స్‌తో పోలిస్తే గంజాయి ప్రభావం కాస్త ఎక్కువగా ఉందని, విద్యార్థులు, రోజు కూలీ పని చేసే వారు గంజాయి అలవాటు పడుతున్నారని వారిని గుర్తించడంలో పోలీసు వారికి అన్ని శాఖల వారు సహకరించాలని కోరారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ క్షేత్రాల పరిశీలనకు వెళ్ళినప్పుడు వ్యవసాయ క్షేత్రాలలో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్న, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలలో ఉండే విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా ఉంటారని వారిలో ఎవరైనా గంజాయి తీసుకుంటున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కొన్నిచోట్ల ఆర్టీసీ బస్సులలో గంజాయి రవాణా జరుగుతుందని, దీనిపై ఆర్టీసీ సిబ్బంది దృష్టిసారించాలని ఎస్పి సూచించారు. గంజాయి రవాణా చేసిన, సరఫరా చేసిన వినియోగించిన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి హెచ్చరించారు. రాబోయే మూడు నాలుగు నెలల్లో గంజాయి జిల్లాలో సరఫరా అవ్వకుండా నియంత్రిస్తే గంజాయిని వినియోగించే వారు బయటకు వస్తారని తద్వారా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి డి అడిక్షన్ కేంద్రాలలో చేర్చి వారిని గంజాయి వాడకం నుంచి విముక్తి్ని చేయొచ్చునని ఎస్పి సుధీర్‌కుమార్ రెడ్డి తెలిపారు.

# జగనన్నే మా భవిష్యత్తు పోస్టల్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్, ఏప్రిల్ 07, (ప్రభాతవార్త):** రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఆయన చేతులమీదుగా జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మీడియాతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్త ంగా 14 రోజులు జగనన్నే మా భవిష్యత్తు అనే పీపుల్ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లుతో కలిసి ప్రజల వద్దకు వెళ్లి టిడిపి ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి గల తేడాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు.

రూరల్ మండలం వలసపాకల గ్రామం రెండవ సచివాలయం సాయిబాబా ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి మా నమ్మకం నీవే జగనన్న అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే కన్నబాబు ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. వారి అంగీకారం మేరకు జగనన్నే మా నమ్మకం, జగనన్న మా భవిష్యత్తు స్టిక్కర్లను ఇంటింటికి అంటించారు.

# పులి రెండడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు...



పాన్ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమా తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈచిత్రం రికార్డుల గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. మైత్రీ మూవీ మేకర్స్ ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఈనెల 8న అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా రీసెంట్‌గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హంట్‌ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను యూనిట్ రిలీజ్ చేసింది.. పుష్ప ఏమి చేసి డుద్దు సంపాదిస్తున్నాడో చెబుతున్నారు కానీ, సంపాదించిన దుడ్డు ఏమి చేస్తున్నాడో చెబుతున్నారా? లాంటి డైలాగులు పుష్పలోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కి వేశాయంటే పులి వచ్చింది అని అర్ధం.. అదే పులి రెండు అడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు అని అర్ధం.. అనే డైలాగ్‌తో పుష్ప క్యారెక్టర్‌ను అమాంతం ఎలివేట్ చేసి ప్రేక్షకులకు కిక్ ఇచ్చారు మేకర్స్.. హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియో గూస్‌బమ్స్ తెప్పించి,, సినిమాపై అంచనాలను పెంచేసింది..

# గోపీచంద్ 'రామబాణం' ఫస్ట్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్ 'రామబాణం' ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. శ్రీఇవాస్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా శుక్రవారం రామబాణం ఫస్ట్‌సింగిల్ ఐఫోన్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. అద్భుతమైన ఓకల్స్, సూపర్బ్ డ్యాన్సులు, క్లాసీ విజువల్స్‌తో ఇది మాసన యుఫోరియాను సృష్టిస్తోంది. మాస్ పాటలు రాయటంలో స్పెష లిస్ట్ అయిన కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. తెలంగాణ యాసలో ఈ పాటను రాశారు. రామ్ మిరియాల, మోహన భోగరాజు వోకల్స్‌లో కావాల్సిన ఎనర్జీ ఉంది.. గోపీచంద్, డింపుల్ హయతి గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకున్నారు. ఈ మాస్ డ్యూఎట్‌లో చాలా కూల్‌గా కన్పించింది రాకింగ్ కెమిస్ట్రీని పంచుకున్నారు. గోపీచంద్ స్టైలిష్ అవతార్‌లో కన్పించగా, డింపుల్ హయతి సూపర్ హాట్‌గా కన్పించింది.. ఐఫోన్ మాస్‌ను ఆకట్టుకుంటోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో గోపీచంద్ పూర్తి భిన్నమైన పాత్రలో కన్పించనున్నారు. జగపతిబాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తున్న ఈచిత్రంలో సచిన్ ఖేడేకర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిశోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న 'రామబాణం' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'ఎపిలో ప్రజలవద్దకు సినిమా సిఎం జగన్ లక్ష్యం'

సినిమా రిలీజైన రోజు ఇంట్లోనే ఫస్ట్‌డే ఫస్ట్‌షో చూసే అవకాశం ఎపి ఫైబర్ నెట్ కల్పిస్తోందని, ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు ప్రజల వద్దకు సినిమా తీసుకొస్తున్నామని ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. మార్మూల గ్రామాల్లో ఉన్నవారుకూడ రిలీజ్ రోజే సినిమా చూసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో గౌతమ్‌రెడ్డి మాట్లాడారు.. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నెట్ సేవలను ఎపిలో తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు.. పెద్ద హీరోలకు, నిర్మాతలకు మేం వ్యతిరేకంకాదని, సినిమాను బేస్ చేసుకుని ఫిఫ్టీ-ఫిఫ్టీ రేషియో ఉంటుందన్నారు. ఎపి ఎస్‌ఎఫ్‌ఎల్ పల్లెటూర్లలో ఎక్కువ కనెక్ట్ అయిందన్నారు. దీనివల్ల మార్మూల గ్రామాల్లో ఉన్నవారు కూడ రిలీజ్ రోజు సినిమా చూసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎఫ్‌డిసి చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, ఏ రోజుసినిమా రిలీజ్ అవుతుందో అదేరోజు పల్లెటూరులో కూడసినిమా చూడవచ్చనే కాన్సెప్ట్ నాకు బాగా నచ్చిందన్నారు. చిరంజీవిలాంటి పెద్ద హీరో సినిమా కూడ ఫైబర్ నెట్‌లో రిలీజ్ అయితే ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ మాట్లాడుతూ, ఒక నిర్మాత కష్టపడి సినిమా తీస్తే అది రిలీజ్ రోజునే పైరసీ అయిపోతుందని, ఇండస్ట్రీలో ఉన్న మనం పైరసీని ఎందుకు అరికట్టలేకపోతున్నామని అన్నారు. పెద్దలందరూ కూడ దీనిపై పోరాడాలని అన్నారు. ఫైబర్‌నెట్‌లో రిలీజ్ రోజున సినిమా చూడటం అనేది చిన్న సినిమాకు ఆక్సిజన్ లాంటిదన్నారు. చిన్న నిర్మాతలు ఫైబర్ నెట్‌లో కచ్చితంగా రిలీజ్ చేస్తారన్నారు. పెద్దనిర్మాతలు కూడ ముందుకు వస్తారని అనుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఎపి ప్రభుత్వం నియమించిన పోసాని, ఆలీ, జోగినాయుడు వల్ల సినిమా ఇండస్ట్రీకి మంచి జరుగుతోందన్నారు. ఫైబర్‌నెట్‌లో సినిమా రిలీజ్ అనేదిచిన్న నిర్మాతలకు సిఎం జగన్ ఇచ్చిన వరం లాంటిదన్నారు. చిన్న నిర్మాతకు అసలు థియేటర్లు ఇవ్వటం లేదన్నారు. ఎపి కల్చరల్ కమిటీ క్రియేటివ్ హెడ్ ప్రముఖ నటుడు జోగినాయుడు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు.





# 'మిల్కీబ్యూటీ' హొయలు

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా.. ఇటీవల సోషల్‌మీడియాలో తన అందచందాలతో రచ్చ చేస్తోంది.. గ్లామర్ షోలో ఏమాత్రం తగ్గటం లేదనే కామెంట్లు విన్పిస్తున్నాయి. ఈ స్టార్ భామ అందాల ఆరబోతతో కుర్రకారు కంటిమీద కునుకు రావటం మానేసింది.. తాజాగా ఈ బ్యూటీ ఫొటో లో సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి.. ప్రముఖ దిగ్గజ సంస్థ కోసం తమన్నా ఫొటోషూట్ చేసింది.. సింగపూర్‌లోని సెంటోసాలో అదిరిపోయే లుక్స్‌తో దర్శనమిచ్చింది. ఈ ఫొటోల్లో ఆమె జలకన్యగా ఫ్యాన్స్‌ను మురిపించింది. మల్టీ కలర్‌న అవుట్‌ఫిట్‌తో రచ్చచేసేసింది మిల్కీబ్యూటీ. కెరీర్ విషయానికొస్తే ఈభామ ప్రస్తుతం మెగా స్టార్ సరసన 'భోళాశంకర్' మూవీలో నటిస్తోంది. హిందీలో వెబ్‌సిరీస్‌లు చేస్తున్నట్టు సమాచారం.

# గ్వాలియర్ షెడ్యూల్ కంప్లీట్



యదార్ధ సంఘటనల స్ఫూర్తితో రూపొందు తున్న యాక్షన్ డ్రామా విటి 13.. అనుభవజ్ఞుడైన యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రాఫర్ , విఎఫ్ఎక్స్ నిపుణుడు శక్తి ప్రతాప్‌సింగ్ హడా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతోంది.. ఈ చిత్రం నుంచి వరుణ్‌తేజ్ పాత్రను భారతీయ వైమానిక దళ ఫైలట్‌గా పరిచయం చేసిన వీడియో అందరిలో ఆసక్తిని పెంచింది.. ఈ సినిమాలో మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ హీరో యిన్‌గా నటించింది. రాడార్ ఆఫీసర్‌గా ఆమె కన్పించనుంది.. తాజాగా ఈసినిమా గ్వాలియర్ షెడ్యూల్ పూర్తయింది.. ఇదే విషయాన్ని తెలియజేస్తూ వరుణ్‌తేజ్ ట్వీట్ చేశారు. విటి 13 గ్వాలియర్‌షెడ్యూల్‌ను పూర్తిచే శామని, తిరిగి బేస్‌కి వచ్చాను అన్నారు. ఈసందర్భంగా వరుణ్‌తేజ్ ఐఎఫ్ ఆఫీసర్‌గా కన్పించే ఫొటో పోస్ట్ చేయగా అది సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. టైటిల్ ఖరారు కాని ఈచిత్రం దేశభక్తితో కూడుకున్న ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎంటర్‌టైనర్.. భారతదేశం ఇప్పటి వరకు చూడని భీకర వైమానిక దాడుల్లో మన వీరుల పోరాటాన్ని వారు ఎదుర్కొనే సవాళ్ల ను చూపుతుంది.. శక్తిప్రతాప్ సింగ్ హడా, అమీర్‌ఖాన్, సిద్ధార్ధ్ రాజ్‌కుమార్ రాసిన ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్‌పై సందీప్ ముద్దా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. నందకుమార్

# ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'

సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జిలేబి'.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్‌ఆర్కే బ్యానర్‌పై ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు.విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శుక్రవారం హీరో విక్టరీ వెంకటేష్ 'జిలేబి' ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడారు. ఇది నిజంగా స్వీట్ అకేషన్ అన్నారు. సినిమా కూడ జిలేబి లా స్వీట్‌గా ఉంటుందని నాకు



నమ్మకం ఉందన్నారు. విజయభాస్కర్‌గారు నాకు ఇష్టమైన డైరెక్టర్ అన్నారు. నా ఫేవరేట్ సినిమాలు నువ్వు నాకు నచ్చావ్, మల్లేశ్వరి చిత్రాలు ఆయన ఎంతో చక్కగా తీశారో మనకి తెలిసిందే అన్నారు. జిలేబి తప్పకుండా ఒక ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. నటుడిగా పరిచయం అవుతున్న కమల్‌కు ఆది దిబెస్ట్ అని అన్నారు. ఇది అందరూ చూసే సినిమా అవుతుందన్నారు. దర్శకుడు కె.విజయభాస్కర్ మాట్లాడుతూ ఇది బ్యూటిఫుల్ జర్నీ అన్నారు. టీం అంతా ఎంతో సపోర్ట్ చేసిందన్నారు. అందుకే ఇంత త్వరగా చేయగలిగామన్నారు. మణిశర్మగారు మంచిఆల్బమ్ అందించారన్నారు. అంతా ఒక కుటుంబంలా కలిసి ఈసినిమాను తీశామన్నారు. హీరో శ్రీకమల్, శివాని, నిర్మాత రామకృష్ణ, అంజు, తదితరులు ప్రసంగించారు.



# ప్రియమైన వారితో..

వెండితెర బ్యూటీ ఆదితిరావ్ హైదరీ సోషల్‌మీడియాలో తాజాగా షేర్ చేసిన ఫొటో ఆకట్టు కుంటోంది. తన ప్రియమైన వారితో అంటూ తాను దిగిదన ఫొటోను అమ్మడు షేర్ చేయ టం ద్వారా మరోసారి సిద్ధార్థ్‌తో ప్రేమలో ఉన్నట్టు చెప్పకనే చెబుతోందని అంటున్నారు. హీరో యిన్‌గా ఆదితి రావ్ హైదరి ఈ మధ్య చాలా తక్కువగా సినిమాలు చేస్తోంది. ఇటీవల టాలీవుడ్‌కు చెందిన ఒక స్టార్ పెళ్లివేడుకలో సిద్ధార్థ్, అదితిరావ్ హైదరి చేసిన సందడి తెలిసిందే. ఈ జోడీ అక్కడున్న అందరి దృష్టికి ఆకర్షించింది కూడ.. మహాసముద్రం సినిమాలో వీరిద్దరూ కలిసి నటించిన సంగతి విదితమే..

# బర్త్‌డే స్పెషల్‌గా 'ఏజెంట్' పోస్టర్...

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డి మోస్ట్ అవైటెడ్ క్రేజీ పాన్‌ఇండియా మూవీ 'ఏజెంట్' ఫస్ట్‌లుక్, టీజర్, పాటల గ్లింప్స్‌తో అంచనాలు భారీగా నెలకొల్పింది.. ఏప్రిల్ 25న సినిమాను విడుదల చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. అఖిల్ పుట్టినరోజు సందర్భంగా అల్ట్రా స్టైలిష్ లుక్ పోస్టర్ ను కూడ విడుదల చేశారు.. రిలీజ్ ప్రమోషన్స్‌ను కిక్‌స్టార్ట్ చేసిన రిలీజ్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.. రాబోయే రోజుల్లో చాలా ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లు రాబోతున్నాయి.. ఏజెంట్‌తో సమ్మర్ రేసులో అఖిల్ వచ్చారు. హాలిడేస్ సినిమాకు చాలా అడ్వాంటేజ్ కానున్నాయి.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భారీ పేలుడు జరుగుతున్న పుడు మెషిన్ గన్ పట్టుకుని ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తూ అఖిల్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో కన్పించారు.. ఏజంట్ స్పై హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. సురేందర్‌రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్ క్యారెక్టర్‌లో అఖిల్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు మమ్ముట్టి కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# సినీప్రెన్యూర్ గ్రాడ్యుయేట్స్‌కు అభినందనలు: జయేష్ రంజన్

తెలంగాణ ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా తీసుకుని స్టార్టప్ కంపెనీలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన కేంద్రం టీ-హబ్.. శుక్రవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో సినీ ప్రెన్యూర్ గ్రాడ్యుయేషన్ వేడుకను నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగు సినిమాన చాంబర్ ఆఫ్ కామర్సు అధ్య






క్షుడు బసిరెడ్డి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్, సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్, మీస్కూల్ సినీ ప్రెన్యూర్ ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ పులిజల తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథి జయేష్ రంజన్ మాట్లాడుతూ, మీ స్కూల్ ప్రోగ్రామ్ ద్వారా సినీ ప్రెన్యూర్‌లో మెంటార్‌షిప్ చేసిన వారందరికీ, డైరెక్టర్ ప్రతిభగారికి కృతజ్ఞతలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి క్రియేటివ్‌గా పనిచేసే వారందరికీ మా మద్దతు ఎపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, ప్రతిభ, బసిరెడ్డి, ఆర్పీపట్నాయక్, అనల్ కూర్మాచలం, సీని ప్రెన్యూర్ స్టూడెంట్ ఓ సాధియా నిర్మాత సుభాష్ కట్టా పాల్గొన్నారు.

# ఓటిటిలో 'దాస్ కా ధమ్కీ'

ప్రముఖ తెలుగుఓటిటి 'ఆహా' మరో సూపర్‌హిట్ మూవీ చేసింది.. అదే దాస్ కా ధమ్కీ. ఈచిత్రం ఏప్రిల్ 14 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. మల్టీ టాలెంటెడ్ విశ్వక్‌సేన్ ఈచిత్రంలో హీరోగా నటించారు. వైవిధ్యమైన కథాంశాలతోపాటు తనదైన నటనతో విశ్వక్‌సేన్ యూత్‌లో, ఫ్యామిలీఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగి నటిస్తూనే, ఈసినిమాను ఆయన డైరెక్టు చేశారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్స్ సినిమాస్ బ్యానర్లపై విశ్వక్‌సేన్, కరాటే రాజు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈచిత్రంలో నివేదా పేతురాజ్, హైపరన ఆది, రంగస్థలం మహేష్, రావు రమేష్, రోహిణి తదితరులు నటించారు. డబ్బు కోసం ఎంతటి దారుణానికైనా ఒడిగట్టే వ్యక్తి సంజయ్ రుద్ర. పుట్టిన తర్వాత అనాథగా మారి చాలా కష్టపడి పెరిగి పెద్దైన మరోవ్యక్తి కృష్ణదాస్.. మధ్య జరిగే పోరాటమే దాస్ కా ధమ్కీ.. ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ ఇద్దరూ ఒకేలా ఉండటం... అసలు వీరి మధ్య గొడవేంటి? ధనవంతుడు సంఘంలో పేరున్న సంజయ్ రుద్ర ఉన్నట్టుబడి కృష్ణదాస్ ను ట్రాప్ చేయాలనుకున్న విషయాలు, కథలో ఉండే ట్విస్టులు, టర్న్‌లు ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చొబెడతాయి.. అలాంటి మూమెంట్స్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది 'ఆహా'.. లియోస్ జేమ్స్, రామ్ మిర్యాల సంగీతం అందించారు.



# ఓటిటిలోకి వచ్చేసింది...



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రంగమార్తాండ'.. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాత్మిక రాజశేఖర్, అదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ తదితరలు కీలకపాత్రల్లో నటించారు.. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీ ఇటీవల ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద విజయం సాధించింది.. మరాఠీ మూవీ నటసామ్రాట్ కి అధికారిక రీమేక్‌గా రూపొందిన రంగమార్తాండ చిత్రంలో ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ తమతమ పాత్రల్లో ఒదిగిపోయి కనబరిచిన అద్భుత సహజత్వ నటనకు అందరి ప్రశంసలు దక్కాయి.. శుక్రవారం నుంచి ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం అమెజాన్ ప్రైమ్ ద్వారా బుల్లితెరప్రేక్షకులకు చేరువైంది..

# మానసికంగా ఎదగని పిల్లల కోసం..



**'ఆమె ఒక పనికి రాని వస్తువు లాంటిదే!' అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురిని ఈ మాటంటే తట్టుకోలేకపోయారామె. మళ్లీ ఈ లోకంలోకి తీసుకురావడానికి ప్రయత్నించి కొంత విజయం సాధించారు. ఆ ఆనందాన్ని అనుభవించే లోపు కేన్సర్! అప్పుడూ బిడ్డ బెంగే ఆవిడకు. ఈ సారి తన కూతురే కాదు.. మానసికంగా ఎదగని ఎంతోమంది పిల్లల గురించి ఆలోచించారు. తన సంస్థ ద్వారా వారికో దారి చూపిస్తున్నారు. డాక్టర్ తాడేపల్లి కృష్ణకుమారి.**

పరిస్థితులు ఎదురు తిరగడం అంటారు కదా! నా జీవితంలో ప్రతి దశా అలాంటిదే. మాది విజయవాడ. అల్లారు ముద్దుగా పెరిగా. ఎంబిబిఎస్ చేద్దామంటే కుదర్లేదు. దీంతో ఆయుర్వేద డాక్టర్‌నయ్యా. చదువు మధ్యలోనే పెళ్లైంది. ప్రాక్టీసు మొదలు పెట్టిన కొన్నాళ్లకు మహతి పుట్టింది. నాకు సంగీతంలో ప్రవేశముంది. దీంతో పాపకి ఆరేళ్లకే వీణ వాయించడం నేర్పించా. వేదికపై నాతోపాటు ప్రదర్శనలిస్తోంటే పొంగిపోయేదాన్ని. కాలానికి కన్నుకుట్టిందేమో. పాపకు వైరల్ మెనిన్‌జైటిస్ వచ్చి కోమాలోకి వెళ్లిపోయింది. 40 రోజులగ్గానీ కళ్లు తెరవలేదు. ఆనందించేలోపే ప్రాణముందంతే! జీవితాంతం మాట్లాడలేదు. తన పనులూ చేసుకోలేదన్నారు. బంధువులు, చుట్టుపక్కల వాళ్లు 'తనో పనికిరాని వస్తువు లాంటిదే! వదిలెయ్' అంటోంటే బాధేసేది. అమ్మని కదా! అలా వదిలేయలేకపోయా. ఆయుర్వేద వైద్యం ప్రారంభించా. మూడేళ్లకు చిన్నగా మాటలు, నడక వచ్చాయి. నా ఆనందానికి అవధుల్లేవు.

**నేను లేకపోతే...** పాప పరిస్థితి మెరుగుపడింది. కానీ ఎవరోకరి సాయం తప్పనిసరి. నా తర్వాత తనని చూసుకునేదెవరన్న ప్రశ్న తొలిచేసేది. అందుకే ఇంకో బిడ్డని కనాలనుకున్నా. ఆరు అబార్షన్ల తర్వాత బాబు పుట్టాడు. హమ్మయ్య అనుకునేలోపే.. నాకు కేన్సరని తేలింది. ఆసుపత్రిలో ఉన్నా పాప బెంగే! అత్తింటి వాళ్ల సాయమూ లేదు. ఏదైనా హోమ్‌లో చేర్పిద్దామని వెతికినా ప్రయోజనం లేదు. ఒకవైపు కీమోలు, చికిత్స, మరోవైపు పిల్లలు. వాళ్ల కోసమైనా బతకాలని దృఢంగా నిశ్చయించుకున్నా. అప్పుడే మానసికంగా ఎదగని పిల్లల కోసం ఏదైనా చేయాలనిపించింది. ఓ సంస్థని ప్రారంభిస్తానని మా డాక్టర్‌కి చెబితే 'ముందు నువ్వు బతికితే తర్వాత ఆలోచాద్దాంలే' అన్నారు. మొత్తానికి బతికా. ఇక ఆలోచనను ఆచరణలో పెట్టాలనుకున్నా. పాప భవిష్యత్తు కోసమని బంగారం రూపంలో కొంత కూడబెట్టా. అది అమ్మేసి 2008లో ' చేయూత' ప్రారంభించా.

**నాలుగు పీజీలు !** డాక్టర్ని, చాలా మంది స్నేహితులున్నారు. సంస్థ నడపడం సులువే అనుకున్నా. కానీ ఒక్కరూ ముందుకు రాలేదు. దీనికి తోడు 'ఇవన్నీ అవసరమా వది లేయ'మన్న సలహాలు, ఎదురు దెబ్బలు. మా కృషితో పిల్లల్లో మార్పు వస్తోంటే ఆపేయాలని పించలేదు. మొండిగా కొనసాగించా. వీళ్ల పరిస్థితిపై అవగాహనకు నాలుగు పీజీలు చేశా. వెయ్యి మంది వరకూ మానసిక దివ్యాంగుల్లో మార్పునకు కారణమయ్యా. ప్రస్తుతం ఎనభైమంది ఉన్నారు. ప్రతి ఆరుగురు పిల్లలకు ఒక టీచర్‌ని పెట్టా. వాళ్ల సమస్య బట్టి చికిత్స ప్లాన్ చేస్తాం. వివిధ ప్రాంతాలు, పార్కులకు తీసుకెళ్లి సమాజాన్ని పరిచయం చేస్తాం. దూరవిద్యలో పరీక్షలూ రాయిస్తున్నాం. నయమయ్యాక ఉపాధి అవకాశాలనూ చూపిస్తున్నాం. ఒకప్పుడు సొంత పనులు చేసుకోవడమే తెలియని వారు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడుతోంటే ఆ ఆనందం చెప్పలేదు. కరోనాలో నాకు మూల స్తంభాల్లాంటి మావారు, అమ్మ చనిపోయారు. అయినా సేవలు కొనసాగిస్తున్నా. మానసిక వికలాంగుల చట్టాలు, హక్కుల కోసం పోరాడుతున్నా. డౌన్ సిండ్రోమ్, ఇతర ఎదుగుదల సమస్యలపై అవగాహన కార్యక్రమాలనీ నిర్వహిస్తోన్నా. నాలా ఇంకో తల్లి బాధ పడొద్దన్న ఆశతోనే ఇదంతా!



# వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గొద్దంటే..



**దేశంలో ఇటీవల జరిపిన ఒక సర్వేలో 32 శాతం టినేజీ అమ్మాయిలు తమ శరీరంపై అసంతృప్తితో ఉన్నామని చెప్పారట. పిల్లలు టీనేజీకి వచ్చినా.. మనం చిన్నవాళ్ల కిందే లెక్కేస్తాం. కానీ హార్మోన్లు, శరీరంలో వచ్చే మార్పులు వాళ్లని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. సోషల్ మీడియా ప్రభావం సరేసరి. వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గొద్దంటే.. మాట్లాడండి.**

- మునుపటిలా కాదు.. ఈ తరం నెగెటివిటీని ఎక్కువగా ఎదుర్కొంటు న్నారు. చిన్న పిల్లలూ సోషల్ మీడియా ఉపయోగిస్తున్న రోజులివి. నిజానికి మనమే దగ్గరుండి పరిచయం చేస్తున్నాం కూడా. అనుసరించేవారు పెరుగుతుంటే ఆనందమే! కానీ అన్ని రోజులూ అలా ఉండవు కదా! నెగెటివ్ మెసేజ్, బాడీ షేమింగ్.. వంటివన్నీ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఇంకొన్ని సార్లు కోరుకున్న పాపులారిటీ దక్కకపోతే తమలో ఏదో లోపం ఉందని ఊహించుకుంటారు. అందుకే సోషల్ మీడియా పరిచయం చేయడంలో తప్పు లేదు. కానీ అది వాళ్లని ఏ కోణంలోకి తీసుకెళుతోందో కూడా గమనించుకోవాలి.
- మరీ పుల్లలా తయారవుతున్నావ్. ఇన్ని కేజీలు తగ్గు.. లాంటి మాటలు సాధారణంగానే తోస్తాయి. కానీ వాళ్లని ఆత్మన్యూనతలోకి నెట్టేస్తాయి. ఎదుటివారి గురించీ ఇలాంటివి మాట్లాడొద్దు. లేదంటే రూపం ఆధారంగా కామెంట్ చేయడం తప్పు కాదన్న ధోరణిలోకి వెళ్లపోతారు. రెండూ మంచిది కాదు. ముందు ఇలాంటి మాటలు మీ నోటి నుంచి రాకుండా చూసుకోండి. తర్వాత ఇవి ఎదుటివారి మీద ఎలా ప్రభావం చూపుతాయో చెప్పి, వాళ్లూ అలాంటివి వాడకుండా. పట్టించుకోకుండా చూడండి.
- బరువు విషయంలో బాధ పడుతున్నారను కోండి. పెరిగేలా లేదా తగ్గేలా చూద్దామని ప్రోత్సహించొద్దు. ఈ నెలలో ఎన్నిసార్లు జబ్బు పడ్డావ్ అని అడిగేయండి. వాళ్ల సమాధానం బట్టి, లావు, సన్నం కాదు.. ఆరోగ్యం ప్రధానమున్న స్పృహ వాళ్లకి కలిగించాలి. ఇది ఎంత త్వరగా పిల్లల్లో కలిగించగలిగితే అంత ఆత్మవిశ్వాసం పెంచిన వాళ్లమవుతాం.
- పళ్లు ఎత్తు, చప్పిడి ముక్కు, పెదాలు లావు.. శరీరంలో ఉన్న లోపాలేంటో చెప్పేవాళ్లు చాలామందే అలాంటప్పుడే కుంగుబాటు మొదలవుతుంది. ఇతరులతో కలవకపోవడం, తక్కువన్న భావన పెరగడం మొదలవుతుంది. పైపై మెరుగులు కాదు. అంతఃసౌందర్యం ప్రాముఖ్యాన్ని తెలియజేయండి. ఏదైనా నెగెటివ్‌గా చెప్పినప్పుడు తనలోని సానుకూ లాంశాలపైనే దృష్టి పెట్టడం నేర్పించండి. ముఖ్యంగా స్వీయ ప్రేమ నేర్పించండి. అప్పుడే ఆత్మన్యూనతపై గెలవగలరు. ❑

# చిట్టి చిట్టి చీరల్లో చిన్నారులు










పండగలకు, వేడుకల్లో పిల్లలకు లంగా జాకెట్ వేసేస్తాం! ఎప్పుడూ ఒకటే తరహా అంటే వాళ్లకీ బోర్ కొట్టదూ? అందుకోసమే సిద్ధమయ్యాయీ ప్రీ స్టిచ్‌డ్ చీరలు, ఓణీలు, ధోతీ చీరలు. చిట్టి చిట్టి చీరల్లో అమ్మాయిలు చక్కగా లేరూ! మీరు మీ చిన్నారికి ప్రయత్నించేయండి. వాళ్ల క్కూడా పండగ కళ కొత్తగా తెచ్చేయండి.

**చెలి చిట్కా**

అమ్మెట్ పొంగినట్లు రావాలంటే చిటికెడు పంచదార లేదా మొక్కజొన్న పిండి కలపండి. ❑

**ఆరోగ్య భాగ్యం**

# ల్యూకేమియా



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

పిల్లల్లో 25-30% కేన్సర్‌లు వస్తుంటాయి. అందులో సాధారణంగా కన్పించే కేన్సర్ ల్యూకేమియా. దీన్నే బ్లడ్‌కేన్సర్, తెల్లరక్త కణాల కేన్సర్ అని అంటారు. యు.ఎస్.లో ప్రతి సంవత్సరం 3,000 మంది పిల్లలు ల్యూకేమియాతో బాధ పడుతున్నారు. ఇది 2-6 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా మగపిల్లల్లో ఎక్కువనే చెప్పాలి. ఎముకలోపలి గుజ్జులో రక్తం తయారవుతుంది. కొన్నిసార్లు రక్తంలోని తెల్లరక్త కణాలు అసహజంగా, పూర్తిగా డెవలప్ కాకుండా పెరిగిపోతూ, ఇన్ఫెక్షన్స్, వ్యాధులు రాకుండా ఎదుర్కొనే తెల్ల, ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి.

**రకాలు :** వ్యాధి తీవ్రతను బట్టి ల్యూకేమియా 2 రకాలు.

**1. అక్యూట్ ల్యూకేమియా** -హఠాత్తుగా కన్పించి రోజులు, వారాల్లో త్వరగా పెరిగిపోతుంది. ఇది మళ్ళీ 3 రకాలుగా ఉంటుంది.

ఎ. అక్యూట్ లింఫోసైటిక్/లింఫాయిడ్ (ఆల్) ల్యూకేమియా ఇది 75-80% మందిలో అంటే ప్రతి నల్గురిలో ముగ్గురికి కన్పిస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది తెల్ల జాతి పిల్లల్లో, 2-8 సంవత్సరాల మధ్య పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. నూటికి 30-40 కేసులు ఇవే

బి. అక్యూట్ మయోలోసైటిక్/మయలాయిడ్ (ఎఎంఎల్) ల్యూకేమియా: ఇది 20% మందిలో కన్పిస్తుంది. నూటికి 8 కేసులు ఇవే. ఇది రక్తంలోని బ్లాస్ట్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది 2 సంవత్సరాలు, యుక్తవయస్సు పిల్లల్లో ఎక్కువ.

సి. అక్యూట్ లింఫోమయోలో బ్లాస్టిక్ (ఎఎల్ఎల్+ఎఎంఎల్) ల్యూకేమియా : ఇది మిక్స్‌డ్ టైప్ ఇది అరుదుగా కొంత మంది పిల్లల్లో కన్పిస్తుంది.

**2.. క్రానిక్ ల్యూకేమియా :** మెల్లమెల్లగా వ్యాధి నెలలు, కొన్ని సంవత్సరాల్లో ముదిరిపోయి, మొదట్లో ఏ లక్షణాలు కన్పించనట్లే వున్నా, చివరికి ఎక్యూట్ ల్యూకేమియాగా మారి కొన్ని నెలల్లోనే మరణించడం జరుగుతుంది. ఇది మళ్ళీ 3 రకాలుగా ఉంటుంది.

**ఎ. క్రానిక్‌మయలోజెనస్ (సిఎంఎల్)** ల్యూకేమియా : ఇది 2% మందిలో, యుక్త వయస్సు పిల్లల్లో కన్పిస్తుంది. వీరిలో పూర్తిగా డెవలప్‌కాని తెల్ల రక్త కణాలుంటాయి.

బి. క్రానిక్ లింఫోసైటిక్ (సిఎల్ఎల్) ల్యూకేమియా- ఇది టీనేజర్స్‌లో కన్పిస్తుంది.

సి. జువైనల్ మయలో మోనోసైటిక్ (జెఎంఎంఎల్) **ట్యూసేమియా :** ఇది 1% చంటి పిల్లలు, 4 సంవత్సరాలలోపు పిల్లల్లో, పెద్దవారిలో కన్పిస్తుంది.



**కారణాలు :** సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెక్షన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయంనాలు (డ్రగ్స్), క్లెయిన్ ఫెల్టర్ సిండ్రోమ్, న్యూరో ఫైబ్రోమాటోసిస్, బ్లూమ్ సిండ్రోమ్ డౌన్స్, సిండ్రోమ్ వంటి జన్యుపరమైన వ్యాధు లున్న పిల్లలు, వారసత్వం, మంగో జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు. ❑

# మసాలా ఫ్రెంచ్ టోస్ట్



**కావాల సినవి :** బ్రౌన్ బ్రెడ్ స్లైసులు-మూడు, గుడ్లు - నాలుగు, బటర్- వేయించడానికి సరిపడా, పాలు-రెండు టేబుల్ స్పూన్లు , బరకగా దంచిన ఎండు మిర్చి పొడి-టేబుల్ స్పూను, ఉప్పు రుఇకిసరిపడా , కొత్తమీర తరుగు- మూడు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి-పావు టేబుల్ స్పూను, బరకగా దంచిన ఎండు మిర్చి పొడి- టేబుల్ స్పూను, ఉప్పు- రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-మూడు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి- పావు టేబుల్ స్పూను, ఉల్లిపాయ - ఒకటి (సన్నగా తరగాలి) పచ్చిమిర్చి -మూడు (సన్నగా తరగాలి)

**తయారీ ....** గుడ్ల సొనను గిన్నెలో వేసి చక్కగా బీట్ చేసుకోవాలి., దీనిలోనే పాలు, బరక మిరప పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి మరొసారి బీట్ చేసి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద పాన్ పెట్టి బటర్‌వేయాలి.బటర్ వేడెక్కిన తరువాత బ్రెడ్ స్లైస్‌ను గుడ్ల సొనలో ముంచి పాన్‌పై పెట్టాలి. బ్రెడ్ స్లైస్ ఒకవైపు కాలుతుండగానే. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగును పైన వేయాలి. ఈ ముక్కలపైనే కొత్తగా గుడ్లసొన మిశ్రమం వేయాలి. బ్రెడ్ స్లైస్‌ను రెండు వైపులా లైట్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు కాల్చి సర్వ్ చేసుకోవాలి. ❑

# స్వామివారి మేల్కొలుపు

**ప్రేమ ఇది రకరకాలుగా** ఉంటుంది. ఒక తల్లిబిడ్డను నుదుటిపై దుంభించినప్రేమ ఒకటి. భర్తపై భార్య చూపే ప్రేమ, లేకపోతే భార్యపై భర్త చూపే ప్రేమ ఇక ప్రేయసి ప్రియుల ప్రేమ సరే సరి. కాని భగవంతునికి భక్తునిపై అవాజ్యమైన ప్రేమ ఉంటుంది. నువ్వు చేసే దానాలు, చేసే పూజాలు కాదు నిచ్చలమైన భక్తి, ఆడంబరాలు లేని పూజ,మంచి మనసు. మంచి బుద్ధి నీవు చూపే లక్షణాలు భగవతుని కట్టి పడేస్తుంది. భక్తులకే భగవంతునిపై కాస్త కోపం ఉంటుందేమో కాని, భగవంతునికి ఏ కోశానా ఉండదు. కోరిన కోరికలు తీరితే నీ చెంతకు వస్తామనే మాట ఎప్పుడూ భగవంతుని దగ్గర కొరకూడదు. నీ చెంతకు నీవే రప్పించుకో అని మనసులో పలికినప్పుడు ఆయనే నిన్ను తన దర్శనానికి ఎప్పుడు రప్పించుకోగలడో ఆ విషయం భగవంతునికి తెలుసు. భక్తులపై భగవంతునికి ఎనలేని ప్రేమ ఉంటుంది. నువ్వు చేసే ప్రతి క్రియ ఆయనకు తెలుసు. ఎప్పుడు ఏ సహాయం చెయ్యాలో కూడా ఆయనకు తెలుసు. నీ మొక్కుబడులు నువ్వు మరచిన నీపై ఆగ్రహం చూపడు. అవి నీకు తెలియకుండానే ఆయనే తీర్చుకుంటాడు. అదే ఆయన ప్రేమ. ఆ ప్రేమకే మనం దాసోహం అవుతాం. మనం పది మంది బీద, సాదలకు అన్నదానం చేస్తే, భగవంతుడు మనపై ఎంతో ప్రేమ చూపిస్తాడు. నేడు ఎంతో మంది వివిధ దేవాలయాలలో అన్నదానానికి విరివిగా విరాళాలు ఇస్తున్నారు. అన్న దానం చేసే చోట సాక్షాత్తు ఆ భగవంతుడు కొలువై ఉంటాడు. అదే ఆయన తన భక్తునికి చూపే నిజమైన ప్రేమ. భగవంతుని ప్రేమ ఎప్పుడూ భక్తునిపై ప్రసరిస్తూనే ఉంటుంది.

**- కనుమ ఎల్లారెడ్డి**

**ఆధ్యాత్మికం**

# సైకిల్ తొక్కితే బరువు తగ్గొచ్చు..

ఈ రోజుల్లో అందరికీ ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగినా.. వ్యాయామం చేయడంలో మహిళలు ఇప్పటికీ వెనకబడే ఉన్నారు. సమయాభావం, జిమ్‌కి వెళ్లలేకపోవడం వంటివెన్నో ఇందుకు కారణాలు.. ఇలాంటప్పుడు సైక్లింగ్‌ని ఎంచుకుంటే మీరు కోరుకున్న ఫలితాలు వస్తాయంటారు వ్యాయామ నిపుణులు. మరి దాని ప్రయాజనాలు చూద్దామా...

- వారంలో మూడుసార్లైనా సైకిల్ తొక్కి చూడండి. కొలెస్ట్రాల్, రక్తపోటు అదుపులో ఉంటాయి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి కూడా అదుపులో ఉంటుంది. ఓ గంట సైకిలు తొక్కితే కనీసం 300 కెలోరీలు ఖర్చవుతాయి.
- సైకిలు తొక్కినప్పుడు మెదడు నుంచి న్యూరోట్రాన్స్‌మీటర్లు విడుదలవుతాయి. ఇవి జీవక్రియల పనితీరును మెరుగుపరుస్తాయి. ఏకాగ్రతా, చురుకుదనం కూడా పెరుగుతాయి.
- నడిచినప్పుడూ, పరుగు పెట్టినప్పుడూ మోకాళ్లూ, వెన్నుపై కొంత ఒత్తిడి పడే ఆస్కారం ఉంటుంది. కానీ సైకిలు తొక్కడం వల్ల కీళ్లపై పడే ఒత్తిడి తక్కువ. ప్రయోజనాలు ఎక్కువ. తొడలూ, పిరుదుల వద్ద పేరుకున్న కొవ్వు కరుగుతుంది.
- వారంలో మూడురోజులు కొంత సమయం సైకిల్ తొక్కడం వల్ల శరీరం యవ్వనంగా మారడమే కాకుండా.. నెలసరి సమయంలో వచ్చే నొప్పులూ తగ్గుతాయి. సిజేరియన్ల కారణంగా వచ్చిన వెన్నునొప్పి అదుపులోకి వస్తుంది. ❑






## జెండా ఊపి ప్రారంభం, రైల్వేలు, రోడ్లు మరియు ఆరోగ్య రంగాలలో శంకుస్థాపనలు మరియు ప్రాజెక్టులను జాతికి అంకితం

### జెండా ఊపి ప్రారంభం

## సికింద్రాబాదు-తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్

• తిరుపతిలో వేంకటేశ్వర స్వామి వారి మందిర దర్శనానికి సౌకర్యవంతమైనది. • సికింద్రాబాద్ నుండి తిరుపతిల మధ్య ప్రస్తుత సుమారు 12 గంటల ప్రయాణాన్ని 8 గంటల 30 నిమిషాలకు తగ్గింపు • నల్గొండ, గుంటూరు, ఒంగోలు మరియు నెల్లూరులలో హాల్టులు • వారానికి ఆరు రోజులు • గంటకి 160 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకోగల సామర్థ్యం • కవచ్ పరికరంతో కూడినది (ట్రైన్ కొల్యూషన్ అవాయిడెన్స్ సిస్టమ్) • మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టు.

&

## హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాల ప్రాంతంలోని సబర్బన్ విభాగంలో 13 కొత్త MMTS సర్వీసులు

• సికింద్రాబాద్-మేడ్చల్ మరియు ఫలక్‌నుమా-ఉందానగర్ సబ్-అర్బన్ విభాగాల్లో తొలిసారిగా MMTS కార్యకలాపాలు ప్రారంభం • ప్రస్తుతమున్న 48 కిమీల నుండి 90 కిమీలకు MMTS సేవల నెట్‌వర్క్ పొడిగింపు • సబ్ అర్బన్ రవాణా యందు అత్యంత చవకైన మాధ్యమం • మహిళల బోగీలలో ఆన్‌బోర్డ్ CCTV ఏర్పాటుతో సురక్షితమైన ప్రయాణం • గరిష్ట సామర్థ్యం గల బోగీలు, విద్యార్థులకు, రోజువారీ ప్రయాణీకులకు మరియు మహిళలకు సౌకర్యవంతం.

### శంకుస్థాపనలు

**సికింద్రాబాదు రైల్వే స్టేషను యొక్క పునరాభివృద్ధి**

• మల్టీ మోడల్ ఇంటిగ్రేషన్, రూఫ్ ప్లాజా, దివ్యాంగ జనులహితం, హరిత భవనం.

**NH-150C విభాగపు అక్కల్‌కోట్-కర్నూలు సెక్షన్ మధ్య 6-లేన్ల నియంత్రిత రాకపోకల జాతీయ రహదారి**

• సూరత్ మరియు చెన్నై మధ్య దూరం 280 కి.మీ. మరియు ప్రయాణ కాలం 06 గంటలు తగ్గింపు.

**NH-167N మహబూబ్‌నగర్ -చించోలి విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్ / 4 లేన్లుగా వెడల్పీకరణ**

• ఈ ప్రాంతంలో మెరుగైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి, పర్యాటకానికి ప్రోత్సాహం

**NH-167 K కల్వకుర్తి-కొల్లాపూర్ విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్లుగా వెడెల్పీకరణ.**

• హైదరాబాద్ నుండి తిరుపతి, నంద్యాల నుండి చెన్నైల మధ్య 80 కిమీల దూరం తగ్గింపు మరియు ప్రయాణ సమయం తగ్గింపు.

**తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో (NH-365 BG) విభాగపు ఖమ్మం-దేవరపల్లి) సరికొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే విభాగంలో 4 లేన్ల రాకపోకల నియంత్రిత రహదారి నిర్మాణం.**

• తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం • హైదరాబాద్ నుండి విశాఖపట్నంల మధ్య మెరుగైన అనుసంధానం

• రాజమండ్రి నుండి హైదరాబాద్‌ల మధ్య 56 కిమీ.ల దూరం తగ్గింపు.

**NH-161 B యొక్క నిజాంపేట-నారాయణపేట-బీదర్ విభాగంలో బాహువులతో సహా 2 లేన్లకు వెడెల్పీకరణ.**

• ప్రయాణీకుల రాకపోకల్లో అడ్డంకులు లేని మరియు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఉత్పాదక సరుకుల రవాణాలో వేగవంతమైన,సౌకర్యవంతమైన రవాణా

**అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, బీబీనగర్**

• మెడికల్ కేర్, అకడమిక్స్ & రీసెర్చ్‌ల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఎక్సలెన్స్

• తెలంగాణ ప్రజలకు సమగ్రమైన, నాణ్యత గల & సంపూర్ణమైన ఆరోగ్యసేవల అందజేత

### జాతికి అంకితం

**సికింద్రాబాద్-మహబూబ్‌నగర్‌ల మధ్య విద్యుద్దీకరించబడిన డబ్లింగ్ రైల్వే లైను (85 కిమీ.లు)**

• సికింద్రాబాద్ నుండి చెన్నై మరియు సికింద్రాబాద్ నుండి బెంగుళూరుల మధ్య విద్యుత్ ఇంజను ద్వారా సగటు వేగంలో పెంపుదల

## నరేంద్రమోడీ

ప్రధానమంత్రి

ద్వారా

8వ ఏప్రిల్ 2023 | పరేడ్‌గ్రౌండ్, సికింద్రాబాద్ | ఉ॥ 11.15 గం॥లు.

### హాజరగు వారు

| తమిళిసై సౌందరరాజన్ | కె.చంద్రశేఖర రావు | అశ్వినీ వైష్ణవ్ | జి.కిషన్ రెడ్డి |
|---|---|---|---|
| గవర్నరు తెలంగాణ | ముఖ్యమంత్రి తెలంగాణ | కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్‌లు మరియు శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖా మంత్రి | కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి శాఖా మంత్రి |

DD NEWS కార్యక్రమాన్ని డిడి న్యూస్‌పై ప్రత్యక్షంగా వీక్షించండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.